త—ఈబాలికా పాఠశాలలోనూ సంస్థానం స్కూలులోనూ కూడా మ్యాష్టర్లకు ఆరునెలల జీతాలు బాకీవున్నవి. మనవాళ్ళకు ఇంగ్లీషెందుకు? ఈరెండుస్కూళ్లూ సెలవయితే తీసివేయిస్తానండి.

రా—ముందు నెలలో ఆలోచింతాము. ఓరీ! వెంకా! పాచికలు తీసుకురా వక్క ఆటవేతాము. (అని లేచి వెళ్ళుచున్నారు.)

హిందూ వివాహములు.

ప్రదేశము—పాలుదొరగారి ఇల్లు.

[పాలుదొరగారును, మీరాసాహేబుగారును ప్రవేశించుచున్నారు.]

మీ—దొరగారికీ సలాం. తమరు యేమిటో చాలాసేపటి నుంచి తలయెత్తకుండా వ్రాస్తూవున్నారు.

పా—సలాం. హిందూవివాహాలనుగురించి లెక్చెరు మాసొసయిటీలో చదవడానికి వ్రాస్తున్నాము. ఆలెక్చెరు యీసాయంకాలానికి కావలెనుగనుక, మీరు వచ్చినది చూడకుండా వ్రాసుకుంటూవున్నాం. పార్డనుచెయ్యండి ఈసబ్జెక్టుమీద మనండిస్కస్సుచేతాము. మీలో వివాహం అనగా యేమిటి?

మీ—పెళ్ళిచేసుకున్నవాడూ పెళ్ళిచేసుకున్నదీ బ్రతికివున్నంత కాలమూ వకరిని వకరు మీరి తిరగకుండా వుండడానికి చేసుకునే ఖరారు.

పా—సరే మీరన్నట్టుగా అది వివాహంచేసుకునేవారు యిద్దరూ యావజ్జీవమూ వకరినమీరి వకరు తిరగకుండానూ వకరి కష్టసుఖములకు వకరు అవుతూ యిద్దరూ కలిసి వక్కరుగా వుండేటట్టుగానూ చేసుకున్న కంట్రాక్టు. అయితే కంట్రాక్టుకు యేమిముఖ్యంగా వుండవలెనో మీరు చెప్పగలరా?

మీ—చేసుకునేవాళ్ళు యిద్దరూ సమ్మతిపడవలెను. అలా సమ్మతిలేకుండా బలవంతపెట్టిచేస్తే యేఖరారూ చెల్లదు.

పా—వివాహంనాటికి అలాగంటిసమ్మతి యివ్వడానికి శక్తి కలిగి వుండడానికివారు యుక్తవయస్సు వచ్చినవారుగా కూడా వుండనక్కరలేదా?

మీ—తప్పకుండా వుండవలెను. అలాలేకపోతే వివాహాలే కావు. ఛాంచోత్, బ్రాహ్మలలో చేసేపెళ్ళిళ్ళు యేమిపెళ్ళిళ్ళండీ? వాటికంటె బొమ్మలపెళ్ళిళ్ళయినా మంచివే. పాలుదాగే పసిపిల్లనూ బట్టవిప్పి వేసుకుతిరిగే పసిబాలుణ్నీ పల్లకీలోపెట్టి డుంయి డుంయిమని బాజాలతో వూరేగించి పెళ్ళిఅంటారు.

పా—ఆపిల్లల కప్పుడు పెళ్ళిఅంటే యేమీ తెలియదు. బ్రాహ్మణపెళ్లిళ్ళు పురోహితుల డబ్బులాభానికేకాని వధూవరుల క్షేమానికి కాదు. పురోహితులు తమకూ అర్థం తెలియకుండా యేమేమో మంత్రాలు చదివి డబ్బుపుచ్చుకుని ఆపసిపిల్లలని హోగవద్ద కూర్చోపెట్టి నాలుగుమాట్లు యిటూఅటూతిప్పి అది పెళ్ళి అంటారు. వూళ్ళోవాళ్లు అంతాపోగయి గారెలూబూరెలూ తిని బట్టలు కట్టుకుని కుర్రవాళ్ళ కొంపలుతీస్తారు. బొమ్మలపెళ్ళిళ్ళుచేస్తే యెవళ్ళకీ నష్టంలేదు. యీ పెళ్ళిళ్ళు పెద్దవాళ్ళు ముచ్చటకోసం చేస్తే, తరువాత పిల్లవాడికయినా పిల్లదానికైనా మశూచికంవచ్చి కాళ్ళుపోయినా కళ్ళుపోయినా బాల

రోగాలచేత యేదైనా ప్రాణభయంవచ్చినా తరువాత యిద్దరూ యేడుస్తారు. పిల్లవాడుచస్తే పిల్లది వక్కరోజయినా సుఖంయెరగక పెద్దదైన తరువాత నానాబాధలూపడుతూ రంకుతనము మొదలైన పాపాలకు లోబడియెల్లకాలమూ పెళ్ళిచేసినవాళ్ళ జీవానికి వుసూరుమని యేడుస్తూవుంటుంది.

మీ—హిందువులు తమపెళ్ళిళ్ళలో బిడ్డలను కోతులలాగూ చతుష్పాదజంతువులలాగూ చూస్తారు. పూర్వంబరోడా మహారాజుగారైన మల్హారిరావు గాయకవారుగారు పావురాలకు అయిదురోజులు పెళ్లిచేసి, బ్రాహ్మలచేత మంత్రాలు చెప్పించి, సంభావనలుయిచ్చి విందులుచేయించి, వేలకొద్ది రూపాయలు ఖర్చుపెట్టి గొప్పవుత్సవం చేసినారు. పెళ్ళిఅయిన మూడోనాడే మొగపావురాన్ని పిల్లి యెత్తుకుపోయింది. ఆపెళ్ళిళ్ళకీ యీపిల్లలపెళ్ళిళ్ళకీ యేమీభేదంలేదు.

పా—వక్కమల్హారిరావు గాయకవారు మాత్రమే కాదు. ఇలాగంటిపిచ్చి పెళ్ళిళ్ళుచేసింది. నవద్వీపపురాజయిన యీశ్వరచంద్రుడనే ఆయన కోతులకు యథావిధిగా మంత్రాలతో పెళ్ళిచేయించి లక్షరూపాయలు ఖర్చుపెట్టిన సంగతి **మీ**రు న్యూస్పేపర్లలో చదువలేదా?

మీ—చదివినాను. వారు వివాహాలుచేసిన కోతులకూ పావురాలకూవున్న వివేకమైనా యిటువంటి మహారాజులకు వున్నట్టు కనపడదు. ఇదంతా బ్రాహ్మలు డబ్బులాగడానికి ప్రజలను మూఢులనుచేసి పన్నినయంత్రము. ఇలాగంటిపాడువివాహాలు హిందువులలో శానావున్నవి. వుత్తరహిందూస్థానములో డబ్బువున్న విధవలు వుంటే వాళ్ళవద్ద డబ్బులాగడానికి వెధవల యిళ్ళల్లోవుండే తులిసిమొక్కను బ్రాహ్మడికియిచ్చి వివాహంచేయించి, అది మొదలుకుని ఆబ్రాహ్మలను అల్లుళ్ళలాగు చూపిస్తూ, ఆడబ్బంతా వాళ్ళకుకట్టిపెట్టిస్తారు.

పా—ఇలాచెయ్యడం మొగవాళ్ళకుమాత్రమే కాకుండా విస్తారం డబ్బుయిచ్చుకో లేని కులీనబ్రాహ్మలు స్త్రీలకుకూడా చేస్తారు. వివాహం కాకమునుపు బ్రాహ్మణస్త్రీ సమర్తాడితే కులంవారు గంగలో దిగవలెనని దాన్ని తప్పించుకోవడానికి వారు తమ కొమార్తెలను అరిటిచెట్లకూ సాలిగ్రామాలకూ యిచ్చి వివాహంచేసి ఆపదతప్పించుకుంటారు.

మీ—హిందువుల అభిప్రాయప్రకారం అరిటిచెట్లు ఆడవో మొగవో నాకు తెలియకుండా వున్నవి. ఆడవాళ్ళకు కదళీవివాహాలు చేసినట్టే మొగవాళ్ళకు కూడా మూడోపెళ్ళికి అరిటిచెట్టునే వివాహం చేస్తారు. అరిటిచెట్లకు వివాహంచేస్తే దోషం పోయేటట్టయితే, బ్రాహ్మలు చిన్నపిల్లల గొంతుకలు కొయ్యడంకంటె ముందుగా అరిటిచెట్లకు వివాహంచేసి తరువాత రజస్వలలైన తరువాత వారి యిష్టం వచ్చినవాళ్ళకు వివాహం చేసుకునేటట్టు చెయ్యరాదా?

పా—చేస్తేబాగానేవుండును. నాకు యీవుపాయంతోచలేదు. ఈసంగతి నేను యీరోజు లెక్చెరులో వ్రాస్తాను. మీకుకూడా వస్తారు కాదా? ఈదేశంలో యింకా యెన్నిచిత్రమైన వివాహాలు వున్నవనుకున్నారు? బోగంవాళ్ళను దేవుడిగుళ్ళలోవుండే రాతిదేవతలకు వివాహంచేసి వాళ్ళనుకన్న కన్నవాడితోనూ రంకుతనం చెయ్యడానికి వూరిమీద వదిలిపెడుతారు. వ్యభిచారం వీళ్ళకు కులవృత్తికావడంచేత వయస్సులో వుండే సంసారులు వీళ్ళవలలలోపడి మాణిక్యంవంటి పెళ్ళాలను వదిలిపెట్టి యిల్లూవళ్ళూ గుల్లచేసుకుని నిష్కారణంగా పాడవుతారు. ఆలోచిస్తే యిటువంటి పాడువివాహాలు యెన్నయినావున్నవి. రావిచెట్లకూ వేపచెట్టుకూ వివాహాలుచెయ్యడం మీరు మొన్నచూచినారుగదా? ఇవన్నీ నాలెక్చెరులో వ్రాస్తాను. తరువాత విందురుగాని యిప్పుడు నాకు లెక్చెరువ్రాసుకోవడానికి సెలవుయిస్తారా?

మీ—సలాం. మీ పని చూచుకోండి. రేపు వుదయంవచ్చి మీతో మాట్లాడవలసిన సంగతి మాట్లాడుతాను.

(అని వెళ్లుచున్నాడు.)

వినాయక చతుర్థి.

[వెంకట్రావుపంతులుగారును, రామనాథరావుగారును, శేషాచార్యులుగారును ప్రవేశించుచున్నారు.]

రా—ఏమండీ పంతులుగారూ! నిన్న వినాయకుడి చవితిగదా మీరు విఘ్నేశ్వరపూజ చేసుకున్నారా?

వెం—ఏమిటో యిటూఅటూ చేసినాము. కాని కాలాలు వచ్చినవి యిప్పుడు దేవుళ్ళమహిమా విస్తారంగా కనపడడంలేదు.

రా—మీరు యేమివిఘ్నాలు పోవలెనని పూజచేసినారయ్యా? మీలంచాలకు విఘ్నంలేకుండా యెల్లకాలమూ అవిచ్ఛిన్నంగా సాగి రావడానికి చేసినారా?

వెం—వోర్వలేని ముండాకొడుకులకునుల్లే మీరూ లంచాలు లంచాలు అంటారు. కార్యంచేసి వాడునంతోషించి నాలుగుడబ్బులు యిస్తే పుచ్చుకుంటే యేమిదోషము? ఇదియేమి కన్నాలువెయ్యడమా? రండావివాహాలు చేసుకోవడమా? ఏమిఅకార్యకరణము? మనంస్వతంత్రింగా చేసేటప్పుడు పుచ్చుకుంటే తప్పితంగాని పయిని పనిచేసేవాడు దొరఅయినప్పుడు వాకసహాయంచేసి లాభంపొందితే యేమితప్పు?

పుచ్చుకోవడం చేతగాని అప్రయోజకపు ముండాకొడుకులు ప్రయోజకు లనుచూచి వోర్వలేక కళ్ళల్లోనిప్పులు పోసుకుంటారు.

రా—విస్తారంకోపం చెయ్యకండి. కొత్తరకంవాళ్ళముందర లంచాలు పుచ్చుకునేవాళ్ళను దూషిస్తూ మీరూ శ్రీరంగనీతులే సెలవిస్తారే. మనలోమాట అడుగుతానుగాని కోపంచెయ్యక మీరు స్వతంత్రిపుపనిలో వున్నప్పుడూ మాత్రము లంచాలు మానివేసి మహామడి గట్టుకొని వున్నారా?

వెం—వక్కజమీందార్లదగ్గిరతప్ప నేను యెక్కడా వక్కదమ్మిడీ పుచ్చుకోలేదు. అజమీదార్ల వద్దనైనా మూడువేలూ నాలుగువేలూ అయిదువేలూ లాటుగా కొట్టివేస్తూ వచ్చినానుగాని చిల్లర యెంగిలి పద్దుల కెప్పుడూ ఆశపడలేదు. పెట్టెల నిండా ధనంమూలుగుతూ వళ్ళు కొవ్వివున్నారు. వాళ్ళవద్ద పదివేలులాగితే వాళ్ళ అయిశ్వర్యానికే మయినాలోటువస్తుందాయేమిటి? అదియేమోకాని యిప్పటికారు యింగ్లీషు చదువుకున్న వాళ్ళు వుద్యోగస్థులు ప్రయోజకులయి సంపాదించి పెళ్ళాలకు నగలుపెట్టుకున్నా బిడ్డలకునగలు పెట్టుకున్నా మంచి యిల్లుకట్టుకున్నా-చూచి వోర్వలేరండి. మేమూ ఇంగ్లీషుచదువుకున్న వాళ్ళమేకదాండి? మాకాలపువాళ్ళల్లో యిటువంటి వోర్వలేనితనమూ ఫితూరీకోరుతనమూ యేమీ లేవండి. వాళ్ళవోర్వలేనితనంచూచే దైవం యిప్పటివాళ్ళకు యెంతగొప్పవుద్యోగాలుచేసినా అప్పులలోమునిగి యేడుస్తూవుండేటట్టుచేస్తూవున్నాడు. కాస్తలేసివాళ్లూ బియ్యేలుప్యాసై వుద్యోగాలలోకివచ్చి వుద్యోగాలవఖరే చెడగొట్టివేస్తూవున్నారు. వీళ్ళనుచూస్తే మూలనువున్న ముసలముండలేవదు. మావంటివాళ్ళం కొందరంవుండబట్టి యీవుద్యోగాలకయినా కొంతమట్టుకు పూర్వపు రస్మీ గౌరవమూ నిలుపుతూవున్నాముకాని మాతరువాత వచ్చేవాళ్ళ కాలంలో అదీపోతుంది.

రా—అందుచేతనేమీరు సాధ్యమైనంతవరకు పెద్దపరీక్షలనిచ్చిన వారినిధరికి చేరకుండా తరిమివేస్తూ మీబంధువులకే వుద్యోగాలుయిప్పిస్తూవున్నారు. ఇంకాపండుగ విశేషాలు యేమైనావుంటే సెలవియ్యండి.

వెం—విశేషాలు యేమివున్నవి? రాత్రి కష్టముండాకొడుకులు యెవళ్ళోకాని మాయింటిమీద బెడ్డలువేసినారండీ.

రా—వినాయకుడి చవితినాటిరాత్రి యిళ్లమీద రాళ్ళువేసి యెన్నితిట్లుతింటే అంత పుణ్యమట! చూచినారా యీమూర్ఖత?

వెం—మనం అలాదూషించరాదు. ఏమీపుణ్యంలేకపోతే మన పెద్దలు యిటువంటి ఆచారం అంగీకరించరు. మేమూ మాచిన్నతనంలో దీపాలు పెట్టగానే వడినిండా రాళ్ళు కట్టుకుని బయులుదేరి వీధివీధీతిరిగి ప్రతియింటిమీదా రాళ్ళువేసి చెడతిట్లుతినే వాళ్లము. ఆరాత్రి తిన్న తిట్లన్నీ అన్ని ఆశీర్వచనాలేకాని అవితిట్లుకావు.

రా—మీరు యేమిచెప్పినా రాళ్ళువెయ్యడం చాలాతప్పితం. వొకానొకప్పుడు రాళ్ళుపిల్లలకూ ఆడవాళ్లకూ తగిలి చాలాఅపాయం చేస్తవి; ఇళ్లమీద పెంకులన్నీ చితికిపోతవి. ఈదురాచారం యెలాగైనా మానిపించవలసిందే.

వెం—పోనియ్యండి. దీనిమాట యెలాగువున్నా గుమ్మాల ముందర పల్లేరుకాయలు వెయ్యడంలోమాత్రం యేమీహానిలేదు. మేము మూడునాలుగురోజులకు పండుగవస్తుందనగానే బయులుదేరి డొంకలన్నీ తిరిగి వొక్కొక్కడు రెండేసిగంపలు మూడేసిగంపలు పల్లేరుకాయలు పోగుచేసి గుమ్మాలవద్ద పోసేవాళ్లము. ఇంట్లోపడుకున్నవాళ్ళు తెల్లవారిగట్ల చీకట్లో అల్పాచమానానికి లేచివచ్చి యెరక్క కాలువేసి కసుక్కున గుచ్చుకున్నప్పుడు నొప్పిపెట్టి మూలుగుతూవుంటే యెంత తమాషాగావుండేదను కున్నారు? మేము యెవళ్ళగుమ్మాలవద్ద మాని

నా బోగంవాళ్ళయిళ్ళముందుమాత్రము తప్పకుండా కావలసినన్ని పల్లేరుకాయలుపోసి వచ్చేవాళ్లము. ఇదిమంచిపని అంటారా కాదంటారా?

రా—మొదట మీరుచెప్పిన దెంతమంచిపనో ఇదీ అంతేమంచిపని, ఇతరులు ముళ్లుగుచ్చుకుని బాధపడి యేడుస్తూవుంటే మీకు వినోదంగా వుంటుందండీ? ఇతరులను యేడిపించి లంచాలు పుచ్చుకుని తాము సంతోషిస్తూ వుండేవాళ్ళకు యిదీ అలాగేవుంటుంది-ఏమండీ. శేషాచార్లుగారూ! బెల్లంకొట్టినరాయిలాగు మీరు మాట్లాడక వూరుకుంటారేమి?

శే—పంతులుగారు అక్రమమైనమాట చెపుతారా? వారెప్పుడూమంచిదే సెలవిస్తారు. మీరుచెప్పినమాటా బొత్తిగాకొట్టివెయ్యరాదు. అదీకొంచెం ఆలోచించవలసిందే.

రా—మీరు పంతులుగారి తాబేదార్లయినందుకు తగినట్టుగానే చెప్పినారు. పంతులుగారూ! మీరుశిష్యుణ్ని బహుబాగా తిరబీతుచేసినారండీ. నిన్నరాత్రి మబ్బువేసింది. చంద్రుడు కనిపడ్డాడో లేదో కనిపెట్టినారా?

వెం—నిన్నరాత్రి నేను దీపాలుపెట్టకముందే భోంచేసి గదిలో ప్రవేశించి చంద్రుడు కనపడిపోతాడేమో అనేభయంచేత అల్పాచమానానికైనా యివతలకు వచ్చినాను కాను. నేనైతే మధ్యాహ్నమే భాగవతం చదివించి అక్షింతలు వేసుకున్నానుగాని యెందుకైనా మంచిదని గదిలోనుంచి కదలలేదు. పాలముంతలో చంద్రుడు కనపడి స్వామివారంతటివారికీకూడా నీలాపనిందవచ్చినప్పుడు మనకు యెక్కడ తప్పుతుంది? వారంటే సమర్థులుగనుక యెన్నో తంటాలుపడి వచ్చిననిందపోగొట్టుకున్నారుగాని మేము యెక్కడపోగొట్టుకోగలము? యేమీలేకుండా లంచాలు పుచ్చుకుంటామని యీవచ్చిననిందలేచాలును. చంద్రుణ్ని చూచికూడా యింకా లేనిపోనినిందలు యెందుకు? నాకు

తెలియక అడుగుతాను కానండి లంచాలు యిచ్చినవాళ్లూ పుచ్చుకున్న వాళ్లూ వుండగా మధ్యపీళ్లు యేడవడం యెందుకండీ? వాళ్లు యిలాగు యేడవడంవల్ల వాళ్లకళ్లపైత్యపు నీళ్లు పోతవేకాని మాకుయేమీా లోపంరాదు.

రా—మీామీాద యేదైనా కేజువచ్చి రుజువుపడేదాకా మీారు మహారాజులవలె వుంటారు. పూర్వం శిరస్తాదారీలు చేసినవాళ్లూ తహశ్శీలుదారీలు చేసినవాళ్లూ యెంతమంది జయిలులోకి వెళ్లినారుకారు? దొంగతనాలు కొన్ని బయలుపడకుండా దాగి దొంగలు భాగ్యం అనుభవిస్తూవున్నట్టే లంచాలుపుచ్చుకునేవాళ్లూ కొందరు ధనవంతులై గర్వపడుతూవుంటారు.

వెం—మీారు దొంగతనంతో పోలుస్తూవున్నారు. వుద్యోగ ధర్మాన్నిపట్టి సంపాదించుకొనే దానికీ దొంగతనానికీ సాపత్యముండీ? మీారుస్నేహితులు గనుక వూరుకున్నానుకానండి మరివకరు యీా మాటలంటే యేమిచేస్తునో.

రా—మీారు యేమి చేయించడానికైనా సమర్థులు. అధికారం చేతిలోవున్నది. మామీాద దొంగఛార్జీ తీసుకురమ్మన్నా తీసుకువస్తారు మీారు యిలాగంటి కపటోపాయాలచేత యెవరినైనా వంచించవలెనుగాని రుజుమార్గంగా యెవరినీ యేమీా చెయ్యలేరు. దొంగతనానికీ దీనికీ కొంచెంభేదంవున్నది. డబ్బుహరించడము దీనికీ దానికీ సమానమేకాని వాళ్లు:రాత్రిళ్లు యజమానులుయెరగకుండా యేమరించి యెత్తుకుపోతారు; పీళ్లు పట్టపగలు సొమ్ముగలవాళ్లచేతనే సొమ్ముతెప్పించి వోళ్లోవేసుకుంటారు. ఆదొంగలనైనా తప్పించుకోవడానికి వీలువున్నది. కాని యీా పగటి దొంగలనుంచి తప్పించు కోవడానికి వీలులేదు. దొంగతనంతో పోల్చడానికి మీాకు సరిపోకపోతే బందెపోటు దొంగతనంతో పోల్చ

వచ్చును. అప్పుడు దానికీ దీనికీ అట్టే భేదంవుండదు. అదీ యివ్వకపోతే అపాయంచేస్తామని బెదిరించి పుచ్చుకోవడమే యిదీ యివ్వకపోతే హానిచేస్తామని బెదిరించి పుచ్చుకోవడమే. నామాటలువింటే మీకు కోపంవస్తూవున్నట్టు మీముఖచర్యవల్ల కనపడుతూవున్నది. ఎంతస్నేహితుడైనా వుద్యోగస్థుణ్ని చూస్తే జడుస్తూవుండవలెను. మీరు రాత్రి చంద్రుణ్ని చూడకుండానూ, అక్షింతలు వేసుకునీ విఘ్నేశ్వరుడికి వుదరంపూజా మొదలైనవిచేసి వుండ్రాళ్లు పోసిన్నీ, మీరు జాగ్రతపడ్డారు గనుక, ఆమహానుభావుని బానకడుపున్నూ, చేటచెవులున్నూ, వంకర తొండమున్నూ, వంటి కొమ్మున్నూ, యెలక వాహనమున్నూ, మీకు యేఅపాయమూ రాకుండా రక్షించునుగాక! నేను సెలవు పుచ్చుకుంటాను.

వెం—మంచిది వెళ్లిరండి. మన మనుకున్నమాటలు పేపరువాళ్లతో చెప్పేరు సుమండీ.

(అని వెళ్లుచున్నారు.)

అంత్యపుష్కర మాహాత్మ్యము.

[అప్పావధానులుగారును, రామసోమయాజులుగారును,
భీమరాజుపంతులుగారును, ప్రవేశించుచున్నారు.]

అ—ఏమండి పంతులుగారు స్నానానికి విజయంచేసినారా? దయచెయ్యండి పుణ్యకాలం మించిపోతుంది.

భీ—స్నానానికి తొందరలేదులెండి. మీరు మీదస్తు చేసుకుంటూ వుండండి. మాఆడంగులబండి వచ్చినతరువాత మేమువస్తాము.

అ—రామసోమయాజులుగారూ! మీరు దయచేస్తారా? పుష్కర మహత్యం చూచినారా గోదావరి యెలాగు పుష్కరంగా వచ్చిందో.

రా—నేనూ పంతులుగారితోనే వస్తాను. వెనకాల మాబంధువులు కూడా వస్తూవున్నారు. వారువచ్చిందాకా నేనురాను.

అ—అలాగైతే నేను సెలవుపుచ్చుకుని యీ రేవులో మీ వుభయులకోసమూ కనిపెట్టుకొని వుంటాను. నన్ను పిలవడం మరిచిపోయేరు సుమండీ?

(అని వెళ్లుచున్నాఁడు.)

భీమ—మీరు బంధువులంటే జ్ఞాపకంవచ్చింది. ఈబంధువుల బాధపడలేక యీవూరువిడిచి లేచిపోదామని బుద్ధిపుడుతూవున్నది. నాకు తాలూకాకచేరీలో నెలకు పదిహేనురూపాయలు జీతంవస్తుంది. మహా దొరికితేస్పైగా పదిదొరికేను పదిహేను. దొరికేనుకాని అంతకంటె యెక్కువ దొరకవు. మాది పదిమందిగల కుటుంబము. మాకు వచ్చేది యీపట్నవాసంలో తిన్నగా తిండికేచాలదు. అటువంటిస్థితిలో రోజూ నలుగురూ అయిదుగురూ కోర్టుసాక్ష్యాల నిమిత్తంవచ్చి బంధువులమని యింటిమీఁద వచ్చికూర్చుంటారు. వాళ్ళకు తెలియవలెను కాని మొఖమాటంలేకుండా వచ్చినవాళ్లను యెలాగుపొమ్మనను? వాళ్ల బంధుత్వకాల యెలాగంటె బంధువులో నాకు తెలియదు. వొకడు మా మేనమామగారి సవితితల్లికి వకవేలు విడిచిన పినతల్లి మనమడిని అంటాడు. ఇంకొకడు మాసవతి ముత్తవతల్లి మేనమామగారి పెంపుడు కొడుకుముని మనమడికి తోడల్లుణ్ణంటాడు. ఇలాగు పదితరాలనుంచి బంధుత్వాలు తెలుపుకొనివచ్చే గాడిదెకొడుకులు తామువంటిరిగానైనా రాకుండా తమతోకూడా దొంగసాక్ష్యాలకు వచ్చేవాళ్లను నలుగురిని యింటిమీద తెచ్చి కూర్చోపెడుతారు. మేము రుణమో

ఋణమోచేసి డబ్బుతేవడం వకయెత్తూ ఆడవాళ్ళు చాకిరీచెయ్యడం వకయెత్తూగా వున్నది. మాఆడవాళ్ళు వీళ్లకందరికీ వంటచేసి పెట్ట లేకనూ స్నానాలుచెయ్యలేకనూ చచ్చిపోతూవున్నారు. మీరు వైదీకులు గనుక అదృష్టమంతులు మీకు యిటువంటి చుట్టాలబాధలేదు. వకనాడు యెవరైనా నలుగురు చుట్టాలువచ్చినా వాళ్లను తీసుకుని మీరుకూడా యేసత్రములోకైనా బయలుదేరుతారు. ఏాలోనైనా లౌక్యంలోవున్న వారికి యీబాధకాలు గాని మీకులేవు.

రా—మీరు పయినివుండి అలాగే అనుకుంచారు. బంధువులతో మేము పడేపాట్లు దేముడికి యెరికె. మద్దెలవచ్చి రోలుతో మొఱ్ఱపెట్టుకున్నట్టు మాదుఃఖము మేము యెవరితో మొఱ్ఱపెట్టుకోము? మీ రన్నట్టు ఇప్పు డాసత్రాలూ విశేషంగాలేవు. జమీందారులుకూడా సత్రాలు యెత్తివేస్తూవున్నారు. వున్న రెండుమూడు సత్రాలలోనైనా ఆవేళకు మూడుఝాములకు అరదేశికీ పరదేశికీ వక్కమాటు నాలుగుమెతుకులు వేస్తారేకాని గ్రామంలో వారికి యెవరూపెట్టరు. మాయిళ్లకు మీకంటె యెక్కువ బంధువులు వస్తారు. మీబంధువులైనా యేపట్టుగుడ్డకట్టుకుని వండి నాలుగుమెతుకులు విస్తట్లో వేసినా తిని లేచిపోచారుగాని మావాళ్ళు స్వహస్తపాకులమనీ వైశ్యదేవపరులమనీ శ్రోత్రియులమనీ ఆహితాగ్నులమనీ సకలమైన యాతనలూ పెడుచారు. వొక్కొక్కడు వచ్చి గోముఖంలో చెయ్యిదూర్చుకుని దర్భాసనంమీద ముక్కు మూసుకుని కూర్చున్నాడంటే యింట్లో వున్నవాళ్లందరూ మూడుఝాములదాకా మెతుకులుదొరకక మాడి చావడమేకాకుండా ఆడవాళ్ళు ప్రొద్దున్ననగా మడికట్టుకుని పొయికాడ కూర్చుండి యీలోగా కడుపువుబ్బుకునివచ్చి పదిస్నానాలు చేస్తారు. మావాళ్ల చాదస్తంకాలిపోను మీలోమల్లె మాలోకంత స్నానాలు పనికిరావు. ఇంతమందిని చూస్తారుగదా మావైదీకంలో

వున్నవారిలో చక్కగా తలదువ్వుకుని కొప్పుపెట్టుకొనివున్న ముత్తైయిదను మీరు యెప్పుడైనా చూచినారేమో చెప్పండి. పట్టుమంటే మాయిళ్లకువచ్చి నంతమంది బంధువులు మీయిండ్లకు రానేరారు. రాచకార్యమో యేదో వుంటేనేకాని మీయిళ్లకు చుట్టాలు రాచు కాని మాయిళ్ళకైతేనో కోర్టుసాక్ష్యాలకే కాకుండా యీవూళ్లో యెవళ్ళయింట్లో యేశుభకార్యమైనా అశుభకార్యమైనా ఫదామడల నుంచి సంభావనల నిమిత్తం బ్రాహ్మలు పరుగెత్తుకునివచ్చి తిండికి బంధువులయిళ్ళమీద కూర్చుంటారు. ఈపట్నవాసంలో యేగొల్ల వాళ్ళ యింట్లోనో యేకోమటీవాళ్ళయింట్లోనో ప్రతిరోజూ యేదైనా శుభకార్యమో అశుభకార్యమో అవుతూనేవుంటుంది. అనంతా యెందుకుకానండి యీపుష్కరాలలో డబ్బునిమిత్తం వచ్చి తమడబ్బు మూటకట్టుకుంచూ యెంతమంది బంధువులున్నారో మాయింటికివచ్చి మీరువక్కపర్యాయం చిత్తగించండి. మాయింట్లో ఇప్పుడు కాలు పెట్టడానికి యెడములేదు. వీరు యీపన్నెండురోజులూ వుండేవారే కాని యీలోపుగా వదిలిపోరు.

భీ—మీకంత బాధగావుంటే వెళ్ళిపొమ్మని వారితో ముఖ మాటం లేకుండా చెప్పివెయ్యరాదా?

రా—మీరుమాత్రం యెందుకు చెప్పరాదు?

భీ—అవును మనం చెప్పడం బహుకష్టం. వకరియింటిమీద పడితినేవాళ్ళు వాళ్ళకు జ్ఞానంవుండవలెనుగాని మనంయెట్లాగుచెప్పము?

రా—రుణాలుచేసి పెట్టలేక బాధపడుతూ వుండేవాళ్ళం మనమే కాస్త చెప్పలేకపోతే డబ్బుఖర్చు అక్కరలేకుండా తేరగా సుఖభోజనం చేస్తూవుండేవాళ్ళకు లేచిపోవడానికి వాళ్ళకేమిపట్టింది? మొఖమాటం మనను విడవకుండా వున్నంతవరకు మనం యిలా యేడుస్తూవుండ వలసిందే.

భీ—అదుగో మావాళ్ళువస్తూవున్నారు. ఇఖమనం స్నానానకు వెళుదాము.

రా—ఆడంగులు వున్నారు. మీరు బహుజాగ్రతగా నీటిలో దిగవలెనుసుమండీ. నిన్నవకతూర్పుబ్రాహ్మఁడు పాపం నిష్కారణంగా స్నానంచెయ్యబోయి యిట్టేచచ్చి పోయినాడు. పలుగుముండావాళ్లు మూకసందట్లోతోసివేస్తారు. సంభావననిమిత్తమై బ్రాహ్మలు మీద పడ్డప్పుడూ అప్పుడూ మీరు పరాకుగా వుండకూడదు.

భీ—పాపం ఆబ్రాహ్మడివిషయంలో మోక్షానికివస్తే మొసలి ఎత్తుకుపోయిందన్న సామెత నిజంఅయింది. ఆయనకు ముప్ఫయియేళ్ళు వున్నవట!పాపం భార్యకూడాదగ్గిరవుండి మునిగిపోతూవుండగా చూస్తూనేవున్నదట! మనవాళ్ళు యిటువంటి యాత్రలు పుణ్యమని చెప్పడమేకాని నాకుచూస్తే నాలుగుడబ్బులువదలడమూ బాధపడడమూ తప్ప మరి యేమీ పుణ్యం కనపడదు. ఈపుష్కరాలకు యెవరైనా గొప్పవారు వచ్చినారండీ?

రా—నాకు యెవరూకనపడలేదండి. మకిడిఅమ్మవారుగొప్పామె వస్తుందని చెప్పినారు కానండి, ఆమెవచ్చినజాడ ఇంకా తెలియలేదు. వస్తేమాత్రం యీవచ్చినవాళ్ళను చాలామందిని తీసుకునిపోకుండా పోదు. ఆమె ప్రత్యక్షము క్తిదేవత. వేళకుతిండి లేకుండా యేచెట్టుకిందనో పచ్చిపులుసూ మెతుకులూతిని, వానలలోతడిసి, ము క్తికోరి బహుదూరాన్నుంచి వచ్చినవారిని అనేకమందిని ఆమెస్వర్గానికి పంపించకుండామానదు.

భీ—ఆమె యీసారి యిక్కడకు వచ్చేటట్టు కనపడలేదు. ఇప్పుడు కృష్ణపుష్కరాలు ఆరంభమట! అక్కడకు విజయం చేస్తుందని విన్నాను. ఇంతకూ ఆమె చిత్తము. ఇంతమంది రావడంచేత మన

వూళ్ళో ఇప్పుడు పేడబొమ్మలకూ చెడిపోయిన పాతమిఠాయికీ, పండీ పండని అరిటికాయలకూ, అమ్ముడుపోకుండా నిలవవున్న పాతరవికల గుడ్డలకూ, గొప్పవృత్త్యావు వచ్చినది. వూళ్ళవూళ్ళనుంచివచ్చిన తుప్ప తల ముత్తైయిదులు పైవస్తువులను వేటినిజూచినా బ్రతుకనీయ్యడంలేదు.

రా—తమరు విన్నారేమో యీపుష్కరమహాత్యం నాకు కాస్త సెలవిస్తురూ.

భీ—నేను యేమహాత్యమూ వినలేదు. ప్రత్యక్షంగా కనపడే మహాత్యం చెప్తాను. కావలిస్తేవినండి. మనవూళ్ళో వోధ్రిలు మూ కలుమూకలుగావచ్చి మురికిగుడ్డలతో మునగడంచేత గోదావరి జిడ్డు తేరి నల్లగాయమునానది అవుతూవున్నది; నీరుకాసులు పట్టేబ్రాహ్మ లకు ధనలాభం కలుగుతూవున్నది; మ్యునిసిపల్ వారికి కావలసినంత పెంటభాగ్యం కలుగుతూవున్నది; వీధులకన్నిటికీ చిన్నకాలవలతో ముక్కు మూసుకోవలసిన పరిమళం యెక్కువవుతూవున్నది; బళ్ళు విస్తారం వస్తూపోతూ వుండడంచేత టోలుకంట్రాక్టర్లకు సంతోషం యెక్కువవుతూవున్నది; బజారులో వస్తువులు ప్రియంకావడంచేత బీద లకు సంతోషం తక్కువవుతూవున్నది. ఇదే నాకు తెలిసిన పుష్కర మహాత్యం. మీకొమారుడికి వుద్యోగం అయినప్పటినుంచీ మీరు సంభావనకు వెళ్ళడంలేదు కాబోలును.

రా—వెళితే మావాడికి కోపంగావుంటుందని మానివేసినాను. అడుగో అప్పావధానులు మళ్ళీ వస్తూన్నాడు. స్నానానికి వెళుదాము రండి. మీవాళ్లూ వచ్చినారు.

(అని వెళ్ళుచున్నారు.)

జమాబందీ—౧

[కరణము రామయ్యగారును, కాపులుదొరయ్యయు, మునిస్వామియు, వీరాస్వామియు ప్రవేశించుచున్నారు.]

క—దొరయ్యా! నీవు గ్రామానికి మునసబువు అయివుండీ తవ్వలతాతయ్యగాడివద్ద నాలుగురూపాయలు వసూలుచెయ్యలేకపోయినావుగదా?

దొ—బండముండాకొడుకు యివ్వకపోతే నేనేమి సెయ్యనండీ? అన్నీ యిప్పుడే వచ్చినవి. అవతలగ్రామంలో దస్తుచేసి డెల్టాసూపరింటెండెంటు మొఖాన్ని పోస్తేనే కాని పొలాలలోకి వక్క చుక్కనీరు రాదు. ఇవతల జమాబందీఖర్చులకు దస్తుచెయ్యవలెను. గోరుచుట్టుమీద రోకటిపోటుపడ్డట్టు సర్కారు కిస్తీకూడా యిప్పుడే వచ్చింది.

క—వీరాస్వామీ! నీవు డెల్టాసూపరింటెండెంటుగారి వద్దకు పోయి యిప్పుడు జమాబందీ తొందరవచ్చింది. యీతొందర అణిగిందాకా నెలదినాలు వోపిక చేస్తే సొమ్ము దాఖలుచేసుకుంటాము. యీలోపుగా నీరు వదిలి పెట్టుమని అడగలేక పోయినావోయి?

వీ—యెవరివద్దనైనా పనికివస్తుందికాని ఆమారాజువద్ద ఆపప్పుడకదు. చిల్లిగవ్వ తక్కువకాకుండా సొమ్ము అక్కడపెట్టి మరీమాటాడమంటాడు. నిరుడు సంవత్సరం మామూలులో వక్కరూపాయి తక్కువ వచ్చిందని నేను మళ్ళీవూరికివచ్చి పట్టుకువెళ్ళి యిచ్చిందాకా చేలు యెండిపోయినా గిద్దెడునీరు వదిలిపెట్టినాడుకాడు. పొలాలు యెండిపోయి రహితులందరూ గొల్లున గోలపెట్టినారు. ఎవరికి కొంత యెనకా ముందయినా తిరపతియెంకటేశ్వర్ల ముడుపది ముందుగా చెల్లించుకోక

తప్పదు. మనని యిలా యేడిపించి సొమ్ముపుచ్చుకుంటారా అండి. అట్లా యిలాగే పయివాళ్లకు లంచాలు పొయ్యాలనంట సుమండీ?

క—మనం వాళ్ళకు యెలాలోకువో పైవాళ్ళకు వాళ్లూ అలాగేలోకువ. ఇప్పుడు హుజూరునయెవరో మేనేజరు వున్నాడట. అతడు డెల్టాసూపరెండెంట్లూ మొదలయిన వాళ్ళవద్ద లంచాలు మహాదోచుకుంటూవున్నాడట! అన్న వేళకు లంచంసొమ్ము దాఖలు చెయ్యలేకపోతే మొన్నవక డెల్టాసూపరెండెంటును తీసివేయించి రెండువందల రూపాయలు పుచ్చుకుని ఆపనిమరివకడికి వేయించినాడు. రెండు నెలలయినాకాలేదు. ఇంతలోకే యేదో తప్పితం వచ్చిందని యీకొత్తవాణ్ణి కూడా తీయించివేసి మూడువందలుదొబ్బి మరివకరికి వేయించినాడు. శ్రీరంగ రంగా! హుజూరులోమరీ అన్యాయంగా వున్నది.

ము—డెల్టాసూపరెండెంట్లకు అలాకావలసినదే. మొన్న నేను పాడికి మాపెద్దఆవును తోలిపెట్టినానుకానని మాదొడ్డెడు పశువులనూ కాలువగట్టు తొక్కినవని వంకపెట్టి యీనెలలో మూడుమాట్లు బందెలదొడ్లో పెట్టించినాడు. నాకు యేభయిరూపాయలువదిలినవి? యీపాట్లు పడలేక నిన్నవుదయాన్ని మాఆవును తోలించి వేసినాము. ఆవును పంపించేటప్పుడు నాపెళ్ళాము పెద్దపెట్టున యేడ్చింది. నిరుడీదినాలలో దాన్ని నూరురూపాయలుపెట్టి కొన్నాము. పూటకు దూడకుపోగా మూడుసేర్లపాలు యిస్తుంది. ఈ వుద్యోగస్థుల మూలంగా మంచి వస్తువ యేదీ కొనుక్కోరాదు.

క—దానితల్లిశిఖకోసినఆవు. అదే పోయిందికాని ముందుగా యీ జమాబందీమాట చూతూ. ఈగండంగడిచి పిండం బయలపడితే తరువాత అన్నీ మెల్లిగా చూచుకోవచ్చును. జమాబందీఖర్చులు నాలుగువందలూ నేట చేపటిలో మన గ్రామంమీద వసూలయ్యే సాధనం చూడు సీపెత్తందారీ చూతాము.

ము——మరేమీ పర్వాలేదు. యెలాగో వకలాగు వసూలవుతవి నాదిపూచీ. వూరిమీదవూరుపడ్డా కరణంమీద కాసుపడదు. మెట్టుమీద మీకు యిందులో పందరూపాయలు మిగులుతవిగాని నక్కదమ్మిడీ చేతిది తగలదు.

క——అలాగైతే తరువాత మెల్లిగా రాబట్టుకోవచ్చును. గాని మోతుబరీరహితులు మీరు తలాఫదిరూపాయలూ మళ్ళీ వేసుకుని రేపు నాచేతికివ్వండి.

వీ——ఈజమాబందీ యెప్పుడు విరగడవుతుందోకాని గ్రామంలో జహాబుఅల్లరిగా వున్నది. బంట్రోతువాళ్లు వూరిమీదపడి యీడిగవాళ్ళ ఇళ్ళలోనూ చాకలవాళ్ళయిళ్ళలోనూదూరి కోడిపిట్టలనూ కూరగాయలనూ బలవంతంగా కొట్టి లాక్కు పోతూవున్నారు. వూరంతా గోలయెత్తి లబ్బున మొత్తుకుంటూవున్నారు. పాకలనిమిత్తమూ పందిళ్లనిమిత్తమూ మనవూళ్ళో తాటిచెట్లన్నీ మోళ్ళయిపోయినవి. పుల్లలకింద సఖం తుమ్మచెట్లుపోయినవి. ఫదిహేను రూపాయల గుమాస్తాకాడినుంచి ప్రితివారియింటివద్దా పందిరివెయ్యవలెను; ప్రితివారియింటికీ తోరణాలేకట్టవలెను. వూరువూరునుంచీ యిలాగు ప్రతీరోజూ ప్రతివారియింటికీ పెరుగుకావిళ్ళూ పాలకావిళ్ళూ కఱ్ఱలకావిళ్లూ కూరలకావిళ్ళూ వెళతవికదా ఇవన్నీ యేమిచేస్తారండీ?

క——యేమిచేస్తారా? తమకు కావలసినవిపోగా మిగిలినవి బసదిగిన యింటివాళ్ళకు యిచ్చివేస్తారు. పుల్లలు మొదలైనవి మళ్ళీ జమాబందీవచ్చిందాకా యేటికియేడాదీ సరిపోతవి. అందుచేతనే పరదేశబ్రాహ్మడువస్తే బసయివ్వనిముండాకొడుకు లందరూ మాయింట్లో దిగవలసింది మాయింట్లోదిగవలసినదని వుద్యోగస్థులను యెదురుగుండా వెళ్ళితీసుకువచ్చి ఇళ్ళల్లోదింపుకుంటారు. యేమిలాభం లేకపోతే వారిముఖం కంచిగరుడసేవా యేమిటి వూరికే బసలు యెందుకుయిస్తారు?

వీ—వుద్యోగస్థులు వెచ్చాలనిమిత్తం కోమట్లకు వ్రాసే చీట్లు బహుచిత్రంగావుంటవి. యెవరికావస్తువులు కావలెనో యెక్కడా పేరు వుండదు. యెవరికీచీట్లువ్రాసినారో ఆకోమటిపేరువుండదు. సరిగదా కింద కావలసినవారి దస్కత్తైనా వుండదు. కరణంగారూ! కోమట్లు మనను దగాచేసి దొంగచీట్లువ్రాసి మనవద్ద సొమ్ముపుచ్చుకున్నా పుచ్చుకోవచ్చును. అడుగునదస్కతా వల్లకాడా పట్టుకోవడానికియేమిఆధారము?

క—గుండెలువున్నవీ? కోమటివాడు వక్కనాటికి అలాగంటి దగా చెయ్యడు. పట్నవాసపు కోమట్లయితే చేస్తారేమోకాని పల్లెటూరి కోమట్లుచెయ్యలేరు.

ము—అయ్యా కరణంగారూ! వుద్యోగస్తులు మనం తినేదాని కంటే మూడురెట్లు భోజనంచేస్తారుసుమండీ. మనం పద్దులుచూస్తే వక్కొక్కరికి రోజుకు మూడుసేర్లు బియ్యమూ సేరుసేరు నెయ్యి అవుతుంది. సప్లయిలన్నీ మనం చేస్తాముకదా ఈరోజులలో సర్కారు వారు వుద్యోగస్తులకు జీతాలుయిస్తారా యివ్వరా?

క—సర్కారువారు యెప్పటికి మల్లేనే జీతాలుయిస్తారు. ఆజీతాలుమాత్రమేకాకుండా మనంయిచ్చే మామూళ్ళు అన్నీకలిసి పదిహేనురూపాయల గుమాస్తాలు సమేతూ జమాబందీ అయి ఇంటికి వెళ్ళేటప్పుడు నాలుగేసివందలు అయిదేసివందలు పట్టుకువెళుతారు. వుద్యోగస్తులూ భోజనాలు మనలాగే చేస్తారుకాని యెక్కువతెప్పించిందంతా తమరిని ఆశ్రయించుకుని వున్నవారికి ఇస్తారు.

ము—ఈ జమాబందీలో అంతా శిరస్తాదారుగారికి యేమి దొరుకుతుందండీ?

క—మన శిరస్తాదారుగారికా? యెంతదొరుకుతుందో నాకు తెలియదుకాని తహశ్శీలుదారుగారిద్వారా మామూళ్ళువుంటవి. ఈతాలూకాలో అంతా నాలుగువేలరూపాయలు మామూళ్ళు వుండ

వచ్చును. వీరికి యిచ్చేదికాకుండా తహశ్శీలుదారు పెద్దహుజూరు వారికి కూడా వేరేయివ్వవలెను. అంతదూరం యెందుకు? వుపనయనం చేసుకుంటామనీ, ఇళ్ళుకట్టించుకుంటారనీ, యజ్ఞాలుచేస్తారనీ, సత్రాలూ చలివేందర్లిలూ పెట్టిస్తారనీ, వీరు సిఫారసుచేసే బ్రాహ్మలకు యివ్వడానికి ఫత్తుగ్రామాలమీద వసూలుచేసే సొమ్ము యెంతవుంటుందో చూడు. మొన్న కాశీసంతర్పణచేస్తానన్న బ్రాహ్మడు పక్క మన తాలూకాలోనుంచి యెనిమిది వందలరూపాయలు పట్టుకునిపోయి నాడు. శిరస్తాదారుగారు పంపించిన భోగందానికి యేతాలూకాలోనూ వెయినీన్నూటపదహార్లకు తక్కువ యివ్వలేదు.

వీ—శిఫారసులుమాత్రమే కాదండీ. యీవుద్యోగస్థులుకూడా ఇళ్ళు కట్టించుకుంటామనీ కొమాళ్ళకూ కొమార్తెలకూ పెళ్ళిళ్ళుచేసుకుంటామని చాలా సొమ్ము వసూలుచేస్తారు.

క—అదిసరే. వారియింట్లో కార్యములయినప్పుడు పక్క డబ్బుతో కుదరదు. వూళ్ళల్లోవున్న మంచివస్తువులన్నీ వారి ఇళ్ళకే వెళుతవి. మొన్న శిరస్తాదారుగారు ఫదివేలరూపాయల ఇల్లుకట్టించుకున్నారుగదా వారికి పక్కడబ్బుడీ చేతిది తగిలిందీ? నీకు జ్ఞాపకంలేదు. మనవూళ్లోవున్న చేవతాడిచెట్లన్నీ కొట్టించి నీవేకాదూతరువులు వేయించి వెట్టివాళ్ళచేత పంపించినావు. మనవూళ్లో దానయ్యగాడు వేయించిన ఇటుకావామంతా రాత్రికి రాత్రి అక్కడకువెళ్ళలేదూ? గొప్ప వుద్యోగస్థుల ఇంట్లో శుభకార్యాలు అయితే పంపించినవస్తువులలో మిగిలినవి అమ్మివేస్తేనే యెంతో సొమ్మువస్తుంది.

వీ—అరుగో శిరస్తాదారుగారు వస్తూవున్నారు. దొరగారి ఢేరా దగ్గిర వడిగ్గా మాట్లాడుతూవున్నామని బంట్రోతులనుపెట్టి కొట్టించిపోతారు పారిపోదాములండి.

(అని లేచిపోవుచున్నారు.)

జమాబందీ—౨

[తహశ్శీలుదారుగారును, తాలూకాగుమాస్తాయును, ప్రవేశించు చున్నారు.]

తహ—ఏమండీ గుమాస్తాగారూ! మీరు చెప్పిన మాట నిజమేనా?

గుమా—నిజమేనండీ. కలెక్టరుదొరగారు మీమీద మండి పడుతూ వున్నారని ఇవాళపుదయాన్ని శిరస్తాదారుగారి ఇంటికివెళితే చెప్పినారు. మీరుతహశ్శీలుదారీ పనికి పనికిరారనిన్నీ పైకివ్రాస్తామనిన్నీ దొరగారేమో సెలవిచ్చినారట!

తహ—నిష్కారణంగా నామీద దొరగారికి యీప్రకారంగా ఆగ్రహంరావడానికి కారణమేమండీ? నేను పక్కదమ్మిడీ లంచంపుచ్చుకోను. శిస్తులోయెక్కడా అరియర్సులేదు. చురుకుగా పనిచేస్తాను. అందరికంటెనూ యెక్కువ పరీక్షలు యిచ్చినాను.

గుమా—మీరుయెక్కువ పరీక్షలు ఇవ్వడమూ లంచాలు పుచ్చుకోకపోవడమూ యీరెండేనండి ధొరగారి ఆగ్రహానికి కారణమయింది. మీకు పరీక్షలు యివ్వకపోతే అందరు తహశ్శీలుదార్లవలెనే లంచాలుపుచ్చుకుని హుజూరువారికి లంచాలుయిస్తూ వుందురు. అందువల్ల మీరూ బాగుపడుదురు. వారూసంతోషిస్తురు. మీకు దొరగారివద్ద క్యారక్టరూవచ్చును. మీరునిన్న బోట్లేసువాడికి మామూలు నాలుగు రూపాయలూ యిచ్చివేసినట్టయితే వాడుదొరగారితో యేమీ చెప్పకుండా వుండును.

తహ—నాకువచ్చే నూటడబ్బయి అయిదు రూపాయలతోను ప్రతివాడికి లంచాలు యెక్కడయివ్వను? నాజీతం మాయింట్లో భోజనానికే సరిపోతుంది. వాడు యీతాలూకాలో యెక్కడాదొరకని సువాసనగలసబ్బు దొరసానిగారికి కావలెనంటాడు. అసాధ్యమయిన కోరికలుకోరితే యెక్కడ తేగలము? యెంతమంచివస్తువులు తెచ్చినా మంచివికావంటాడు. పుచ్చుకొన్న వస్తువులకు సొమ్మియివ్వడు.

గుమా—యెవరిమామూళ్ళు వాళ్ళకు యివ్వకపోతే అన్నీ ఇలాగంటి తంటాలే వస్తవి. బొల్లేరువాడు మనంయిచ్చిన ప్రశస్తమైన సన్నబియ్యం యెక్కడనోదాచి యేక్కడివో ముతకవి చేబియ్యంవండి పెట్టి దొరగారితో తహశ్శీలుదారు ఇలాగంటి పాడుబియ్యం పంపించినాడని చెప్పినాడట. మీరు పంపించిన సబ్బుబిళ్లలు చూపక దాచి తహశ్శీల్ దార్ యీవూళ్లోసబ్బుదొరకదన్నాడని దొరసానిగారితో చెప్పినాడట.

తహ—దొరలు నిజం కనుక్కోకుండా ఇలాగంటివాళ్ల చెప్పేడు మాటలు వింటారండీ?

గుమా—అందరూయేకమై చెపుతూవుంటే యెంతమంచివాడైనా వింటాడు. దొరగారు తిండితిని డేరాలోవక్కడూ కనిపెట్టుకు కూర్చుంటే నిన్నటిదినం గుమాస్తాలు రెండుఘంటలకు కచేరీకి ఆలస్యంగావెళ్ళినారు. యెందుచేత ఇంత ఆలస్యంగా వచ్చినారంటే మేము సొమ్మిపంపినా తహశ్శీలుదారు బియ్యం మొదలైనవి వేళకుసప్లయి చెయ్యక అరఘంటముందు వట్టిచేబియ్యం పంపించినాడనిన్నీ, కనిపెట్టుకుని వుండివుండి ఆ అన్నము తినడానికి వల్లకాకపారవేసి దొరగారు కోపపడుతారేమో అని వేగిరం పరుగెత్తుకుని వచ్చినామనిన్నీ అందరూవక్కకట్టుగా చెప్పినారు. అలాచెప్పినతరువాత యెంత శాంతుడికయినా యెలాకోపం రాకుండా వుంటుంది?

తహ—డబ్బులేకుండా నాజీతంలోంది పెట్టుకొని అన్ని సప్లయిలు వేళకుజరిపిస్తూ వున్నానుగదా. అలాఅబద్ధాలు చెప్పడానికి ఈగుమాస్తాలకు యేమిపొయ్యే కాలం వచ్చింది?

గుమా—సప్లయిలుయెన్ని చేసినా మామూళ్లు యివ్వకపోతే వాళ్లకు కోపంవుండక మానదు. వాళ్ళు సదాహుజూరునవుండే వాళ్లు యెప్పుడైనా సమయంచూచి దొరగారితో యేదైనా ఫితూరీచేస్తారు. యెంతన్యాయంగా వెళ్ళేవారికీ వొకానొకప్పుడు సన్నిధానవర్తులుచెప్పే మాటలు నమ్మకతప్పదు.

తహ—నేను యీసంగతులన్నీ దొరగారితో స్వయంగా చెప్పుదామని పొద్దున్న వెళితే ఘంటసేపు ఇవతల చింతచెట్టుకింద కూర్చున్నా సమయంకాక చక్కావచ్చినాను. ఢలాయతుతో యెన్నిమాట్లు చెప్పినా వెళ్లిచూచి ధొరగారు పనిమీదవున్నారు. సమయంకాదని చెపుతూవచ్చినాడు. వున్నసంగతి మనవిచేసుకోవడానికి దొరగారికి సమయంకూడా కాకపోతే యెట్లా ముత్తుకోను?

గుమా—డలాయతువాళ్లమామూళ్లు పారవేసినట్టయితే ప్రొద్దున్న వెళ్లగానే మీకు ధొరవారిదర్శనమై వుండును. మామూలు ఇవ్వకుండా వున్నట్టయితే మీరువెళ్లి ధేరాముందు వెయ్యేళ్ళు కనిపెట్టుకుని వున్నా మీదర్శనం దొరగారికి కాదు. దొరగారి దర్శనం మీకుకాదు. ఆఫీసులోచూస్తే శిరస్తాదారుగారు దగ్గిరవుంటారు. గనుక అప్పుడు మీసంగతి యేమీ మనవిచేసుకోవడానికి వల్లపడదు. అడిగేవాడికి చెప్పేవాడు లోకువగనుక మీరు యెంతలోపంలేకుండా పని చేస్తూవున్నా శిరస్తాదారుగారు పట్టుకోవలెనంటే లోపాలుదొరకకుండా మానవు. శిరస్తాదారుగారికీ మీమీదకోపమే. పైకిమంచిమాటలు చెపుతూవున్నా సమయం దొరికితే మిమ్మలిని యెందులోనైనా పట్టు

కొని గట్టిగానొక్కి వెయ్యవలెనని చూస్తూవున్నాడు. నిరుటి సంవత్సరం ఆయనపంపించిన బోగందానికి మీరుయేమీముట్ట చెప్పకుండా పంపించివేసినారట!

తహ—నిష్కారణంగా ఇంతమంది హానిచెయ్యడానికిచూస్తూవుంటే వక్కణ్ని నేను యేమిచెయ్యను? నాపనిఅయినా పోవడానికివప్పకుంటానుగాని నాజన్మంలో నేను లంచాలుమాత్రం పుచ్చుకోను. యీ బాధతప్పించుకోవడానికి నాకూ యేమీ వుపాయము తోచకుండా వున్నది.

గుమా—లంచాలు పుచ్చుకోవడంతప్ప రెండోసాధనంయేమీ లేదు. మీరులంచాలు పుచ్చుకుంటేనేతప్ప మీసంవత్సరజీతమూ ఖర్చుచేసినా యీవుద్యోగస్థులను సంతోషపెట్టలేరు. హుజారువాళ్లకు మీరు స్వంతంగానైనా ఇచ్చుకోవలెనులేదా తాలూకామీదనైనా దస్తుచేసి ఇవ్వవలెను. ఆరెండూమీచేతకావు. మీరుఇఖవాళ్లను యెలాగు మెప్పించగలుగుతారు? మీవలెనే నేను మడికట్టుకుని కూర్చుంటానని బెట్టుచెయ్యబోతే వకతహశ్శీలుదారుకి ఇట్టే బరతరఫు అయింది.

తహ—యేమీ కారణంలేకుండా పైవాళ్ళుమాత్రం వూరికే బరతరఫు చేస్తారా?

గుమా—వెతికేవాళ్ళకు అన్నీకారణాలే కనపడతివి. మీలాగే ఆయనజమాబందీలో మామూళ్ళు యివ్వకపోయేటప్పటికి ఆకోపం మనసులోవుంచుకుని, అక్కడినుంచి ప్రతివిషయంలోనూ చివాట్లు పెడుతూ హుకుములువ్రాసి తాలూకాశిరస్తాదారుద్వారా ఇళ్ళు కట్టుకోవడానికి బలవంతపెట్టి ఇటుక పుచ్చుకొన్నాడని దొంగఫిర్యాదు తెప్పించి బరతరఫు చేయించినారు. లంచాలు పుచ్చుకొని తహశ్శీలుదారుణ్ని చూస్తే తాబేదార్లకూ ఇష్టంగావుండదు. పైవాడు పుచ్చుకునేవాడువుంటేనే కిందవాళ్ళకూ దొరుకుతూవుంటుంది. ప్రజలకుకూడా

లంచాలు పుచ్చుకునేవాడువుండడమే ఇష్టము. అలాంటివాడువుంటే సర్కారుకు నష్టంవచ్చినా లంచాలుయిచ్చి తాము లాభం పొందుతూ వుంటారు.

తహ—పోనియ్యండి. అలా లంచాలుపుచ్చుకొని బాగుపడడం కంటె ముష్టియెత్తుకోవడం వుత్తమం. యీ ఢేరాలు యీహడావడీ చూస్తే వుద్యోగస్థుల లంచాల జమాబందీలాగు కనుపడుతూవున్నది గాని సర్కారుశిస్తు జమాబందీలాగు కనపడడంలేదు. ఇదియేమి దురన్యాయమో నాకు తెలియకుండావున్నది.

గుమా—మీకింకా అనుభవంలోకి రాలేదు గనుక నీతులు యెన్నైనా చెపుతారు. ఈతహశ్శీలుగారీకాస్తా పోయినతరువాత యెవరూ మీముఖంచూసేవారు వుండరు. బాగా ఆలోచించుకోండి. నేను ఇప్పుడుచెప్పిన తహశ్శీలుదారుగారున్ను మించిపోయిన తరువాత చాలా పశ్చాత్తాపపడినారు. తరువాత విచారించిన కార్యములేదు. మీకూ మాకూ బంధుత్వంకలిసివున్నది గనుక మీక్షేమంగోరి ఇంతగా నునవిచేసినాను. సెలవైతే నేను యీసాయంకాలము శిరస్తాదారుగారితో మాట్లాడి అన్నీ చక్కపెట్టుకునివస్తాను.

తహ—తరువాత ఆలోచించి చెపుతానులెండి. ఇప్పుడు భోజనపు వేళ అయింది వెళుతాను.

(అని వెళ్ళుచున్నాఁడు.)

గొట్టాలమ్మసభ.

[మాదిగమల్లిగాడును, గమళ్లగాలిగాడును, పూజారి పూర్ణయ్యయు, కాపుకామయ్యయు, ప్రవేశించుచున్నారు.]

కామ—ఓరేమల్లిగా! వూళ్ళో అమ్మవారిజాడ్యాలు ఇలాగువున్నప్పుడు మనం అమ్మవారిని నడివీధిలో నిలపనక్కరలేదుట్రా!

మల్లి—బాబూ! తప్పకుండా నిలపాలండి. మాకుడప్పులపని లేకపోవడంచేత కల్లునీళ్లకిలేక చచ్చిపోతూవున్నాము. మామాదిగ వాళ్లనందరినీ పోగుచేస్తాను. తప్పకుండా వుత్సవం చేయించండి. యీ మూలంగానైనా మాకు నాలుగుడబ్బుల సొమ్ము దొరుకుతుంది.

గాలి—అవునండి తప్పకుండా చెయ్యవలసిందే. మాదిగవాళ్ళ కుమాత్రిమేకాదు. మాకూ నాలుగుడబ్బులసొమ్ము దొరుకుతుంది. ఇప్పుడు మనవూళ్ళో యెంతమంది కల్లుతాగే వాళ్ళువున్నా యీవుత్సవదినాలలోవలె యెప్పుడూ ఖర్చుకాదు. కావలిస్తే మావాళ్ళనందరినీ పోగుచేసి వుత్సవానికి కావలసినంత సరంజాంచేయిస్తాను. ఇచ్చుకోమంటే తలారెండణాలూ చందాయిచ్చుకుంటాము.

కామ—ఇఖనంతాకుదిరింది. పూర్ణయ్యా! నీవేమంటావు?

పూర్ణ—నేననేదియేమున్నది? పిూచిత్తము. నాలుగుడబ్బుల సొమ్ము దొరికేటప్పుడు నాకూసంతోషమే. ఈయేడు వేటపోతులూ బియ్యమూ చాలా దొరుకుతవి.

కామ—అందుకు సందేహమేమి? వెయివేటపోతులూ పదివేల కోడిపిట్టలూ తెగకపోతే నన్ను యీపేరను పిలువవద్దు. పాపిష్టిదేవుడు మాంసం నిలవవుండకుండా చేసినాడుకాని లేకపోతే యేటికియేడాదీ యీమాంసం మనకందరికీ పుష్కరంగా సరిపోను.

పూర్ణ—కామయ్యగారూ! ఇందులో ఇంకొకటియున్నది. బ్రాహ్మలూ కోమట్లూ నరికించే వేటపోతులు మాత్రమే మనకు దక్కుతవిగాని శూద్రులవి వక్కతలమాత్రం యిచ్చి తక్కిన భాగంవాళ్ళే పట్టుకు వెలుతారు. అదిలేకుండా చేస్తారూ.

కామ—ఇప్పుడు మనం అప్రియత్నం చెయ్యకూడదు. ముందు ఆసంగతి ఆలోచింతాము. బ్రాహ్మలుయిచ్చే మేకపోతులే మనకు నెత్తికీ నేలకు కూడా చాలును. అంతగా చాలకపోతే తరువాత మన గణాచారిగాడిచేత మేకపోతులను ఇంటికి పట్టుకుపోతే రోగాలు మెక్కువచేసి వూరందరినీ చంపుకొనిపోతా ననిపింతాము. అమ్మవారు యిలాగన్నదంటే అందరూ మేకపోతులను మనకు ఇచ్చేపోతారు.

మల్లి—నేను ఇప్పుడే చెప్తూవున్నాను. తెగిన మేకపోతుల తలకాయలన్నీ మామూలిగ వాళ్లవి సుమండీ తరువాత లేదనేరు.

కామ—సరే మామూలు మెలాగో అలాగే జరగవచ్చును. పూర్ణయ్యా! ఇప్పుడే చెప్తూవున్నాను. దొరికే బియ్యంలోనూ దక్షిణలలోనూ సగం మాదీ సగం మీదీ సుమా. తగువులుపెడితే పనికిరాదు.

పూర్ణ—అలాకాదు. కష్టపడేవాళ్ళము మేముగనుక రెండు వంతులు మాకిచ్చి వకవంతు మీరు పుచ్చుకోండి.

కామ—అలావల్లపడదు. మాకు సఖంవంతు యిస్తేనే వుత్సవం జరుగుతుంది లేకపోతే జరగనేజరగదు. నన్ను కలుపుకోకుండా మీరు పాకలువేయిస్తురూ మరునాటికి తగులడతయో లేదో మీరే చూస్తారు.

పూర్ణ—నీాయిష్టంవచ్చినట్టే మీరు పుచ్చుకోండి. బాజావాళ్ళకూ డప్పులవాళ్ళకూ అయ్యేఖర్చు పోగా మిగిలేదాల్లో సుమండీ మీాకు సఖంయివ్వడం. ఆనికె అంతలోనూ సఖం తెమ్మంటారు.

కామ—అలా తెమ్మనడానికి నేనుమాత్రిం న్యాయం యెరగని వాణ్నా? అన్నిఖర్చులూపోగా మిగిలినదానిలోనే చెరిసగము పుచ్చుకుందాము. అవునుగాని నీవు గరగలను యెత్తుకొని వీధులలో తిరిగేటప్పుడు అమ్మవారు యేమిచెప్పినదని చెపుతావు?

పూర్ణ—అదీ మీరే సెలవియ్యవలెను.

కామ—మంచిది ఆలోచించి చెపుతానువుండు. సర్కారువాళ్లి మాటవిని వేపరొట్టలు కట్టకుండా గంధకమూ తారూ పొగలు వెయ్యడంచేత నాకు కోపంవచ్చి ఇలాగు చంపుతూవున్నానని ముఖ్యంగా చెప్పవలెను. తరువాత నాకు జాతరలూ వుత్సవాలూ చెయ్యడం మానివేసినారు ఇప్పుడైనా బుద్ధికలిగి నాకు జాతరలు చేయించకపోతే శవాలను బళ్ళతో తోలేటట్టు చేయిస్తానన్నదని చెప్పు. మరిచిపోకుండా యీరెండున్నూ ముఖ్యంగా చెప్పవలెను. అలాచెప్పకపోతే యింగ్లీషు చదువుకున్నవాళ్ళమాటలు నమ్మి దొడ్లు శుభ్రంచేసుకోవడమూ గోడలకు వెల్లవేసుకోనడమూ నీళ్ళుకాచి వడకట్టి తాగడమూ తారూ గంధకమూ పొగలువెయ్యడమూ ముఖ్యంగా చూసుకుంటారుకాని మనకు బియ్యాలు ఇవ్వడమూ చలిమిడీ నానుపప్పూ నైవేద్యాలు పెట్టడమూ వేటపోతులను యివ్వడమూ ముఖ్యంగా చూడరు.

పూర్ణ—అది సరేకాని యీగంధకపు పొగలవల్లనూ వాటివల్లనూ యేమయినా కార్యంవున్నదీ?

కామ—కార్యంవున్నదీ లేకపోయినదీ అదంతా మనకెందుకు? మనకు నాలుగు డబ్బులుసొమ్ము దొరికేపని మనం చూచుకుందాము. మనకు బలుల యిచ్చేవారి కందరికీ రోగాలు రాకుండానూ వచ్చిన వాళ్ళు చావకుండానూ మానుతూవున్నవా? యేమిచేసినా చచ్చేవాళ్ళు యెలాగూ చస్తారు. బ్రితికేవాళ్ళు యెలాగూ బ్రితుకుతారు. గాలి

లోనూ నీళ్ళలోనూ యేమివున్నది? యీ గోదావరీ యీగాలీ ప్రపంచం పుట్టినప్పటినుంచీ వున్నవిగాని బ్రహ్మదేవుఁడు వీటిని కొత్తగా పుట్టించినాడా యేమిటి?

పూర్ణ—పోనియ్యండి. ఆయుర్దాయంవుంటే యెలాగూ బ్రతుకుతారు. ఆసంగతి మనకెందుకుఁగాని అమ్మవారు మూకట్లో యేమిపడవేసిందని అడుగుతారు. యేమి చెప్పుమన్నారు?

కామ—యేమి చెప్పుమన్నావా? పసుపూ కుంకమూ పడవేసిందనిచెప్పు. ఇఖనాకు తిన్నగా సేవచేయిస్తే మీపసుపూ కుంకమూ చల్లగా వుంచుతానని అమ్మవారి అభిప్రాయం అని అర్థంచేవు విప్పి చెపుతూవుండు.

పూర్ణ—అలాగే చెపుతానుగాని పదిమంది గణాచార్లనూ శివశక్తులనూ పోగుచేస్తారా?

కామ—ఇప్పుడు అంతమందిరారు. యెవళ్ళనయినా డబ్బు యిచ్చి రోజుకూలికి తీసుకునిరావలెను. వాళ్ళయినా మునుపటిలాగు అల్లరి చెయ్యడానికి వల్లకాదు. వాళ్ళ యింటికాడ గంతులువేస్తే పిల్లవాడు జడుసుకున్నాడని కిందటిమాటు వకతురక సాహేబు వక శివశక్తిని చావతన్నినాడు. అప్పటినుంచీ భయంచేత యెవళ్ళూరారు. వక్కతురక సాహేబేకాదు మనవాడుకూడా వక గణాచారి తన్నేమో తిట్టినాడని కోపంచేత తిన్నగా బజారుకు పరుగెత్తి పేకబెత్తం కొనుక్కొని విభూతి పూసుకొని వేపమండలు చేతితోపట్టుకొని తన పగతీరేటట్టుగా పడకొట్టినాడు. మామూలుగా వచ్చే ఆముండలు మాత్రం యిద్దరువస్తారు.

పూర్ణ—వాళ్ళేచాలునులెండి. • వాళ్ళకు కాసిన్ని కల్లునీళ్ళు పోయిస్తే కొంచెం తూలుతూ నడుస్తారు. వళ్లుతెలిసివుంటే యెవరైనా

కొట్టిపోతారేమో అనే భయంచేత వాళ్లయినా ఆకాస్త అల్లరీ చెయ్యరు. ఇప్పుడన్నీ కానికాలాలు వచ్చినవి.

కామ—అవును. ఇప్పుడు కాలం మంచిదికాదు. మనం వెళుదాముదండి. రేపువూళ్లో నలుగురితోనుచెప్పి మీటింగుచేయించి అమ్మవారి వుత్సవం నిమిత్తం చందాలు చేయింతాము. మనవూళ్ళో అధమం అయిదువందలయినా చందాకాక పోతవా?

[అని మాటాడుకొనుచు వెళ్లుచున్నారు]

బహుభార్యాత్వము.

[తిమ్మజగపతి మహారాజులుంగారును, మంత్రి యుగంధరుఁడుగారును, శాలకమహారాజుగారును, ప్రవేశించుచున్నారు.]

యుగం—శాలకమహారాజుగారూ? మీబావగారు బహుభార్యాత్వము గలవారుసుమండీ?

శాల—అందుకు సందేహమేమి! చెవులు వొక్కమాటుగా కోస్తే నొప్పియెత్తుతుందని నిత్యమూ కాస్తకాస్తచొప్పున దగ్గిరవుండి మనవేటకుక్క చెవులు ఆరునెలలు కోయించినారు.

తిమ్మ—మనం ఆలాగుచేసినా, అది చెడఅరిచేదేమండీ? దానియేడుపుచేత నాకు రాత్రికూడా నిద్రపట్టేదేకాదు.

శాల—అది వట్టికృతఘ్నపుకుక్క దేవరవారు చెవులంత మెల్లగా కోయించినందుకు దానికి మీయందెంతవిశ్వాస ముండవలసినది? కుక్కకు విశ్వాసం వుంటుందంటారుగాని దానివద్ద నాకు లేశమూ

కనపడలేదు. మీాదిమిక్కిలి యిల్లూవాకిలీ యెగిరిపోయేటట్టు రాత్రీ పగలూ చెడఅరిచి మిమ్మల్ని చెడఅల్లరి పెట్టింది. అది రాజాస్థానంలో వుండతగ్గదికాదు. అందుచేతనే అది చెవులుపుచ్చి పురుగులుపడి మరీ చచ్చింది.

తిమ్మ—భావగారూ! మీాకులోపలయేమోపనివున్నదికాబోలు నే వక్కసారి విజయం చెయ్యరా?

శాల—నాకు లోపలపనిలేదు. ఇక్కడనే పనివున్నది. మీా మంత్రిగారూ మీారూ చేస్తూవున్న ఆలోచనంతా నాకు తెలిసేవచ్చి నాను. నేనువుంటే మీాకడ్డంయేమిటి? మీాకు నేనుకూడా సహాయం చేస్తాను. మాట్లాడుకోండి.

తిమ్మ—అలాగా? తమరుకూడా మాలోచేరినవారేనా? మీా చెల్లెలిగారి మూలంగా మీాకు యిష్టంవుండదేమో అనుకున్నాము.

శాల—కొత్తచెల్లెళ్ళు వస్తూవుంటే నాకుమాత్రం యెందుకు యిష్టంలేక పోతుంది? వొక్కొక్క చెల్లెలు వచ్చినకొద్దీ అన్నయ్యా అని పిలిచేవారు యెక్కువయి నాకూసంతోషంగానే వుంటుంది.

తిమ్మ—ఇప్పుడువచ్చే చెల్లెలు వకవేళ మీాకంటపడదేమో! అప్పుడు మీాకోరిక విఫలం అవుతుందే.

శాల—ఓహో! మీాభూతదయమాట మరిచిపోయినానే. మా కొత్త చెల్లెలిగారినికూడా ఇల్లంతాతిరిగి అలసిపోకుండానూ, సూర్యుడి ముఖంచూచి యెండలో జడుసుకోకుండానూ, గదిదాటి యివతలకు రాకుండా సుఖపెడుతారుకాబోలును. యీావున్నభార్యలుచాలక మీాకు యిప్పుడు మళ్ళీవివాహంయెందుకో తెలియక అడుగుతాను సెల విస్తారా?

యుగం—మీారలాగుప్రశ్న వేయకూడదు. మహారాజులకు యెంతమందిభార్యలు వుండినా వుండవచ్చును. శ్రీకృష్ణమూర్తివారికి

పదహారువేలు గోపికాస్త్రీలూ యెనమండుగురు పట్టపుదేవులూ వున్న మాట మీరుయెరగరా? సమస్తమూ తెలిసినవారు పామరులవలె మీరూ యెలాగే సెలవిస్తారేమి? మన ఆస్థానంలోని పండితులూ జ్యోతిష్కులూ బ్రాహ్మణులూ అందరూ యేకవాక్యంగా వివాహం కావలసిందనే సెలవిస్తూవున్నారు. బ్రాహ్మణవాక్యం వూరికేపోదు.

శార—మీరూ బ్రాహ్మణులూ చెప్పడానికేమి? బిడ్డలు లేకపోయినా రాజుగారికి వివాహాలమీదనే వివాహాలు అవుతూవుంటే మీకు ఫదివరహాలసొమ్ము దొరుకుతూవుంటుంది. కాబట్టి మంత్రులూ బ్రాహ్మణులూ యెప్పుడూ నిత్యకళ్యాణమూ పచ్చతోరణమూ కోరుతూవుంటారు. అదిలేకపోతే మీకు యేమీలేదు. బ్రాహ్మణవాక్యం అమోఘంగా అవుతుందని నాకూ తెలుసును. తెలిసే మళ్ళీ యీవెర్రిలోపడుతూవున్నాను. మీరుసిద్ధసంకల్పులు మీరు సంకల్పించుకొన్న తరువాత బ్రాహ్మణ వాక్యానికైనా తిరుగుతూవుంటుందిగాని మీ సంకల్పానికి తిరుగువుండదు.

యుగం—ఇప్పుడు మహారాజుగారికి వున్న వారల్లా యిద్దరుమహాదేవులేనా అంతకంటె యెక్కువవున్నారా? వంశంనిలవడానికి వారిలో వక్కరికైనా సంతానం లేదుకదా? జాతకంచూచిన జ్యోతిష్కులందరూ యీయేడు రాజుగారికి తప్పకుండా కళ్యాణయోగం వున్నదని సెలవిస్తూవున్నారు. దైవసంకల్పం తప్పిపోదు.

శాల—జాతకాలూ గ్రహాలూ జ్యోతిష్కుల చేతులోవున్నవి జ్యోతిష్కులు మీచేతిలోవున్నారు. ఒక్కకళ్యాణంకాదు. చేసుకునేవాడు వెర్రివాడయితే యెన్నికళ్యాణాలైనా అవుతవి. భావగారి వరుసగనుక నేనుపరియాచకాని కంటూవున్నాను. సుమండీ. ఈసంతానం లేనిలోపము మహారాజులంగారిదో మహారాణులంగారిదో యెవరు

నిర్ణయించినారు? వకవేళ మహారాజులంగారిదైనా ఫర్వాలేదు. వచ్చే ఆవిడ పతివ్రతా శిరోమణిఅయితే, ఆమె పతివ్రతా మహాత్యంవల్లనైనా సంతానం కలుగవచ్చును.

తిమ్మ—భావగారూ! హాస్యంపేరుపెట్టి నన్ను అంతమాట అనడం రాచకులంలో మీకు భావ్యమేనా?

శాల—అయ్యయ్యో! పెద్దల్ని మిమ్మలిని అలా అనకూడదు. మీఔదార్యం యెరగక అన్నాను. క్షమించండి. మీరు విన్నారో లేదో కాని ఆడమళయాళం అని యెక్కడనో వున్నదట! అక్కడంతా ఆడవాళ్ళ అధికారం. ఆడవాళ్ళువుద్యోగాలు చేస్తూవుంటే మగవాళ్ళు యింట్లో వంటచేసిపెడుతూవుంటారట. అక్కడ మొగవాళ్లకు యెక్కడ లేని ఘోషా వున్నదట! ఆదేశంలో మహారాణీకి సంతానంలేకపోతే ఖయిదీలలాగు కొట్టువక్కంటికి వొక్కొక్కడు వుండేలాగున యేటా యేటా వొక్కొక్క మహారాజును పెండ్లాడి మహాఘోషాలో వుంచుతుందట! ఆడమళయాళం అంటే దక్షిణాన్ని మనవాళ్ళుచూచే యీ మళయాళం కాదుసుండీ.

తిమ్మ—ఆసి దానిసిగకొయ్యనూ! ఆడముండ మహారాజునే అంతబాధ పెడుతుండండీ? అక్కడబిడ్డలు ఆడవాళ్ళకేపుడుతారా? మగవాళ్ళకుపుడుతారా?

శాల—ఆడవాళ్ళకే పుడుతారటగాని పెంచడమూ పాలు పోయడమూ అంతా మగవాళ్ళు చెయ్యవలెను. అంతఃపురాలలో రాణీగారి భర్తలయిన మహారాజుల నందరినీ తలావక కొట్లోనూపెట్టి తాళంవేసి యివతలకురాకుండా గుమ్మాలవద్ద మగనపుంసకులను కావలి వుంచుతారు. వీధిలోవెళ్ళే ఆడవాళ్ళు కనపడిపోతారని యీమహారాజులు వుండే చీకటిగదులకు కిటికీలుకూడా పెట్టించరు. ఆమహా

రాజులను కలలోనూ మేడలమీదికి యెక్కనియ్యరు. ఈప్రకారంగా వొక్కొక్క మహారాణి భర్తలని పేరుచెప్పి నాలుగేసివందలనూ అయిదేసివందలనూ చక్కని మగవాళ్ళను ఖయిదులో వుంచుతుంది. ఈ ఘోషాచూచి మీరు ఆశ్చర్యపడుతూవున్నారుగాని మనదేశంలో ఆడవాళ్ళను మనం యీలాగు ఘోషాలోవుంచడంలేదూ? ఇక్కడ మీరాణీలకు సంభవించిన శిక్షే అక్కడరాజులకు సంభవించినది. ఇందులో హాశ్చర్యం యేమివున్నది? అధికారబలమూ మరివకటా? అధికారంవుంటే యెవరుమానుతారు? భావగారూ! మీకువున్న అధికారం రాణీగార్లకుండి మీరు వాళ్ళకు దాసులుకండి. రేపీపాటికి సంతానం లేదనే హేతువుచేత వీరివంటి మంత్రిగార్ల ఆలోచనప్రకారం మీలాగే వొక్కొక్కళ్ళు యెనమండుగురేసి భర్తలను కట్టుకోడానికి ప్రయత్నం చేస్తారోలేదో చూతాము.

తిమ్మ—మంత్రిగారూ! ఇదివరదాకా యేమో అనుకున్నాను. భావగారునన్నే ఆక్షేపణచేస్తూవున్నారు. నాకు ఇఖ పెళ్ళీవద్దు యేమీ వద్దు. మారాజకులంలోవుండే పౌరుషమున్నూ అభిమానమున్నూ వీరు ఆలోచించకుండా మాటాడుతూవున్నారు.

శాల—అయ్యో! పౌరుషంవచ్చి రాజుగారు పెళ్ళిమానివేసినారు. యేమిబుద్ధి? శిక్షార్హురాలైన వక్కరాచకూతురికి పెళ్ళిలేకపోవడంమూలంగా కారాగృహవాసశిక్ష తప్పిపోయింది. అయ్యో జ్యోతిష్కులారా! గ్రహాలలారా! రాజుగారి పౌరుషంమూలంగా మీ శాస్త్రాలూ మీగతులుకూడా తప్పిపోతూవున్నవిగదా?

తిమ్మ—మాకు రోషంవస్తూవున్నది. ఫిరంగీకత్తి తీసుకుని రావయ్యా! మాపౌరుషం కనపరుస్తాను.

మంత్రి—చిత్తము. (అని లేచుచున్నాఁడు.)

శాల—నన్ను పొడుస్తారేమో! నేను పారిపోతాను. (అని పారి పోవుచున్నాఁడు.)

తిమ్మ—మంత్రిగారూ! మీ కాకత్తి కనపడదేమో! కనపడితే వాక్కపోటుతో భావగారి ప్రాణాలు పుచ్చుకొని మేము పొడుచు కుందుము సుమా?

మంత్రి—యేలినవారి సెలవైతే మరివకకత్తి తీసుకునివస్తాను.

తిమ్మ—సామాన్యపుకత్తితో పొడుచుకోవడం పౌరుషంకాదు. పొడుచుకుంటే వజ్రాలుచెక్కిన మనకత్తితోనే పొడుచుకోవలెను. అది యెక్కడపెట్టినానో మరిచిపోయినానుగదా? అది యెంతవెతికినా కన పడదు.

మంత్రి—అవును కనపడదండి.

తిమ్మ—అలాగయితే మాపౌరుషం లోకానికి వెల్లడిచెయ్య డానికి అవకాశం తప్పిపోయింది.

మంత్రి—అవును తప్పిపోయిందండి.

తిమ్మ—ఇటువంటి అవకాశం మళ్ళీ యెప్పుడూరాదు.

మంత్రి—అవును రాదండి.

తిమ్మ—మాకు యిప్పుడు ఆలోచనయేమీ తోచకుండా వున్నది.

మంత్రి—అవును నాకూతోచకుండావున్నదండి.

తిమ్మ—వంటిమీద పక్కపోటు పడకుండా మనశూరత్వమూ సాహసమూ లోకానికి వెల్లడి కావలెను.

మంత్రి—అవును వెల్లడికావలెనండి.

తిమ్మ—అలాగయితే యిప్పుడు మీరు తిన్నగా మాభావగారి దగ్గిరకు పరుగెత్తుకుని వెళ్లి మీరు బతిమాలుకుంటేనేతప్ప రాజుగారు పొడుచుకుంటారని చెప్పినతక్షణం తీసుకుని రావలెను.

మంత్రి—తప్పకుండా తీసుకునివస్తానండి.

తిమ్మ—మీరు అభయహస్తం యిస్తే లోపలినుంచి కత్తితీసుకునివచ్చి పొడుచుకోవడానికి సిద్ధంగా వున్నట్టుంటాను.

మంత్రి—మీరలావుండవచ్చును.

తిమ్మ—కత్తి యీ గదిలోనేవుంది. మీరు భావగారిని తప్పకుండా తీసుకుని వస్తారుగదా?

మంత్రి—తప్పకుండా తీసుకునివస్తాను.

తిమ్మ—ముఖ్యంగా?

మంత్రి—ముఖ్యంగా తీసుకునవస్తాను.

తిమ్మ—అవశ్యంగా?

మంత్రి—అవశ్యంగా.

తిమ్మ—అలాగయితే భావగారు చేయిపట్టుకు నేలోగా గుండెలమీదనక్క పోటు పొడుచుకుంటాను. పోటుతగలకుండా వుండడానికి కనపడకుండా అంగీలో ఇనపరేకు అమర్చుకుంటూ మాపనిమీద మేము వుంటాము. మీరు మీపనిమీద పొండి.

మంత్రి—చిత్తము.

(అని యిద్దఱును చెటీయొక త్రోవను పోవుచున్నారు.)

హిందూ మత సభ.

[నంబి నరసింహాచార్యులుగారును, ఆరాధ్యుల అయ్యవార్లంగారును, పుష్పాల పాపిరెడ్డిగారును, సోమయాజుల సూరయ్యశాస్త్రిగారును, ధరణిప్రగడ ధర్మరాజుగారును, విఠలవిశ్వనాధశాస్త్రిగారును, ఇతరసభికులును ప్రవేశించుచున్నారు.]

నర—మనకందరికీ హిందూమతమందు అభిమానం వుండవలెను. ఇవాళ వేదశాస్త్రాలకు విరోధంగా ధర్మరాజుగారు యేదో నాస్తికవుపన్యాసం చేస్తారట. మనం ఆయనను యెలాగైనా అవమానపర్చవలెను.

అయ్య—నరసింహాచార్లుగారు చెప్పింది బాగావున్నది. మతాభిమానం వున్న వాళ్ళందరూ ఆయనను చప్పట్లుగొట్టి పంపివెయ్యవలెను.

పాపి—అయ్యవార్లంగారి సెలవుప్రకారం మనపూర్వీకుల మతం కాపాడడానికి నేను యెంతపనిఅయినా చేస్తాను.

సూర—ధర్మశాస్త్రప్రమాణాలు చూపి నేను యీరోజున ద్విగిజయంచేసి భూమిమీద మళ్ళీ హిందూమతం నిలువపెడుతాను.

ధర్మ—సూరయ్యశాస్త్రిగారూ! నన్ను యీరోజున మత విషయం కొంచెం వుపన్యసించవలసిందని మనవారు కోరినారు. తమరు దయచేసి కొంచెం మాట్లాడడంచాలించి నామనవి కొంచెమువింటారా?

సూర—కానియ్యండి.

ధర్మ—ఓసభికులారా! ఈలోకములో సత్యముతో సరియైన ధర్మమింకొకటి లేదు. సత్యమునకంటె శ్రేష్ఠమయినదేదియు లేదు. అసత్యమునకంటె తీవ్రతరమయినదింకొకటిలేదు. అహింస, సత్యము,

దొంగిలింపకుండుట, శౌచము, ఇంద్రియనిగ్రహము, ఇవి సర్వవర్ణముల వారును అనుష్ఠింపఁదగిన ధర్మములు. ఇతఁడు బంధుఁడు, ఇతఁడు కాఁడు, అను గణనక్షుద్రమనస్కుల కుండునుగాని యీశ్వరభక్తిగల యుదారచరితులకు లోకమంతయు కుటుంబమే. కాయక్లేశముచేతఁ గాని తీర్థసేవవలనఁగాని పుణ్యపదముకలుగదు. అది మనోజయము వలనఁ గలుగును.

పాపి—మాకీనాస్తికబోధలు పనికిరావు. మాకు మాహిందూ మతమే కావలెను. మాకు వేదశాస్త్రాలు ప్రమాణాలు.

అయ్య—మహాబ్రాహ్మలం మేమంతావుండగా శూద్రవాడవు నీవు మాట్లాడుతావేమి?

పాపి—నేను మీహిందూమతం నిలువబెట్టడానికే మాట్లాడు తూవున్నాను.

అయ్య—అదుగో మళ్ళీమాట్లాడుతావు? బ్రాహ్మలువుండఁగా సభలో శూద్రివాడు నోరెత్తడం బ్రాహ్మణులకు అవమానం. నేను నీశ్రేయస్సుకోసమే చెపుతూ వున్నాను. దానివల్ల నీకే పాపంవస్తుంది.

పాపి—శూద్రివాడు శూగ్రివాడు అంటూవున్నారు. మాటలు జాగ్రత్తగా రానియ్యండి.

అయ్య—శూద్రవాడనక నిన్ను యేమండిఅని మన్నించవలెనా నీవు బ్రాహ్మలలో వచ్చికూర్చోవడానికే తగవు. మాట్లాడక దూరం గాపో, ఏదీ శాస్త్రుర్లగారూ ధర్మశాస్త్రప్రవచనం చదవండి.

సూర—మనుస్మృతి యెనిమిదో అధ్యాయములో—

శ్లో॥ సహాసన మభిప్రేప్సు రుత్కృష్ట స్యాపకృష్టజః
కట్యాంకృతాంకో నిర్వాస్యః స్ఫిచంవాస్యావకర్తయేత్॥ ౨౮౧

"తక్కువ కులంవాడు అగ్రకులంవారితో కూడా కూర్చోవ డానికి కోరితే వాణ్ని తుంటిమీదవాతవేసి పంపిఅయినా వెయ్యవలెను లేదా పిఱ్ఱలుకోసిఅయినా వెయ్యవలెను" అని వున్నది.

పాపి—అందులో శూద్రుడన్నమాట లేదు.

సూర—ఓరిపరమనాస్తికుడా! ధర్మశాస్త్రాలకుకూడా వంకలు పెడుచూవున్నావురా? వ్యాఖ్యానంలో కుల్లూకభట్టాచార్యులు "బ్రాహ్మణేన సహాసనోపవిష్టః శూద్రః కట్యాం తప్తలోహకృత చిహ్నోన వదేశో నిర్వాసనీయః స్ఫిచం వాస్య యథాస్రియతే తథా ఛేదయేత్' అని వ్రాసినమాట నీవెరుగవు.

పాపి—అది వేదంచదువుకొన్న బ్రాహ్మణులవిషయం.

సూర—బ్రాహ్మణులు వేదం చదువుకోనూ అక్కరలేదు; కర్మలు చెయ్యనూఅక్కరలేదు. వారు జన్మచేతనే మహాపవిత్రులు. నీకు బ్రాహ్మణప్రభావం తెలియదు చెపుచానువిను. శాతాతప ధర్మశాస్త్రం షష్ఠాధ్యాయంలో—

శ్లో॥ జన్మనైవమహాభాగో బ్రాహ్మణో నామజాయతే।
మాతాసా సర్వభూతానాం వర్ణశ్రేష్ఠః పితా గురుః॥ ౬

బ్రాహ్మణుడను పేరుచే పుట్టినవాడు జన్మచేతనే మహాభాగుడు అవర్ణశ్రేష్ఠుడు సమస్తభూతములకున్ను తల్లి తండ్రి గురువు.

శ్లో॥ దేవతాదివ్యభూతేషు క్వచిత్కా ప్రతిష్ఠతా
బ్రాహ్మణా దేవతాస్సర్వాః తస్మాత్సంపూజయేత్సదా॥ ౧౦

ఒక్కొక దేవత వొక్కొక్క దివ్యస్థలమునందు ప్రతిష్ఠచేయబడి వున్నది. అన్ని దేవతలున్ను బ్రాహ్మణులే కాబట్టి వారిని సదా పూజింపవలెను." అని చెప్పివున్నది. భూదేవతల ప్రభావం నీకు యిప్పుడయినా తెలిసిందా? బ్రాహ్మణులకోపం విష్ణుదేవునిచక్రం కంటెనూ

తీవ్రమయినది. వారికి కోపం తెప్పించకు పూరుకో. అందుకు నేను కావలిస్తే ప్రమాణవచనం చదువుచానువిను. శంఖలిఖిత ధర్మశాస్త్రములో—

శ్లో॥ మన్యుప్రహరణావిప్రా శ్చక్రప్రహరణోహరిః
చక్రాత్తీవ్రతరోమన్యు స్తస్మాద్విప్రా న్నకోపయేత్ ॥ —అని

బ్రాహ్మణులు కోపమాయుధంగాగలవారు, విష్ణు చక్రాయుధుడు. బ్రాహ్మణకోపము చక్రముకంటెనూ తీక్ష్ణ తరమయినది గనుక బ్రాహ్మణులను కోపింప చేయకూడదు."

పాపి—(తనలో) శాస్త్రప్రమాణం వప్పుకోవడంచేత నేను యిక నోరెత్తడానికి వల్లకాదు.

నర—ఈశాస్తుర్లగారు యీరోజుసభలో బ్రాహ్మణ్యాం పోకుండానిలువబెట్టినారు.

అయ్య—శాస్త్రుర్లుగారు శాస్త్రవచనాలు కురిపించి శూద్రవాణ్ని నోరెత్తకుండా తలవంచుకునేటట్టు చేసినారు. ఇకవాడికి స్వధర్మంచెప్పి బ్రాహ్మణవిశ్వాసం కలిగే టట్టుచేస్తే లోకానికి మహోపకారంగా వుంటుంది.

సూగ—అదీచేస్తాను చూడండి. ఓ రెడ్డీ! నీశ్రేయస్సుకోరి చెపుచూవున్నాను. బ్రాహ్మణసేవ చేసుకోవడం మీకులధర్మం. ఆపని మీకు బ్రహ్మదేవుడు విధించినాడు. మీకు బ్రాహ్మణసేవ చేసుకుంచూ, వారియెంగిలితించూ, వారుయిచ్చిన చిరుగుబట్టలు కట్టుకుంచూ బ్రతికితే మీకు యెంతో పుణ్యము. నీవు శాస్త్రవిశ్వాసం గలవాడవు గనుక చెపుచూవున్నాను. హిందూమతం యిప్పుడు నీకు పూర్ణంగా బోధపడిందా? కావలిస్తే ప్రమాణవచనాలుకూడా వుదాహరిస్తాను. మనుస్మృతి అష్టమాధ్యాయములో—

శ్లో॥ శూద్రంతు కారయేద్దాస్యం క్రీత మక్రీత మేవవా
దాస్యాయైవహిసృష్టోసౌ బ్రాహ్మణస్య స్వయంభువా॥ ౪౩౧

కొనఁబడినవాఁడయినా కాకపోయినా శూద్రుడుదాస్యముచేయవలెను. అతఁడు బ్రాహ్మణుని దాస్యమునిమిత్తమే బ్రహ్మదేవుడిచేత సృజింపఁ బడినాడు. దశమాధ్యాయములో—

శ్లో॥ ఉచ్ఛిష్టమన్నం దాతవ్యం జీర్ణానివసనానిచ
పులాకాశ్చైవధాన్యానాం జీర్ణాశ్చైవ పరిచ్ఛదాః॥ ౧౨౫

(శూద్రునకు) ఎంగిలియన్నమును, చినిఁగినబట్టలును, పొల్లు ధాన్యమును, జీర్ణములయిన దుప్పటులను, ఇయ్యవలెను.

పాపి—(తనలో) ఇప్పుడు నాకు స్వమతం కొంతబోధపడినది. అయినాకానీ మొదట అన్నానుగనుక మతాభిమానం వున్నట్టునేను యింకా సంస్కారం కావలెననే వారితో పోట్లాడుతాను.

ధర్మ—శాస్త్రుల్లగారూ! మీమాటలుకొంచెం చాలించి వక్క నిముషం నా వుపన్యాసం సాగనిస్తారా?

అయ్య—మీనాస్తికవాదం మేమువినము.

నర—మీబౌద్ధమతం మాకక్కరలేదు.

పాపి—లేవిడీ! మాకు హిందూమతం తప్ప మరియేమీ అక్కర లేదు.

నర—ఈపాపిరెడ్డికి యిప్పుడు బ్రాహ్మలయందు భక్తివిశ్వాసాలు కుదిరినవి. ఇతను మాశిష్యుఁడు. ఇదంతా రామానుజులవారి అనుగ్రహం. శ్రీమతే రామానుజాయనమః. బ్రాహ్మణులలో వైష్ణవులు మూడులోకాలినీ క్షణంలో పవిత్రం చెయ్యగలరు.

శ్లో॥ యేకంఠలగ్న తులసీ నళినాక్షమాలాః
యేబాహుమూల పరిచిహ్నిత శంఖచక్రాః

యేవా లలాటఫలకే లసదూర్ధ్వపుండ్రాః
తేవైష్ణవా భువనమాశు పవిత్రయంతి॥

ఎవ్వరు కంఠమునందు తులసితావళములను తామరపూసల తావళములను ధరింతురో, యెవరు బాహుమూలములయందు శంఖచక్రాంకములను చేసికొందురో, యెవరు లలాటములయందు పట్టెనామములను పెట్టుకొందురో, ఆవైష్ణవులు లోకమును నిమిషములో పవిత్రము చేయుదురు.

అయ్య—చాలుచాలించు. ఇది కేవల తామసవచనము. కలలోనూ విష్ణునామము స్మరించకూడదు. విష్ణుదర్శనము చేయగూడదు.

శ్లో॥ విష్ణుదర్శనమాత్రేణ శివద్రోహః ప్రజాయతే
శివద్రోహాన్న సందేహో నరకంయాతి దారుణమ్
తస్మాచ్ఛ విష్ణునామాపి నవక్తవ్యం కదాచన॥

విష్ణుదర్శనమాత్రముననే శివద్రోహము కలుగుచున్నది. శివద్రోహమువలన దారుణమయిన నరకమును పొందుచున్నాడు; కాబట్టి విష్ణునామము నొకప్పుడును చెప్పగూడదు. తులసికంటె బిల్వపత్రము శ్రేష్ఠమయినది.

శ్లో॥ సర్వకామప్రదంబిల్వం దారిద్రస్య ప్రణోధనం
బిల్వపత్రాత్పరంనాస్తి యేనతుష్యతిశంకరః॥

మారేడు సమస్తాభీష్టములనిచ్చును; దారిద్ర్యమును పోగొట్టును. దేనిచేత శంకరుడు తుష్టి నొందుచున్నాడో అటువంటి మారేడుపత్రికంటే శ్రేష్ఠమయిన దేదియులేదు. కాబట్టి బ్రాహ్మణులలో శైవులే పరమశ్రేష్ఠులు.

సూర—మీరిద్దఱును శ్రేష్ఠులుకారు. మిమ్ముచూచిన బట్టలతో స్నానముచేయవలెను. 'లింగిణం చక్రిణందృష్ట్వా సచేల స్నాన

మాచరేత్' అని వుండడంచేత లింగం కట్టుకొన్నవాణ్ని చూచినా చక్రాంకితం అయినవాణ్ణి చూచినా సచేలస్నానం చెయ్యవలెను. స్మార్తులు సర్వశ్రేష్ఠులు. బ్రాహ్మణులంటే స్మార్తులేకాని యితరులుకారు.

నర—(తనలో) ఇతణ్ని వదిలిపెడితే శ్లోకాలు మహాచదువుతాడు. ఇతనితో మనం సభలోవాదం పెట్టుకోరాదు. [బిగ్గరగా] శాస్త్రుర్లుగారూ! మనంవచ్చినపని మర్చిపోయి వేరే వాదంలోకి దిగినాము. హిందూమతం పునరుద్ధారణం చెయ్యడానికి మనమందరమూ యిక్కడికి వచ్చినాము. మనం ముందుగా ఆపనిచెయ్యవలెను. మీరు యిప్పుడు చదివిన ధర్మశాస్త్రాలు యేవేదంలోవో చెప్పి ప్రతివాదుల నోరడచండి.

సూర—అవివేదంలోవికావు. ధర్మశాస్త్రాలనగా స్మృతులు.

నర—అవునవును. నాకు తెలిసింది. ధర్మశాస్త్రాలు శ్రీమద్భాగవతంలో భగవద్గీతలలో శ్రీకృష్ణులవారు ప్రహ్లాదుడికి సెలవిచ్చిన పాశురాలు.

అయ్య—కావుకావు. భాగవతంలోవుంటే అవి ప్రమాణం యెట్లాఅవుతవి? ధర్మశాస్త్రాలన్నీ బసవపురాణంలో విభూతి మహత్వఘట్టములో పార్వతీ పరమేశ్వరులు ప్రమథగణాలకు సెలవిచ్చినారు.

సూర—శాస్త్రప్రశంస చాలును వూరుకోండి. కలిమహిమచేతనూ మాలచదువుచేతనూ యిప్పుడు యిటువంటి కిరస్తానీమతాలూ కిరస్తానీబోధలూ ప్రబలుచూవున్నవి. ఈమాలబళ్ళల్లోకి వెళ్ళేవాళ్ళనందరినీ వెలివేసి వాళ్ళకు పెద్దపెద్ద ప్రాయశ్చిత్తాలు పెట్టవలెను. దిక్కుమాలిన యింగ్లీషుమాలముగా యిటువంటి నాస్తిక వుపన్యాసాలన్నీ వస్తూవున్నవి. వకళ్ళకీ శాస్త్రవిశ్వాసంలేదు.

విశ్వ—మీకుమాత్రం శాస్త్రవిశ్వాసం మహావున్నది. మీరెంత శాస్త్రప్రకారం నడుచుకుంటూవున్నారో మేమూ అదే

ప్రకారం నడుచుకుంటూవున్నాము. మాకు ప్రాయశ్చిత్తాలు కావలిస్తే మీకూ కావలెను.

నర—ఈనాస్తికు డెవరయ్యా?

సూర—ఇతను యింగ్లీషుబళ్ళో సంస్కృతం చదువుకున్నాడష. పుస్తకాలుచూచి యీయనకూడా రెండు ధర్మశాస్త్రపుముక్కలు నేర్చుకున్నాడు. ఈయనకు నేనే తగినవాణ్ని.. ఇలారా? విశ్వనాథ శాస్త్రీ! మాకు యెందుకు ప్రాయశ్చిత్తం కావలెనో చెప్పు.

విశ్వ—మీకెందుకు ప్రాయశ్చిత్తం కావలెనా? మొన్న మీ బంధువులయింట్లో వకావిడె సాహేబునుతీసుకొని లేచిపోయి కడుపుతూ వుండి మళ్ళీవస్తే మీరంతా డబ్బుపుచ్చుకొని ఆవిడెను మళ్ళీకులంలో యెందుకు కలుపుకున్నారు?

సూర—అదా? దానిపూర్వోత్తరం నీకు తెలియదు. దానికి వేరే ధర్మశాస్త్రం వున్నది. ధర్మశాస్త్రంలేనిదీ మేము యేపనీ చేయించము. దేవలస్మృతిలో—

శ్లో॥ గృహీతాస్త్రీ బలాదేవ మ్లేచ్ఛైర్గుర్వీ కృతాయది।
గుర్వ్యా ౘ నశుద్ధిమిచ్ఛంతి త్రిరాత్రేణవిశుద్ధ్యతి॥

బలవంతముగా మ్లేచ్ఛులచేత తీసికొనిపోబడి స్త్రీ గర్భవతి అయిన పక్షమున, అటువంటి స్త్రీలు శుద్ధినికోరరు. ఆ స్త్రీ మూడు రాత్రులలో శుద్ధురా లగుచున్నది అని చెప్పబడివున్నది. ఆస్త్రీని తురకసాహేబు యెన్నిసారులు యింటిచుట్టూ తిరిగి యెంతబలవంతపెట్టి వకరాత్రి దొంగతనంగా తీసుకువెళ్ళినాడో ఆసంగతి నీకేమయినా తెలుసునా? ధర్మశాస్త్రాన్నిబట్టి మూడురాత్రులువుంచి మరీ మేము ప్రాయశ్చిత్తం లేకుండా కలుపుకున్నాము. ధర్మశాస్త్రరహస్యాలు తెలియకుండా ఇటువంటి తెలిసీ తెలియని ప్రశ్నలు యెప్పుడూ వెయ్యకు.

శ్లో॥ సువర్ణదానం గోదానం భూమిదానం గవాదికమ్
విప్రేభ్యస్సంప్రియచ్ఛేత ప్రాయశ్చిత్తి విశుధ్యతి॥ ౬౦

అనడంచేత బ్రాహ్మడికి దానాదులు చెయ్యకుండా ప్రాయశ్చిత్తము చేయించుకొన్న వాడికి శుద్ధిలేదుగనుక మేము డబ్బుపుచ్చుకొన్నాము.

విశ్వ—(తనలో) ఇటువంటివాళ్ళకు ధర్మశాస్త్రములలోయేమైనా అపకతవకప్రశ్నలు వెయ్యవలెను. అప్పుడు మనం అడిగేప్రశ్నలకూ వీళ్ళు చెప్పే వుత్తరాలికీ సరిపోతుంది. (బిగ్గరగా) ఈరోజున మేమందరమూ చూస్తూవుండగా మీరు బర్రెంకిపుడకతో ముఖం కడుకుకొన్నారుకదా? హారీతస్మృతిలో—

శ్లో॥ కరంజం ఖాదిరంవాపి కదంబం కురువం తథా।
సప్తపర్ణి ప్రశ్రిపర్ణి జంబు నింబ తద్రైవచ।
అపామార్గంచ బిల్వంచ అర్కంం చౌదుంబరం తథా।
ఏతే ప్రశస్తా కథితాః దంతధావనకర్మణి॥

అని దంతధావనమునకు కానుగ, కదిర, కడిమి, గోరింట, అరటి, నెల్లి, నేరేడు, వేప, ఉత్తరేణి, మారేడు, జిల్లేడు, అత్తి, పుల్లలు ప్రశస్తములని చెపుతూవుండగా ధర్మశాస్త్రంమీరి బర్రెంకిపుడకతో యెందుకు పళ్ళుతోముకున్నారు?

సూర—(తనలో) వీళ్లడిగేప్రశ్నకల్లా చేసిందిలేదని అబద్ధాలాడితే సరిపోతుంది. నిజంచెప్పి వీళ్ళువేసే ప్రశ్నలకు నిలువలేము. (బిగ్గరగా) పయి ధర్మశాస్త్రంలో పయిపుడకలు ప్రశస్తములని చెప్పబడినవేకాని మరియేవీకూడవని చెప్పకపోవడంచేత బర్రెంకపుడకతో తోముకున్నాను.

విశ్వ—అలాగైతే ఈవేళ నవమితిథిగదా ధర్మశాస్త్రంలో—

శ్లో॥ ప్రతిపత్పర్వషష్ఠీషు నవమ్యాంచైవసత్తమాః।
దంతానాం కాష్ఠసంయోగా ద్దహంత్యాసప్తమంకులమ్॥

అని పాడ్యమినాడు, షష్ఠినాడు, నవమినాడు, పుడకతో దంతధావనము చేసినట్టయితే ఏడవతరమువరకును కులమును దహించునని చెప్పబడి వుండగా ఇంత పాపకార్యం యెందుకుచేసినారో చెప్పండి.

సూర—(తనలో) పుస్తకాలు అచ్చుపడడంచేత వీళ్ళతో అసాధ్యంగావున్నది. ఇదివరకు ఒప్పుకున్నానుగనుక యిప్పుడు లేదనడానికి వల్లకాదు. ఇంకోమోస్తరు అబద్ధం ఆడుచాను. (బిగ్గరగా) ఆదోషం పోవడానికి నేను పంచగవ్యం పుచ్చుకొని ప్రాయశ్చిత్తం చేయించుకొన్నాను.

విశ్వ—యెవరియింటికీ వెళ్ళకుండా మీకుయీవేళ పంచగవ్యం యెట్లాదొరికింది?

సూర—మాయింట్లో తెల్లఆవును నీవు యెప్పుడూ చూడలేదా యేమిషి? అదినెల్లాళ్ళకిందనే వట్టిపోయినా పంచగవ్యానికి కావలసినవిమాత్రం యిస్తూవున్నది.

విశ్వ—అలాగయితే మీ ప్రాయశ్చిత్తం అంతా వృథా అయిపోయింది.

శ్లో॥ గోమూత్రం తామ్రవర్ణాయాం శ్వేతాయాంచైవ గోమయం
పయఃకాంచనవర్ణాయాం నీలికాయాశ్చగోర్దధి
ఘృతంవై కృష్ణవర్ణాయాః విభక్తిర్వర్ణ గోచరా
ఉదకంసర్వవర్ణంతు కస్యవర్ణస్య గృహ్యతే॥ ౫౧

అని దేవలస్మృతిలో యెఱ్ఱావుమూత్రమును, తెల్లావుగోమయమును, పచ్చఆవుపాలును, నీలిఆవుపెరుగును, నల్లఆవునెయ్యియు, పంచగవ్యానికి విధించివుండగా అన్నీ వక్క తెల్లఆవువాటితోనే చేస్తే మీకు ప్రాయశ్చిత్తసిద్ధి యేలాగు అయింది?

సూర—(తనలో) దీనికి యేమిప్రుత్తరం చెప్పను? అదుగో యెవరో ముసలామె బక్కచిక్కి యేడుస్తూ కుంటుకుంటూ వస్తూవున్నది. ఈమెను పెట్టి దీనికిజవాబుచెప్ప కుండా తప్పించుకుంటాను. (బిగ్గరగా) ఈనాస్తిక వాదాలమూలంగా దయాధర్మమూ అన్నీ చెడిపోతూవున్నవి. కాస్సేపుపూరుకో పాపంయేదో ఆపత్తుపొంది యేడుస్తూవున్న యీావిడసంగతి విచారించి ఆపన్నివారణం చెయ్యవలెను. అమ్మా! నీవుయెవరు?

[పయివేషముతో జీర్ణహిందూసతకాంత ప్రవేశించుచున్నది]

హిందూ—నాయనా! నేను మీతల్లిని మీారందరూచేరి నా బిడ్డలమనిచెప్పి బూటకాలతో మీాపొట్టపోసుకుంటూ నాసంగతి చూడక నన్ను మాడ్చివేసి, సత్యశమాదులైన నాఅవయవాలనన్నిటినీ విరిచివేసి, మీాలోమీాశుష్కకలహాలతో నన్ను చంపివేస్తూవున్నారు. మీా అనాదరణవల్లనూ దుర్నయంవల్లనూ శిథిలమయిన నా అవయవములను బాగుచేసి నన్ను తిన్నగా నడిపించవలెనని యీాధర్మరాజువంటివా రెవరైనా కాస్త ప్రయత్నంచేస్తే పనిసాగకుండా అడ్డంవచ్చి శాస్త్రిలని మీారు ద్వేషంచేతనూ స్వప్రయోజనపరత్వముచేతనూ కల్పించిన శ్లోకాలనేవిషం పూసినశాస్త్రిలతో నాకుమరింత వేదన కలుగచేస్తూవున్నారు ఈసంగతి యెదుటబడిమీాతో మొఱ్ఱపెట్టుకుంటే యేమయినా కార్యం వుంటుందేమో అనే అడియాశచేత మీారుమీాలోపలనుంచి గెంటివేసినా పుత్రవాత్సల్యం విడువలేక మీాకోసం యింతదూరంకుంటుకుంటూ నడిచివచ్చినాను. ఇందాకా ఘోరు నాస్తికవాక్యాలని యెగతాళిచేసిన యీాధర్మరాజు వాక్యాలన్నీ నానిజమయిన అంగములు. మీారుచదివిన వన్నీ నాఅవయవములు పెరుగకుండా. మీారడ్డుపెట్టిన కొయ్యకాళ్ళూ కొయ్యచేతులూ కాని నానిజమయిన అవయవాలుకావు.

ఈలోకములో సత్యముతో సరియైనధర్మమింకొకటి లేదని యతడు చెప్పినది.

శ్లో॥ నాస్తి సత్యసమో ధర్మో నసత్యాద్విద్యతేపరమ్
నహితీవ్రతరంకించి దనృతాదిహవిద్యతే.

అనుభారతాదిపర్వములోని వ్యాసవచనము. అహింస, సత్యమిత్యాది వాక్యము.

శ్లో॥ అహింసా సత్య మస్తేయం శౌచ మింద్రియనిగ్రహః
ఏతత్సామాజికంధర్మం చాతుర్వర్ణ్యేబ్రవీన్మనిః॥

మనుస్మృతిలో దశమాధ్యాయమునందుఁ జెప్పఁబడినది. ఇతఁడుబంధుఁడు మొదలుగాఁ గలవాక్యము.

శ్లో॥ అయంబంధు రయన్నేతి గణనా క్షుద్రచేతసామ్।
ఉదారచరితానాంతు వసుధైవ కుటుంబకమ్॥

యోగవాసిష్ఠములోనిది. కాయక్లేశమాదిగాఁగలవాక్యము

శ్లో॥ నకాయక్లేశవైధుర్యం నతీర్థాయతనాశ్రయః।
కేవలంతన్మనోమాత్ర జయేనాసాద్యతేపదమ్॥

వసిష్ఠ—

నర—ఓఓఓ. (అని కేకలు వేయుచున్నాఁడు.)

అయ్య—కాపుకీవు. (అని అఱచుచున్నాఁడు.)

సూరి—శిప్, శిప్, (అని చప్పటలు చఱచుచున్నాఁడు.)

హిందూ—ఓబిడ్డలారా! నిష్కారణంగా అల్లరిచెయ్యకండి. మీరు బొమ్మలాటలు మరిగి టంగుటంగున గంటలువాయించుకుంటూ యెప్పుడూ బొమ్మలమీద నే ధ్యానంగా వుండడంచేత పెద్దదాన్ని నాబుద్ధివినకపోవడమేకాకుండా యెదుటవున్న పురాణపురుషుఁడయిన మీతండ్రినికూడా భక్తితో కన్నెత్తి చూడడమయినా మానివేసినారు

గడ్డాలూ మీసాలూ నెరిసిన నాముసలిపిల్లలారా! బొమ్మలపెళ్ళిళ్ళ కోసమూ గుజ్జనకూళ్ళకోసమూ మీలోమీరు తగువులాడే మీకు వయస్సు ముదరడంచేత యిఖ బుద్ధిరాకపోయినా, యింకా మీమార్గములో ప్రవేశించకుండా వూగులాడుతూవున్న యీపసిబిడ్డలనైనా మీ వెంటబెట్టుకుని తిరుగుతూ మాతృపితృభక్తిలేకుండా చెరపక వదిలి వెయ్యండి. చిరుతిండికోసమై తల్లిమెడలో పుస్తెలు తెంపుకొని పరుగెత్తే అల్లరి పిల్లనాళ్ళవలెనే మీరున్నూ క్రూరతనంచేత పూర్వం వ్యాసాదులయిన మీఅన్నలు నాకుపెట్టిన సత్యాది అలంకారముల నన్నిటినీ నా దేహం నొచ్చేటట్టు బలవంతంగా తెంపివేసి, నన్ను వికారపిసిగా చేసి వాటికి కట్టివున్న తాళ్ళతోనూ తంకరలతోనూ ఆడుకుంటూ, బాలభోగాలు అనుభవిస్తూ, బ్రతికివున్నంతకాలమూ తల్లికి తిన్నగా అన్నమూబట్టా పెట్టక చచ్చినతరువాత శ్రాద్ధాలపేరుచెప్పి పిండివంటలు చేసుకొనే బుద్ధిమంతులలాగే మీరు నాగతి చూడకుండా నా పేరుచెప్పుకొని వుత్సవాలూ భోగాలూచేసుకుని తింటూవున్నారు. మీ అజ్ఞానదశకు తోడుగా దురాచారభూతంకూడా మిమ్మలిని సోకివుండడంచేత మీరు వొళ్ళు తెలియక వికారపుచేష్టలు చేస్తూవున్నారు. మీరు తత్త్వవిచారమంత్రంచేత కొంచెం తెలివితెచ్చుకొని మాతృపోషణం ధర్మమని తెలుసుకొని శల్యావశిష్టంగావున్న నన్ను కన్నెత్తిచూచి నాసత్యాది అవయవములను దృఢపరిస్తే నేను తిరిగీ బలపడి మీకు వుపచారంచేసి చిరకాలం మిమ్మలిని సుఖపెడుతాను. అందువల్ల మీకు కీర్తికూడా—

నర—ఈముసలిది మనతల్లి అయితే గుజ్జనకూళ్లు వండుకుని ఆడుకొమ్మని బొమ్మలను యివ్వకుండా, చవిలేని విషప్రాయమైన సత్యాది గుళికలను మింగమంటుందా? ఈముది పిశాచంమాట వినక దీన్ని దూరంగా తరిమివెయ్యండి.

అయ్యా—"స్త్రీబుద్ధిః ప్రళయంకరీ" అన్నాడు గనుక దీనిబోధ వినపడకుండా చెవులు మూసుకోండి.

సూర—చదువునేర్చిన ఆడదానితోనూ వంటనేర్చిన మగవాడితోనూ వోపరాదుగనుక యీరాకాసిని కాళ్ళూ చేతులూ విరుగకొట్టి మూలపడవెయ్యండి. ఇక్కడవుంటే యీముసలిభూతం మనను వదలదు వేగిరం పారిపోదాముఁరండి.

[అందఱును నిష్క్రమించుచున్నారు.]

యోగాభ్యాసము.

ప్రథమరంగము.

[యోగి, అవయోగి, మహాయోగి, అతియోగి, ప్రవేశించుచున్నారు.]

అవయోగి—స్వామీ! కన్నులుమూసుకొని ఋషీశ్వరునివలె దివ్యచక్షుస్సుచేత మీరు మూడులోకాలమహాత్మ్యాలూ మహాచూస్తూ వున్నారు. మీశిష్యుణ్ని అయిన నాకు మీరుచూచినదానిలో లవలేశం కటాక్షించి నన్ను కృతార్థుణ్ని చేస్తారా?

అతియోగి—ఓరీ! శిష్యా! నీవు యింకా యోగాభ్యాసంలో మొదటి అవస్థలోనే వున్నావు. నీవు యింకా జ్ఞానబోధకు అర్హుడవు కావు. నిజమయిన లోకాలు యేడయివుండగా మూడులోకాలు అనుకునే మూఢుడికి నీకు యేమిజ్ఞానోపదేశం చెయ్యను? లోకాలుయేడని తెలుసుకోవడం యోగాభ్యాసానికల్లా మూలాధారము. అది తెలిస్తేనే కాని మనం యెత్తబోయే జన్మపరంపరను గురించికూడా తెలియదు.

అవ—స్వామీ! లోకాలసంగతి నాకు అనుగ్రహించి మీశిష్య ప్రశిష్యుణ్ని అయిన నన్ను ధన్యుణ్ని చెయ్యండి.

అను—మన పరిణామసిద్ధాంతానుసారముగా మనుష్యుడు నిర్వాణాన్ని పొందడానికి ముందుగా యేడు లోకాలలో అవతరించవలెను. అందులో వకటి భూలోకము; యింకొకటి బుధలోకము; మరివకటి అంగారలోకము. ఆపయివి నాలుగు సూక్ష్మాతిసూక్ష్మములయిన లోకాలు. అవి నీకు చెప్పినాకానీ యిప్పుడు తెలియవు.

అవ—తెలియనివి పోనిచ్చి తెలిసేవి అనుగ్రహించండి.

అతి—ఇప్పుడు యేడులోకాలను గురించి చెప్పినానుగదా! ఈయేడు సంఖ్య మహాప్రధానమయినది. శాస్త్రానికి మూలకారణము. నీవు బాగా జ్ఞాపకంవుంచుకోవలెను. ఏడులోకాలే యేడుగ్రహాలు ఏడు లోకాలూ, ఏడుద్వీపాలూ, ఏడుసముద్రాలూ, ఏడువారాలూ, నీకు తెలిసినవేకదా? యీసప్తసంఖ్యలోనే సృష్టిరహస్యమంతా గూఢంగా దాగివున్నది.

అవ—అలాగయితే గూఢార్థము నాకు విప్పి సెలవియ్యండి.

అతి—ఈయేడులోకాలలోను వక్కొక్కలోకంలో యేడేసి జాతులున్నవి. యేడేసిజాతులలోను వొక్కొక్కజాతిలో యేడేసి వుపజాతులు వున్నవి. అన్నీ వుపజాతులు యెన్నో తెలిసినవా?

అవ—తెలియలేదు.

యోగి—ప్రథమావస్థలో వున్నవాడవు నీకు యెట్లా బోధపడుతుంది? ద్వితీయావస్థలో వున్నానుగనుక నాకు నిముషంలో బోధపడ్డది. యేడేళ్ళు నలభయితొమ్మిది జాతులు; నలభయితొమ్మిదియేళ్ళు మూడువందల నలభోయిమూడు వుపజాతులు.

అతి—నీవుగ్రహించినావు. స్త్రీలయినా పురుషులయినా మనుష్యజన్మం యెత్తిన వారందరూ యీమూడువందల నలభయిమూడవస్థలనూ వొక్కొక్కరు రెండేసిసార్లు పొందవలెను.

యోగి—అలాగయితే ప్రతిమనుష్యుడూ యీయేడు లోకాలలోనూ ఆరువందల యెనుభయిఆరు జన్మాలు యెత్తవలెను.

అతి—అంతేకాదు. యిందులో యింకావక సూక్ష్మంవున్నది.

మహా—ఈసూక్ష్మం యోగాభ్యాసంలో తృతీయావస్థలోవున్న నాకు బోధపడవలెనుగాని యీయోగికికూడా బోధపడదు. ఆసూక్ష్మం సెలవియ్యండి.

అతి—లోకచక్రముయొక్క భ్రమణమునుబట్టి యీపరిణామము యేడు ఆవృత్తులు జరగగా ప్రతిమనుష్యుడికిన్నీ నిర్వాణానికి వెళ్ళడానికి ముందు ఆరువందల యెనభయిఆరు యేళ్ళు నాలుగువేల యెనిమిదివందలరెండు జన్మాలు యెత్తవలెను.

యోగి—అబ్బో! చాలాజన్మాలు యెత్తవలెను?

అతి—నీవు యీజన్మాలకే యింత ఆశ్చర్యపడుతూవున్నావుగాని జన్మజన్మానికీ మధ్యవుండే కాలవ్యవధివింటే మరీ హాశ్చర్యపడుతావు.

యోగి—సెలవియ్యండి. నేను ఆశ్చర్యపరవశుణ్ని అవుతాను. యిదివరకువిన్నదానివల్లనే అవయోగికి ఆశ్చర్యమహాసముద్రంలో మునగడంచేత నోటమాట రాకుండావున్నది.

మహా—ఈహాశ్చర్యమంతా ప్రథమ ద్వితీయావ్యవస్థలలోవున్న మీకుగాని చరమావస్థలుదాటి ఆరూఢుడనయివున్న నాకు యేమి చెప్పినా ఆశ్చర్యంలేదు.

అతి—పనిచేసినతరువాత•విశ్రాంతి కావలెనన్నమాట యీలోకంలో మీకు ప్రతిదినమూ అనుభవములో వున్నదేకదా? వక్క

జన్మంలో కష్టపడి తరువాత మళ్ళీ జన్మంయెత్తడానికి మధ్య యెనిమిది వేలయేళ్ళు విశ్రాంతి కావలెను. పైనిచెప్పిన నాలుగువేల యెనిమిది వందల రెండుజన్మాలనూ విశ్రాంతికాలమయిన యెనిమిదివేల చేత గుణిస్తే మధ్యజన్మాలలో జీవించే కాలంగాక నిర్వాణం పొందడానికి మూడుకోట్ల యెనభయినాలుగు లక్షల పదహారువేల సంవత్సరాలు కావలెను.

మహా—మధ్యజన్మాలలో జీవించేకాలంయెంతో సెలవియ్య వలెను.

అతి—ఆకాలాన్ని గురించి మహాత్ములయితే స్పష్టంగా చెప్ప లేదుగాని అంతా యేడుకోట్ల సంవత్సరాలు కావలెనని చెప్పినట్టు జ్ఞాపకం.

యోగి—ఇటువంటి అద్భుతాలకు గ్రంథప్రమాణంవుంటేనే కాని నమ్మడానికి శక్యంకాదు.

అతి—మహాత్ములు చెప్పినదానికి ప్రమాణంయెందుకు? వారు ప్రమాణాతీతులు.

మహా—తెలివిమాలిన ప్రశ్నలువెయ్యక వూరుకో. మహాత్ముల మాటలకంటెనూ వేరేయేమి ప్రమాణంకావలెను?

యోగి—అసలు యీసంగతులు చెప్పిన మహాత్ములు యెవరు?

మహా—వారిదాకాయెందుకు? నీప్రశ్నకు వుత్తరం నేను చెపు తానువిను. వీరు దివ్యజ్ఞానంచేత క్రొత్తగాసృష్టింపబడినవారు. వీరందరూ అదివరకు మరుగుపడివుండి యిప్పుడు దివ్యజ్ఞానంచేత బయులపడ్డారు.

యోగి—ఈసంగతులు యేమహాత్ముడు చెప్పినాడు?

అతి—ఏమహాత్ముడా? కూట్‌హూమిలాల్‌సింగుగారు చెప్పి నాడు.

యోగి—ఆయన చెప్పినందుకు నిదర్శనం యేమిటి?

అవ—గ్రంధనిదర్శనములేనిదీ మేము నమ్మము.

అతి—నేను మీకు కావలసిన గ్రంధనిదర్శనంకూడా కనపరుస్తాను. వోపిక చెయ్యి. ఈసత్యములన్నీ కూట్‌హూమీగారు సెలవిచ్చినట్లు మెస్టరు సిన్నెట్టు దొరవారు హూణభాషలో రచియించిన గుప్తశాస్త్రములో వున్నవి.

మహా—గుప్తశాస్త్రమంటే యీమందజ్ఞానులకు తెలియదు. అక్కల్టుసయిన్సు.

యోగి—కూట్‌హూమీ యీభరతఖండపు మహాత్ముడేనా?

మహా—అవును. అతడు పంజాబు దేశస్థుడు. చిన్నతనంలో వక బంధువుడియొక్క సహాయంచేత యూరోపుఖండముకు వెళ్ళి పశ్చిమ విద్య నేర్చుకునివచ్చి తరువాత ప్రాచ్యశాస్త్రిలలోకూడా మహాపండితుడయినాడు. అది తిబిటీయ దేశపుపేరు. నీవు ప్రమాణంవుంటేనే కాని యేదీనమ్మవు గనుక చెపుతానువిను. ఈరహస్యం సిన్నెట్టు దొరగారు తమ అక్కల్టుసైన్సులో ౬౨ వ పేజీలో వ్రాసివున్నారు.

అతి—నేను యింతకంటెనూ ప్రబల ప్రమాణం చూపుతాను చూడు. మేడమ్‌బ్లావట్‌స్కీదొరసానిగారు 'ఐ సిస్ అన్వీల్డు' అను తమ మహాగ్రంధముయొక్క రెండవవాలము ౬౦౯ వ పేజీలో కూట్‌హూమీగారు కాస్మీరదేశస్థుడని వ్రాసివున్నారు. అమహా గ్రంథముయొక్క వాలములోనే ౬౨౮ వ పేజీలో అతను కచ్చిదేశస్థుని కుమారుడయినట్టు పయిదొరసానిగారే తమదివ్యజ్ఞానంచేత లభించియున్నారు.

యోగి—మీరు యిద్దరూ వకరు పంజాబుదేశస్థుడని వకరు కాస్మీరదేశస్థుడనీ వేరే వేరేవిధంగా చెపుతూవున్నారే.

మహా—ఇలాగంటి పనికిమాలిన ప్రశ్నలు యెప్పుడూ అడుక్కోకు. 'ఋషీణాం మతయశ్చభిన్నాః' అన్నాడు గనుక ఋషుల మతాలు వెయ్యివిధాలుగా వుంటవి. ఆదేవరహస్యాలు దివ్యజ్ఞానం కలవారికే కాని మనవంటి నరమాత్రులకు తెలియవు. మనంకూడా అనేక అవతారాలు యెత్తుతూ యోగాభ్యాసం చేస్తూవుంటే యేదోఒకజన్మంలో యీరహస్యాలు గ్రహించే కాలంవస్తుంది.

యోగి—అలాగయితే నాకు యిప్పుడే యోగవిద్యోపదేశం చెయ్యండి. యోగం యొక్క నాలుగువస్థలలోనూ యేమేమి తెలుస్తవో సెలవియ్యండి.

అతి—యోగి ప్రథమదశలో యోగముయొక్క ప్రథమాంగములను నేర్చుకొని యింద్రియములను వశపర్చుకోవడానికి కృషిచేస్తాడు. రెండవదశలో సంపూర్ణ జ్ఞానమును పొందుతాడు. మూడవదశలో యింద్రియనిగ్రహము చేసి చతుర్వర్గములను భూతములను జయిస్తాడు. అప్పుడాయోగిని నిప్పు కాల్చలేదు. నీళ్ళు ముంచలేవు; మట్టి కప్పి వెయ్యలేదు; విషవాయువు చంపలేదు. అప్పుడతడు మహాశక్తి సంపన్నుడయి పరిమితజ్ఞానదాయకములయిన యింద్రియముల సహాయ మక్కరలేకుండానే దూరశ్రవణ దూరదర్శనాది శక్తులనుపొంది సమస్త లోకములలోనూ జరిగే చర్యలు యిక్కడనుంచే చూడగలుగును; అనంతకోటి బ్రహ్మాండములలోనూ పుట్టేశబ్దాలన్నీ వినగలుగును; మహాసూక్ష్మరూపముతో భూమిలో మధ్యకు దూరగలుగును. అతివఘులయి ధ్యానశక్తిచేత యీ దేహముతోలేచి వాయువులో తేలి అకాశగమనము చెయ్యగలుగును. భూమిలో నిలువెడులోతున పాతిపెట్టినా చావక సమాధిచేత యిష్టమున్నంతకాలము బ్రతికి స్వేచ్ఛమరణమును పొందగలుగును. కాళ్ళుతడికాకుండా నీళ్లమీద నడవగలుగును. పశ్చిమఖండ

శాస్త్రజ్ఞుల గర్వమంతా అణిగేలాగు యోగమహిమచేత యిటువంటి అద్భుతాలను అపరిమితంగా చెయ్యగలుగును. నాలుగోదశలో. కేవలం నిర్వాణమే వస్తుంది.

అవ—మాకు వీటికన్నిటికీ హిందూశాస్త్రిలలోనుంచి ప్రమాణాలు కావలెను. మీరు మహానిర్వాణమని బౌద్ధశాస్త్రిలు వుపయోగిస్తూవున్నారు.

మహా—బౌద్ధులకూ హిందువులకూ భేదములేదు. బుద్ధదేవుడే తరువాత శంకరాచార్యావతార మెత్తినాడు. ఈమహారహస్యమును మెస్టరు సిన్నెట్టు దొరవారు 'ఈసాటరిక్ బుద్ధియిజమ్' అను తమ పవిత్రగ్రంథముయొక్క ౧౭౯ వ పేజీలో విశదపరచి యున్నారు.

అవ—మాకు యీప్రమాణాలు బాగా తెలియడంలేదు. ఈ సారివచ్చేటప్పుడు ప్రమాణగ్రంథాలు తెలిసిన పండితుణ్ని వకణ్ని వెంటబెట్టుకునివస్తాను.

[అందఱు నిష్క్రమించుచున్నారు]

ద్వితీయరంగము.

[యోగియు, అవయోగియు, వియోగియు, ప్రవేశించుచున్నారు]

వియో—ఏమయ్యా? యోగిగారూ? మహాయోగిగారున్నూ, అతియోగిగారున్నూ, యింకారాలేదు?

యోగి—వారు కొంచెం ఆలస్యంగా దయచేస్తారు. అతియోగిగారు రాత్రిచలిమంట వేసుకుంటూవుంటే కొరకంచు కాలిమీదపడి

అతియోగిగారి కాలుకొంచెం కాలి బొబ్బయెక్కింది. కాలినచోట గొబ్బరినూనె రాతామని సీసాకోసం యిట్టేగూట్లో చెయ్యిపెట్టేటప్పటికి మృత్యుదేవతలాగు యెక్కడనుంచి వచ్చిందోకాని యెర్రతేలువకటి మహాయోగిగారి నడింవేలు అంటకుట్టింది. ఆవిషం గుండెలలోకి యెక్కిందామీదానిలవక ఆయన బాధపడుతూవుంటే చన్నీళ్ళుపోస్తే విషం దిగుతుందని యెవరో చెప్పడంచేత అతియోగిగారు నీళ్ళు తోడడానికి వెళ్ళి చీకట్లోతొందరచేత గుభిల్లున నూతిలోకూలి నాలుగు గుక్కలు నీళ్ళు తాగి వుక్కిరిబిక్కి రయినారు. అప్పుడు మేమంతాచేరి ఆయనను పయికితీసి వొళ్ళంతా కాచి నీళ్ళుకక్కించి, మహాయోగిగారికి తేలు మంత్రంవేసి జాముసేపట్లో విషందిగేటట్టు చేసినాము. యిప్పటికీ ఆయనకు కుట్టినచోట మంటపోలేదు. ఈయిబ్బందులు రావడంచేతగాని లేకపోతే వారు యీపాటికే సభకు విజయంచేసి వుందురు.

అన—వారు యోగంయొక్క మూడునాలుగవస్థలు పొందిన వారంటిరే. వారికి నిప్పుకాలదుకాదా? విషంయెక్కదుకాదా? వారిని నీళ్ళుముంచవుకాదా? పదులోకాల సంగతిన్నీ చూడగలిగిన మహాయోగులకు వారికి గూట్లో తేలున్నూ దొడ్లోనుయ్యీన్నీ కనబడ్డవి కావేమి?

యోగి—వూరుకో. పెద్దలవిషయంలో యిటువంటి ప్రశ్నలు వెయ్యరాదు. అపచారంవస్తుంది. వారప్పుడు యోగంపట్టి సమాధిలో వుండకపోవడంచేత అవియేమీ కనబడ్డవికావు. అరుగో మహాయోగిగారున్ను అతియోగిగారున్ను దయచేస్తూవున్నారు.

[అతియోగిగారును, మహాయోగిగారును ప్రవేశించుచున్నారు.]

అతి—రాత్రి నూతులో పడడంచేత కాలు నొప్పియెత్తినా మీకోసం కుంటుకుంటూ నడిచివచ్చినాను.

మహా—రాత్రి తేలుకుట్టినబాధ యింకా పోకపోయినా మీకోసం మూలుగుకుంటూ నడిచివచ్చినాను.

యోగి—పరోపకార పారీణులుగనుక మీరు శ్రమకయినా వోర్చుకొని లోకహితార్థం యింతదూరం విజయంచేసినారు.

అతి—మేము వేగిరం వెళ్ళిపోవలెను. వేగిరంవేగిరం అడిగి మీ సంశయాలన్నీ తీర్చుకోండి.

అవ—యోగంవల్ల మీరుచెప్పిన దూరదర్శన దూరశ్రవణాది శక్తులు యెప్పుడైనా యెవరికయినా కలిగినవా?

అతి—మహాయోగులైన మనపూర్వఋషుల కందరికీ కలిగినవి. అలాకలిగిన జ్ఞానంచేతనే వారు పురాణాలు మొదలైన గ్రంథాలు చేసినారు.

అవ—ఇప్పటివారికి తెలియని సంగతులు వారికి యేమి తెలిసి వ్రాసినారో సెలవియ్యండి.

అతి—వాక్కటేమిటి? అన్నీ యిప్పటివారికి తెలియనిసంగతులే. కల్లుసముద్రాలు ఇప్పటివారికి కెవరికి తెలుసును? నేతిసముద్రాలు యిప్పటివారి కెవరికితెలుసును? పెరుగుసముద్రాలు ఇప్పటివారి కెవరికి తెలుసును? భూమిని పాము మోస్తూవున్న సంగతి యిప్పటివారి కెవరికి తెలుసును? ఆపాముకు వెయ్యితలకాయలున్న సంగతి యెవరికితెలుసును? అగస్త్యుడు సముద్రం తాగివేసినమాట యెవరికి తెలుసును? హిరణ్యాక్షుడు భూమి చంకకింద పెట్టుకొని పారిపోయినమాట యెవరికి తెలుసును? మధుకైటభులమెదడుతో భూమినిచేసినమాట యెవరికితెలుసు? నదులకూ పర్వతాలకూ బిడ్డలుపుట్టినమాట యెవరికి తెలుసును? కావలిస్తే ఇలాగంటివి గుక్కతిప్పకుండా లక్షసంగతులు యేకరువు పెట్టగలను. ఇప్పటివాళ్ళకు తెలియనివి ఇవన్నీ మన పూర్వులకు యోగమహిమచేతనే తెలిసినవి.

అవ—యెక్కడనైనా యేళ్ళకూ రాళ్ళకూ బిడ్డలు పుడుతవండీ?

అతి—తప్పకుండాపుడతవి. శుక్తిమతీనదికిన్నీ కోలాహల పర్వతానికిన్నీ గిరిక పుట్టలేదా?

వియోగి—పుట్టినది. యేటికిన్నీ గట్టుకున్నూ గిరికపుట్టడం నేను ప్రత్యక్షంగా చూచినాను. నేనుచూచిన గిరిక వెనుకటివలె కోలాహలపర్వతంవచ్చి శుక్తిమతీనది మీదపడితే నదికి పుట్టలేదుగాని నదే వచ్చి కొండమీద పడేటప్పటికి కొండకేపుట్టినది.

అతి—చూచినావా? ఇంగ్లీషుశాస్త్రం చదువుకొన్న మీవాడు కూడా ప్రత్యక్షనిదర్శనం కనపడడంచేత మనపూర్వులు చెప్పిన సత్యం వప్పుకుంటూవున్నాడు. మన పూర్వులు యెంతదివ్యజ్ఞానం కలవారో ఇప్పుడైనా బోధపడినదా? శాస్త్ర భేదానికి ఫర్వాలేదు. గిరిక పర్వతానికి పుట్టినా నదికిపుట్టినా రెండూవకటే.

అవ—నది ఆడదిగనుక పిల్ల పుట్టవచ్చునుగాని మగవాడైన పర్వతానికి యెలా పిల్లపుడుతుంది?

మహా—పురాణాలలో మగవాళ్ళకుకూడా పిల్లలుపుడుతారు. వేనుడికి పృథుచక్రవర్తి పుట్టినాడు. సుద్యుమ్నుడు కడుపుతోవుండి పురూరవశ్చక్రవర్తిని కన్నాడు. యువనాశ్వుడు గర్భముధరించి మాంధాతను గన్నాడు.

అతి—వియోగిగారు! మీరు ప్రత్యక్షంగా చూచిన గిరికాజననమహాత్యం చెప్పి యీఅవయోగిసంశయం పోగొట్టండి. ఇంగ్లీషు చదువుకొన్నవారు చెపితేనేగాని యీ అవయోగికి నమ్మకంలేదు.

వియో—చెప్తానువినండి. నేను వర్షాకాలంలో వకరోజు పాండవులవారి మెట్టమీద కూర్చుండివుండగా రాత్రి కురిసినవర్షంచేత పొంగి యేలేరుపరుగుత్తుకొనివచ్చి, ఆకొండమీద పడ్డది. ఆయేరున్న

కొండానున్న కలియడంచేత నీళ్ళన్నీ కొండకలుగులలోకి పోయేటప్పటికి, నేను చూస్తూవుండగా నాముందువున్న గుహాగర్భములోనుంచి గిరిక కిచకిచలాడుతూ వయికివచ్చినది.

మహా—ఇది కలియుగంలో అత్యద్భుతమయిన సంగతి. పురాణాలలో చెప్పిన పూర్వకాలమహిమలు మనదేశంలో ఇంకాపోలేదు.

అతి—ఆగిరికా వృత్తాంతము సవిస్తరముగా చెప్పండి.

విమో—ఆగిరిక కిచకిచలాడుతూ పాకినాముందరికివచ్చేటప్పటికి కరుస్తుందేమోనని భయపడి నేను వెనుకకు జరిగినాను. ఇంతటిలో గిరిక చటుక్కున మరివక కన్నంలోదూరి మాయమైపోయింది.

అవ—గిరికఅంటే యేమిటి?

విమో—నీవు నిఘంటువుయేమీ చదవలేదా? గిరిక అంటే చిట్టెలుక. ఇప్పుడు తెలిసిందా?

అవ—సరిసరి! ఇప్పుడు తెలిసినది. మీరుచెప్పినదంతా నీళ్ళు కొండకలుగులో దూరేటప్పటికి కన్నంలోనుంచి యెలుక పయికి వచ్చిందనా?

విమో—మరి యేమనుకున్నావు?

మహా—ఈయన మనను వేళాకోళం చేస్తూవున్నాడు. మనం యీాయనతో మాట్లాడకూడదు.

విమో—మీరు నాతో మాట్లాడినాసరే మాట్లాడకపోయినా సరే. నాకు యేమీలోపంలేదు. మీరు మాట్లాడడంచేత నావంటికి బంగారంయేమీ అంటుకోలేదు. అంటుకుంటే వక వేళ మీ చాదస్తం కూడా నాకు కొంచెం అంటుకోవచ్చును. యోగులమని మీరు యెన్ని వేషాలువేసినా మీకోసం సృష్టిధర్మాలు యిప్పుడు కొత్తగామారవు. ఏమహాయోగిన తీసుకునివచ్చి లోతునీళ్లలో పడవేసినా బుడుంగుమని

లోపలమునిగి గుటుక్కుమంటాడుగాని యీతరాకపోతే పైకితేలడు. మీలోవున్న మహాయోగిని యెవరినయినా నావద్దకు తీసుకురండి. కర్రు యెర్రగాకాల్చి వాతవేసి నిప్పుకాలుతుందో లేదో చూపిస్తాను. ఏలోకంలో యేసంగతి తెలిసినా శ్రమచేసి దేశాలుతిరిగి శోధనచేస్తే తెలుస్తుందిగాని యింట్లోకూర్చుండి ముక్కుమూసుకుని యోగంపడితే తెలియదు. సత్యగ్రహణానికి పక్కపరిశోధన సాధనముగాని ఆకాశ పంచాంగాలూ, దివ్యజ్ఞానాలూ, యోగనిష్ఠలూ సాధనాలుకావు. మీ యోగంవల్లనూ, గాలిలోవ్రాసిన వ్రాతలవల్లనూ తెలిసేవి మీ విభూతిమహాత్మ్యాలూ రుద్రాక్షమహాత్మ్యాలూ తులసిమహిమలూ క్షేత్రమహిమలూ మొదలయిన పుక్కిటిపురాణాలుమాత్రమే. సత్య మయిన జ్ఞానము శోధనచెయ్యనిదీ లేశమూ మంత్రాలతో రాదు.

అతి—ఈయన నాస్తికవాదాలు చేస్తూవున్నాడు. యుక్తిరహి తమయిన యీవాదాలు మనం వినరాదు లేచిపోదాము రండి.

మహా—లేచిపోదామురండి. ఈబౌద్ధులుకుతర్కాలు యెన్నివిని పించినా, ఆర్యమహాజనులతో శాస్త్రవిశ్వాసంపోదు.

[అందరును పోవుచున్నారు]

బహిష్కారపత్రికలు

[రామచంద్రశాస్త్రియు, గోపాలకృష్ణశాస్త్రియు, ప్రవేశించుచున్నారు]

గోపా—ఓరీ! రామచంద్రశాస్త్రీ నిన్న నీవేమో మాకావహా పుధానులవద్ద మహాకూసినావట. నేనుదగ్గిరవున్నట్టుంటే డొక్కబద్దలు చేస్తును జాగ్రతగా నుసలుకో.

రామ—మాటలు మిగల రానియ్యకు. యీవూరికి నీవువొక్కడవేనా సభాపతివి మరియెవరైనా వున్నారా?

గోపా—యెవడు వుంటేయేమి? నామట్టుకు నేనే సభాపతిని. నీకు శక్తివుంటే నీవుకూడా యేరుకోరాదా? నాకు దొరికిపోయిందని యేడుస్తారేమి?

రామ—మన పెద్దలనాటినుంచీవచ్చే ఆచారం విచారించవలెనా? అక్కరలేదా? గ్రామంలో యేమయినాదొరికితే సభాపతులు నలుగురూ పంచుకోవలెనా? నీవు వక్కడవే కడతేర్చవలెనా?

గోపా—నామనసు నాకు దొరికింది నేను పుచ్చుకుంటాను. నీకు దొరికిన దాల్లో నాకూ యేమీభాగం యివ్వవద్దు. ఆచారంయేమిటి వెధవఆచారం. నీతమ్ముడికి యింగ్లీషు చెప్పిస్తూవున్నావుకదా. యీఆచారం మీయింట యెప్పుడయినా వున్నదా? నీవు రహస్యంగా చుట్టలు కాలుస్తావుకదా వైదీకంములో పితాతండ్రి కాల్చేవాడా! ఆవేషాలు మాదగ్గిర పనికిరావు. డబ్బు దొబ్బడానికి మీకు యీవూళ్ళో సభాపత్యం యెవరు యిచ్చినారు?

రామ—నీకుమాత్రం యెవరు యిచ్చినారు?

గోపా—నాకు నాచేతులు యిచ్చినవి. నేను వివాహాలలో తోరణాలు తెంపిన్నీ, స్తంభాలు వూడపెరికిన్నీ, పెనగులాడి చేతులు బద్దలుచేసి డబ్బుపుచ్చుకునిన్నీ. పిడిగుద్దులు గుద్దిన్నీ, నామగతనంచేత నేను సంపాదించినాను నాకు యిందులో అయినా పాండిత్యం వున్నది కాని వెదవవు నీకదీలేదు. ఈపాండిత్యమూలేక చదువూలేక పోయినప్పుడు నీకీశాస్త్రిపేరు యెందుకురా?

రామ—అట్టే పేలకు·నలుగురూ ఛీఛీఅంటారు. నేనూచిన్నప్పుడు రఘువంశం నాలుగు స్వర్గలు చదువుకున్నాను. శాస్త్రుర్లుకావడా

నికి అదిచాలదా? చదువులేకపోయినా శాస్త్రుర్లన్న పేరయినా పెట్టుకోక పోతే షయివాళ్ళు యెవరుగౌరవంచేస్తారు? యెవరో పెద్దమనుష్యులు వస్తూవున్నారు. మనం యిద్దరమూ ఘర్షణపడకూడదు. మనకు యీవూళ్ళో పెద్దప్రవణ వస్తూవున్నది. ఇది పాతికలూ యాభైలూ. వచ్చే పద్దు. సభాపతులందరమూ యేకము కావలెను.

గోపా—అలాగే అవుదాముకాని రాత్రిమీాయింట్లో నీపెళ్ళాముకున్నూ నీకున్నూ మహాయుద్ధము జరుగుతూ వున్నదే.

రామ—ఆముండమాట నాతో చెప్పకు దాని పేరుచెపితే నావళ్ళుమండుకు వస్తూవున్నది.

గోపా—అలానీవంటినిండా సింహాచలంకొండమీాది పంచదారలనలె మొఖంమీాదనూ చేతులమీాదనూ వీపుమీాదనూ అయిదేసి యెఱ్ఱనీటధారలూ కనుపడుతూవుండఁగా నీవళ్ళుమండకుండా యెలా వుంటుంది? రాత్రినీకు దంతక్షతాలూ నఖక్షతాలూ మహాకలిగినవి. జరిగినది ఘంటసేపయినా మీాది భారతయుద్ధమును మించిపోయినది. మీారు కచాకచీనీ నఖానఖీనీ దంతాదంతీనీ ఘోరయుద్ధం చేసినారు. మీామల్లయుద్ధం అయినతరువాత చివరకు శిలాయుద్ధమూ వృక్షయుద్ధముకూడా జరిగి నట్టున్నదే. వృక్షయుద్ధముకాదు. చీపురుకట్టయుద్ధము కాబోలును. ఇంతసేపు యుద్ధము జరిగినా నీభార్యసింహనాదములూ జయధ్వనులూ వినఁబడుతూ వచ్చినవికాని నీగొంతుకయెక్కడా వినఁబడలేదేమిరా! చివరకు నీభార్యకే విజయకంలిగినట్లున్నది. నీరోదనధ్వనిచూచి మేముఅలాగు అనుకున్నాముకాని మాకునిజం తెలియదు. చివరకు విజయం యెవరికి కలిగిందో చెపుదూ.

రామ—ఆపాడుముండ మాటపోనిచ్చి మనకుదొరికే డబ్బుమాట మాటాడుతూ.

గోపా—ఓరి నీభార్య మహిషాసురమర్దనిని మించిపోయి నదిరా. ఓరి! మీాయిద్దరికి అర్థరాత్రివేళ కలహంయెందుకు వచ్చిందీ? నీవు మీాయింటియెదటి బోడిముండతో వెళుతావనేనా?

రాము—అంతా తెలిసినతరువాత నన్నెందుకు బాధిస్తావు? మనడబ్బుమాట మాటాడుదూ.

గోపా—నిరుడు దానికి కడుపువచ్చినప్పుడు నీవేకాదుట్రా మందు యిచ్చినావు?

రామ—ఉస్సి. ఆమాటలు చాలించి మనకువచ్చే డబ్బుమాట చూచుకుందూ.

గోపా—రామచంద్రిగా! డబ్బుయేమిటో చెప్పు. నాకు రాత్రికి ముండకూ చుట్టలకూ కావలెను. వారే నేను యిప్పుడు శాస్త్రీయం కూడా చేస్తూవున్నాను సుమా.

రామా—ఆసంగతి నీనోరువాసనచూచినా నీపేలాపనచూచినా నీవుచెప్పకుండానే తెలిసింది. దానిలో యేమితప్పితంవున్నదికాని నిన్న రాత్రి మనవూళ్ళో వక వెధవ పెళ్ళి జరిగిందిసుమా.

గోపా—ఏమి? జరిగితేయేమి? నీవుచేసేపనికంటె అదే మంచిది.

రాము—నీవు వక్కడవు యిలాగు అంటూవున్నావుకాని మన సభాపతులలో మరి యెవరూ ఇలాగు అనరు. ఇలాగు వెధవముండను పెండ్లిచేసుకుని కులానికి వెలియై నిందపడకపోతే మహారాజులాగు వొక వెధవముండను వుంచుకుని అది పడుచుతనంలో వున్నన్నాళ్ళు దాని దగ్గిర డబ్బులాగుతూ సుఖంగా వుండరాదూ?

గోపా—వకవేళ దానికి కడుపువస్తేనో?

రాము—వస్తేనేమి? కడుపు దింపుకున్నా పోతుంది పిల్లనుకని చంపి పారవేసినా పోతుంది. ఈరెండుపనులలో యేదిచేసినా కులం

పోదు. వకవేళ తెలివితక్కువచేత యీరెండు పనులూ జరగడానికి వీలులేకపోతే ఆవెధవముండ కులంలోనుంచి చెడిపోతుంది కాని మన కేమీ అపాయంలేకుండా మనం నిర్భయంగా వుండవచ్చును. అంతగా కావలిస్తే మనకు మరివక వెధవముండ దొరుకుతుంది.

గోపా—రాత్రి నీపెళ్ళాంవల్ల నీకు తటస్థించిన ప్రాయశ్చిత్తం చూస్తే నానంటివాఁడు యెప్పుడూ వెధవముండపేరు తలపెట్టఁడు. వాళ్ళు పెళ్ళిచేసుకుంటే మనకెందుకు పోనిస్తూ.

రామ—అలాకాదు. యీవిధవముండలు అందరూ పెళ్ళిచేసుకుంటే నోములూ వ్రతాలూచేసి మనకుడబ్బు యెవరుఇస్తారు? మొన్న కడుపుదింపుకోవడానికి కాశీయాత్రవెళ్ళిన కాంతమ్మ కాశీ సంతర్పణ చెయ్యబట్టేనా మనకందరకూ సంభావనలు దొరకడమే కాకుండా రెండువందలమంది బ్రాహ్మలకు వీసెబూరెలతో అన్నం దొరికింది? మొన్న తురకవాణ్ణి తీసుకుని అవతలివీధిలోవుండి మళ్ళీయింటికివచ్చిన చేబియ్యం వారి సీతమ్మ సంతర్పణచేసినట్టు లక్షవత్తులనోముపట్టి వెయ్యిబ్రాహ్మణ్యానికి యీవూళ్ళో యేమగముండా కొడుకయినా యెప్పుడైనా చేసినాడా! వక్కనోములూ వ్రతాలే కాకుండా వెలివేస్తామనీ స్వాములవారికి వ్రాసి బహిష్కారపత్రికలు తెప్పిస్తామనీ బెదిరించడంచేత కూడా యెంతలేదన్నా మనకు యీటూగ్రామంమీద తలా వందరూపాయలూ రాకుండా మానవు. మనకు జీవనానికి భంగం వచ్చే పనిలోనీవు అడ్డంచెప్పరాదు.

గోపా—మరి నన్ను యేమిచెయ్యమంటావు?

రామ—వివాహంజరుగుతూవున్నప్పుడు ఆవీధిని నడిచిన వారినీ లోపలికివెళ్ళి తొంగిచూచినవారినీ దూరంగా నిలుచుండి బాజాలు విన్నవారినీ అందరినీ నేను జాబితావ్రాసినాను. మనం అందరమూ

దస్కతులుచేసి కావలిస్తే వృాళ్లోవాళ్ళ పేర్లుకూడా వక వందమందివి వొంకరటింకరక్షరాలతో మనమే అడుగున వ్రెక్కించి స్వాములవారి దగ్గిరకు పంపిస్తే అందరికీ ఆంక్షపత్రికలు వస్తవి. అప్పుడు మనం వొక్కొక్కడిదగ్గిర ఫదేసీ ఇరవయ్యేసీ పుచ్చుకుని ప్రాయశ్చిత్తాలు చేయింతాము.

గోపా—నీ ఆలోచన బాగావున్నది. నీవు కూడా అక్కడకు వెళ్ళినావే మరి నీమాటో?

రామ—నాకు అక్కరలేదు. నేనువూరికే జాబితావ్రాయడానికి వెళ్ళినాను. అదికాకుండా మనకు యెవరయినా వకటీరెండూ చేతులోపెడితే ఇతరసభాపతులకు తెలియకుండానే వాళ్ళపేర్లు జాబితాలోనుంచి తీసివేతాము.

గోపా—నీవుజాబితాలో వ్రాసినవారంతా ఆ వీధిని వెళ్ళినవారేనా?

రామ—కొందరు ఆరాత్రి వెళ్ళినవారూ వుంటారు కొందరు వెళ్ళనివారూవుంటారు. నేను జాబితాలో మాత్రం డబ్బుదొరుకుతుందని తోచినవాళ్ళనే ఆలోచించి యెక్కించినాను. ఆరాత్రి కాకపోతే మానేను ఆజాబితాలో పడ్డవాళ్ళు యెప్పుడయినా ఆవీధిని వెళ్ళేవుంటారు. అందుచేత మనకు అనృతదోషంలేదు. వకవేళ అది అబద్ధమయినా ఫర్వాలేదు. ప్రాణవిత్తమానభంగమందు బొంకవచ్చునని శుక్రాచార్యులు చెప్పినాడు గనుక, మనకు విత్తభంగం వచ్చేటప్పుడు తప్పకుండా బొంకవచ్చును.

గోపా—నీవు చెప్పిననీతులూ సబబులూ యేడిసినట్టేవున్నవి కాని వచ్చేడబ్బులో నాకు సఖంభాగం ఇస్తారాలేదా? నాకు సఖంభాగం ఇచ్చి తక్కినసఖమూ మీారందరూచేరి పంచుకోవలెను. అలాగయితేనే నేనిందులో దిగుతాను.

రామ—అందరితోటిపాటు నీకూపక భాగం ఇస్తాముకాని నీకు ప్రత్యేకంగా సఖమివ్వాము. నీవురాకపోతే నీవులేకుండానే మేమేస్వాములవారికివ్రాసి వెలిపత్రికలు తెప్పిస్తాము.

గోపా—యేడిసినారు. యేదీ నాకు తెలియకుండా యీగ్రామంలో యెవరు మహాజరు పంపిస్తారో పంపించమను. వాళ్లొక్కొక్కణ్నే పట్టుకుని డొక్కబద్దలు చేయిస్తాను. నాదస్కతు లేకుండా అంత్యపత్రిక పంపించడానికి ఆస్వాములవారు మాత్రం అంత గుడ్డివాడా? ఏదీనాకు సఖంభాగం యివ్వమని యింకొకమాటు అను నిన్నరాత్రి నీ పెళ్ళాం కొట్టినది అబద్ధమూ ఇప్పుడు నేనుకొట్టినది నిబద్ధీచేస్తాను. ఏమిరా నోరు మెదపవేమి?

రామ—నీకు సఖంభాగం యిస్తాము.

గోపా—శేషు నేను పెద్దసభాపతినా మరివకటా? నాపేరు చెపితే తక్కిన సభాపతులకందరికీ గర్భనిర్భేదం. వారే యీజాబితా అంతా నీవు రాత్రి యెక్కడకూర్చుండి తయారుచేసినావురా?

రామ—రాత్రిసంగతంతా నీవుచూచే మళ్ళీనన్ను అడుగుతావేమి?

గోపా—ఓహోహు! తెలిసినది. నిన్నరాత్రిఅంతా మీావిధవ భార్యాగారి యింటికాడవుండి ఇంటికిపోకుండా వున్నందుకా నీభార్య నిన్నుకొట్టినది? రాత్రిఘంటసేపు నీవొళ్ళు రణభేరీలాగున మోగిందిరా.

రామ—మరియెందుకూ కాదుకాని మొన్న యీసంగతితెస్తే నాభార్యా తానుకూడా విధవావివాహం చేసుకుంటాననడంచేత ఈవివాహాల వాళ్ళమీాద నాకు మరీకోపంవచ్చింది. అందుచేతనే నేను ఇంత కసితో పనిచేస్తూవున్నాను.

గోపా—వోరీ! తెలియక అడుగుతానుగాని నీవు బ్రతికివుండగా నీభార్య విధవావివాహం యెలాగుచేసుకుంటానన్నదిరా! నీవు బ్రతికి వున్నా చచ్చినవాడితోటే సమానంగా కట్టివేసిందా యేమిటి?

రామ—నాకు దైవంయిచ్చిన ఆయువు తిన్నగావున్నది కాని నాభార్యకు విసుగువచ్చి మరికాస్తసేపు వూరుకోక పోయినట్టయితే దానికోరికే సిద్ధించును. నేనుమళ్ళీ సభాపతినయి హిందూధర్మాలు నిలవపెట్టడానికోసం గాబోలును భగవంతుఁడు నాకు ఆదశపట్టకుండా చేసినాడు.

గోపా—ఆంత్రపత్రికలకోసం ప్రయత్నం చేస్తూవుంటే యీ మాటు నీభార్యా నిన్ను పశువునుగాపట్టి యజ్ఞంచేస్తుందేమో! నిన్న టిరాత్రి దెబ్బలకుతాళినా రేపటిదెబ్బలకు తాళలేవు. నీకిది అలవాట యిపోయి నీవళ్ళుకాయలుకాసి నీదివజ్రదేహం అయినది కాబోలును.

రామ—నాభార్యావిషయమయి భయపడవలసిన పనిలేదు. దాన్ని నేను సమాధానం చేసినాను. యీవచ్చేసొమ్ముపెట్టి దానికినగ లుచేయించి పెడతానని చెప్పితే గ్రామంలో నాకు తెలియనిపేర్లు అదే చెప్పి వ్రాయించినది. దానికి అప్పుడప్పుడు కోపమువచ్చి చేసుకున్న మగుణ్ణి గనుక స్వతంత్రంగా రెండు కొట్టినా అదినాయాజ్ఞ మీరదు సుమా.

గోపా—నేనుచెప్పినట్టు వింటూవున్నంతకాలమూ నేనూవిూ రను. నామాటకు యెదురుచెప్పితే మాత్రం మూతిపళ్ళు వూడేలాగు తన్నుతాను. నాకు పనివున్నది. అవతల సంభావన మించిపోతుంది వెళ్ళవలెను. [అని వెళ్ళిపోవుచున్నాఁడు.]

బాలభార్యావృద్ధభర్తృసంవాదము.

[సర్వశాస్త్రిలును, భార్య శోమిదేవియు ప్రవేశించుచున్నారు.]

స—ఏమే నాకోసంవచ్చిన పెద్దమనిషిమీద పేడనీళ్ళు అలా చల్లినావు? నిన్ను యేమైనా అంటే బ్రహ్మరాక్షసిలాగు మీదపడతావని అప్పుడేమీ అనక ఆయనను మంచిమాటలతో సమాధానంచేసి పంపివచ్చినాను.

సో—వాకిట్లో పెద్దమనిషివున్నమాట నాతో ముందుచెప్పి యేడవలేక పోయిందా? వాకిట్లో మీరువక్కరే వున్నారనుకుని గోడచాటునుంచి చటుక్కున పోసినాను.

స—ఆ అభిషేకం నాకుమాత్రం చెయ్యవలెనా? పొద్దున్నే లేచి నీరుకావిధోవతి కట్టుకున్నాను. అదంతా పేణ్నీళ్ళతో డాగులు పడ్డది.

సో—చాలుచాలు అట్టేవాగక యీపాటికి వూరుకోండి. యెప్పుడూ మీరు నన్ను ఆడిపోసుకోవడంతోటే సరిపోతుంది. నాచెల్లిలిని యిచ్చిన ముసలి బ్రహ్మయ్యకిచ్చి నన్ను వివాహంచేసినా నేను సుఖపడిపోదును. నాకంటె మూడేళ్ళు చిన్నది. అది అప్పుడే నాలుగేళ్ళ కిందటనే ముండామోసి సుఖంగావున్నది. నన్ను మొట్టమొదట నాతండ్రి ఆయనకే యిస్తానన్నాడు. యమకింకరుడులాగు నీవు మధ్య అడ్డంవచ్చి నూరురూపాయలు యెక్కువ యిస్తాననడంచేత నాతండ్రి ముండాకొడుకు నాగ్రహచారంకాలి నీకు కట్టిపెట్టినాడు. నీవుమాత్రం నామరిదిగారికంటె చిన్నవాడవా యేమిటి? అది మహారాజులాగు

నెత్తినిండా ముసుగువేసుకుని స్వేచ్ఛగా వుండగా నీకోతపడుతూ వుండడానికి దిక్కుమాలిన బ్రహ్మదేవుఁడు పునిస్త్రీతనం నానోసటనే వ్రాయవలెనా?

స—యేమి నన్ను చావమంచావషే!

సో—నేను మిమ్మలిని యెందుకు చావుమంచాను? యెల్లకాలమూ పెళ్ళాన్ని యేడిపిస్తూవుందురు కాని ముసలితొక్కలాగు వెయ్యేళ్ళు బ్రతకండి నేను ముండామొయ్యవలెనను కొన్నానుగాని మిమ్మలిని చావమనలేదు. ఆలా అనడానికి వైదీకపు యింట పుట్టి నేనంత అవివేకం గలదాన్నా?

స—నీవు వివేకంగలదానవే. నీ ముండామొయ్యడం అంటే నేను చావడం అని అర్థమవునా కాదా!

సో—ఆమాట నేనెందుకంఛాను? నాకాఅర్థాలూ గిర్థాలూ తెలియవు. మీరు పండితులు యేఅర్థం చేసుకున్నా మీరే చేసుకోండి. పెద్దబ్రాహ్మలు మీనోటిమాటయినా శీఘ్రంగా ఫలించవలెనుగాదా.

స—నా బరువు నీవేమి మోసుకున్నావు? నేనేమి నిన్ను ఆజ్ఞ పెడుతానా? అదమాయిస్తానా? నీవు యేపోకిళ్ళుపోయినా కళ్ళుపెట్టుకుని చూస్తూవుంచాను. కాస్తయెప్పుడయినా నోరుయెత్తితే రాకాసిలాగు మీదపడి కొడచావు. నీ దెబ్బలచేతనే నాకు యెప్పుడో చచ్చే యోగంవున్నది.

సో—ఆదెబ్బలు వుండబట్టే కాస్తయినా చెప్పినట్టు వస్తూవున్నారు కాని లేకపోతే బొత్తిగానే మీరిపోదురు. దెబ్బలమూలంగా చస్తూవున్నానంచారు కాని నిజానికి నాదెబ్బలమూలంగా వళ్ళుగట్టిపడి యింతకాలం బ్రతికినారు. ముసలితనం వచ్చి మతిపోయి ప్రతిదానికీ చిఱ్ఱు బుస్సుమంచూవుంటే యింటికి కావలసినది కొంచెం అదనూ

యించ నక్కరలేదూ? యేమయినా వంటిమీాద వక్కదెబ్బవేస్తే నన్ను నలుగురినోళ్లల్లోనుపెట్టి రవ్వపెడుతారుకాని నిజంచెప్పండి. ముసలి ప్రాణం యెక్కడపోచుందో అని అక్కడికి నేను గట్టిగాకొట్టను. చెయ్యి వంటిమీాదపడడంతోటే పసిపిల్లవాడిలాగు యేడుస్తూవుంటే నేను యెక్కడ యెుత్తుకోను మీారు కళ్ళారా చూస్తూవున్నా నంచారుకాని మీాకు కళ్లువుంటే పోకిళ్ళుపోచూవున్నా నంచారూ? ఇటువంటి మతి మాలినమాటలు యెప్పుడూ అనకుండా నెత్తిమీాద వక్కచరుపు చరుతునా?

స—అయ్యో! అయ్యో! నీవు మహాదొడ్డయిల్లాలవు నన్ను కొట్టకే కొట్టకే బతిమాలుకుంచాను.

సో—నేను యెంత దొడ్డయిల్లాలనయితేనేమి? లేనిపోని వాడు మొగుణ్ని కొట్టేదాన్ని అని నాకు పేరు తెచ్చినారు మీా మూలంగా నాదొడ్డతనమంతా బూడిదలో పోసిన పన్నీరయిపోయింది.

స—అను అను. యెన్ని అంచావో అను. నీకు బిడ్డాపాపా లేదు గనుక కొట్టీ తిట్టీ నీబిడ్డల ముచ్చటంతా నామీాద తీర్చుకుంచూ వున్నావు. అంతేకాని పెద్దవాణ్ని ఆదరించి వేళకుమాత్రం పట్టెడన్నం పెట్టవు.

సో—యిదేనన్ను ఆల్లరిపెట్టడం. బిడ్డాపాపాలేరని మహాయెత్తి పోడుస్తూ వుంచారు. అది యెవరితప్పితం? కాటికి కాళ్ళుచాచుకున్న వాణ్ని చేసుకుంటే బిడ్డలు పుట్టక యేమవుచారు? నా వెనక చచ్చిపో యిన నీమూాడో పెళ్ళాంవలె తిరిగితే యెంతమంది బిడ్డలనయినా నేనూ కందును. ఆలాగనే దాన్నయితే నాకు మీారు బ్రతికివున్నారని విచా రంయెందుకు? దీపాలుపెడితే శవంలాగు మంచంమీాదపడి నిద్రపోచారు తలుపు యివతల గొళ్ళెంపెట్టి నా మనసు నచ్చినట్లే నేను తిరుగుదును.

స—ఇప్పుడుమాత్రం యెప్పుడయినా నామంచంమీద ముచ్చటకయినా పడుకుంచూవున్నావా? ముసలిప్రాణమని నడుము నొచ్చినా కాళ్ళునొచ్చినా యెప్పుడయినా కాస్త నడుముమీద చెయ్యి వెయ్యడంవున్నదా? కాళ్లు పిసకడం వున్నదా?

సో—కాళ్లుకాదు గొంతుకపిసుకవలెను. మీ నొప్పులు యెన్ని చేతులువేసినా అలాగువుండేవే. అవిరెండు మోపులకట్టెలతోగాని పోవు. దిక్కుమాలిన ముసలికంపు కొడుతూవుంటే మీగదిలో యెలా పడుకోను?

స—నీవు పడుకోకపోతే మానినావుకాని నన్నుమాత్రం తిట్టబోకు. నాముసలికంపు నీకూవద్దు! నీపడుచుకంపునాకూవద్దు. జింహాకుయింపుగా వేళకుమాత్రం భోజనం పెడుదూ.

సో—ఆ పెడచాను. యీముసలిఅబ్బాయికి మూడువేళలా పిండివంటలుకూడా చేసిపెడచాను.

స—మనవాళ్ళయింట్లో యివాళ వాళ్ళ అబ్బాయికి పుట్టింటికలు తీయిస్సారష నీవుచెయ్యకపోయనా రెండుబూరెలు వాళ్ళయింట్లోవయినా తెచ్చిపెడుదూ వోసే!

సో—వూరుకోండి మీమాటలుచూస్తే నాకు వళ్ళుమండుకువస్తూవున్నది. వాళ్ళయింట్లోకాదు మనయింట్లో నాకు పుట్టింటికలు తీయించేరోజున మీకు గారెలువండించి పెడుతాను తిందురుగానిలెండి. నావంటి నిర్భాగ్యురాలికి ఆమాత్రం భాగ్యంకూడానా? మీతో మొండివాదానికి కూర్చుంటే లోపల అన్నంచిమిడిపోచుంది పోవలెను.

(అని నిష్క్రమించుచున్నది.)

మోడరన్ ముద్రాక్షరశాల, రాజమంద్రి.

హాస్యసంజీవని

తృతీయభాగము

రచయిత:

కందుకూరి-వీరేశలింగము

౫వ కూర్పు

ప్రకాశకులు:

హితకారిణీ సమాజము,

రాజమహేంద్రవరము.

1949.

[వెల రు. 1-0-0

హాస్యసంజీవని

తృతీయభాగము.

కన్యాశుల్కము.

[కామావధానులును, రామశాస్త్రియు ప్రవేశించుచున్నారు.]

రామ—వోరే కామావధానులూ! శంకరాచార్లు మనవూరి నుంచి వెళ్ళిపోయినాడుట్రా?

కామ—రాత్రి వెళ్లిపోయినాడు. ఇఖ మనం సంబంధాన్నిగురించి స్వేచ్ఛగా మాట్లాడుకోవచ్చును.

రామ—వుంటేమాత్రం భయమేమిటి? నీకుగాని నాకు ఆలా గంటిభయాలూగియాలూ లేవు. యీవూళ్లో యింతమందిదగ్గర స్వాముల వారు యిండ్లవంతు రూపాయలూ అర్థలూ పుచ్చుకున్నాడుగాని నావద్ద కొత్తకాసయినా పుచ్చుకోగలిగినాడా?

కామా—నీవెక్కడ? వుద్దండపిండానవు. రెండుమూళ్లు ఖూనీలు చేసి తప్పించుకొని జయిలులోపడి యెవ్వరికీ వక్కడబ్బ యివ్వకుండా వచ్చినావు. స్వాములవారికిమాత్రం యిస్తావా? నీవు జయిలులోనుంచి వచ్చినతరువాత మనిషివి బాగావున్నావుసుమా.

రామ — మనుగుడుపు పెండ్లికొడుకువలె వున్నాను. ఇఖనీవు పిల్లనియ్యడమే అవశిష్టము. జయిలులో పడితేపడ్డానుకాని దొంతా బత్తులవారియింట్లో కన్నంవేసినబాపతు వక్కదమ్మిడీఅయినా యెవరికీ దక్కనియ్యలేదుసుమా. పోలీసువారు యెన్నివిధాల బాధపెట్టికొట్టినా దానిస్థలంచెప్పక సొమ్మంతా నేనే దక్కించుకొన్నాను.

కామా—నీవు యింటిరూపాయ యిచ్చినావుకావని యీమధ్య

స్వాములవారుయేమో నిన్ను వెలివేస్తారని చెప్పుకొన్నారు. అది యేమయింది ?

రామా—వెలీ లేదు గిలీ లేదు. వెలివెయ్యడానికి నాగరాజుగారికిమల్లే నేను బ్రాహ్మణీకానికి హానివచ్చేకార్యం యేమీ చెయ్యలేదు. నన్ను డబ్బు గట్టిగా అడిగితే నేను యేసందులోనో పెట్టి చంపగొడతానని తెలిసి స్వాములవారు నన్ను డబ్బు అడగడం మానివేసి నన్ను పిలిచి మంచిమాటలుచెప్పి భిక్షలయినప్పుడల్లా పిండివంటలతో తమపంక్తినే నాకుకూడా భోజనం పెట్టించినారు నీ వెలిమాట యేమయినది?

కామా—నీకు లేనప్పుడు నాకుమాత్రం వెలియేమిటి ? యీ వూళ్ళో వోర్వలేని లౌక్యపుముండాకొడుకుల కుట్రచేత కన్యావిక్రయం చేసినందులకు వెలి వేస్తానని బెదిరించినాడుగాని నేను భిక్షచేసి యిరవైరూపాయలు పాదపూజ సమర్పించడంతోటే అన్నీపోయినవి. పూర్వాశ్రమంలో అయిదేసివందలరూపాయలు పుచ్చుకొని యిద్దరు కూతుళ్ళను అమ్ముకున్న ముండాకొడుకు స్వాములవారికిమాత్రం కష్టసుఖాలు తెలియవా ? నేను అయిదారుగురు పిల్లలను అమ్ముకుని కాస్తసొమ్ము చేసుకున్నానని వోర్వలేని గాడిదకొడుకులకు కన్నెర్రగా వున్నది. నేను కష్టపడి కనుక్కున్న నాపిల్లలను అమ్ముకున్నాను వూళ్ళోవాళ్ళపిల్లలను అమ్ముకోలేదుగదా ?

రామ—నిన్ను వెలివేస్తానన్నదియెందుకు ? పిల్లలను అమ్మినందుకా ? నీమూడోచిన్నదాన్ని రజస్వలఅయిందాకా పెళ్ళిచెయ్యకుండా వుంచినందుకా ?

కామా — పిల్లది రజస్వల అయిందో లేదో యెవరుచూచినారు ? నేను మూడుముట్లు యింట్లోకలుపుకుని పిల్లది రజస్వల కానే

లేదన్నాను. దానితో సరిపోయింది. ఇదివరకు తెలియక పిల్లదాన్ని చాలాకాలం వుంచితే డబ్బు యెక్కువవస్తుందని దాన్ని పథ్నాలుగో యేడు వచ్చినదాకా వుంచినానుగాని యిఖనెవ్వరినీ అలావుంచను. సమర్తాడినపిల్లను పెళ్ళిచెయ్యకుండా యింట్లోవుంచుకున్నానని స్వాముల వారికి వ్రాస్తామని అడ్డమయిన గాడిదకొడుకులూ బెదరించడం మొదలు పెడితే వాళ్ళపోరు పడలేక మునుపు వకరు యిస్తామన్న సొమ్ముకన్న వందరూపాయలు తక్కువకే పిల్లను వకముసలికుండా కొడుకుకు కట్టిపెట్టినాను. ఆవకదానితోనూ నాకు బుద్ధివచ్చి యిప్పుడు యెనిమిదేళ్ళు దాటకమునుపే వచ్చినంతడబ్బు రాబట్టుకొని తక్కిన వాళ్ళకు పెళ్ళిళ్ళు చేస్తూవున్నాను.

రామ — ఈకబుర్ల కేమిగాని సోమిని నాకివ్వడంమాట యేమి చేసినావు ? దానికి నాలుగేళ్ళు వెళ్ళవస్తూవున్నవి కాబోలును.

కామా — దాన్ని నీకుయివ్వడానికి వల్లపడదు. ఇదివరకే దాన్ని యీవూళ్ళో పూటకూళ్లుపెట్టే రెండుచింతల వెంకయ్యగాడికి యివ్వడానికి నిశ్చయించి ఆరువందలరూపాయలు పుచ్చుకున్నాను.

రామ—అయితేయేమి ? ఆ ఆరువందల రూపాయలూ నావద్ద పుచ్చుకొని పిల్లదాన్ని నాకే ఇయ్యి ? నీకు యీసొమ్మూ ఆసొమ్మూ కూడా దక్కుతుంది. అంతగావస్తే వాడు సొమ్మేయివ్వలేదను. పెళ్ళి కార్యంలో అబద్ధంఆడితే దోషంలేదు. యేభైయేళ్ళ గుడ్డివెధవకు వాడి కేమిటి పెళ్ళియేమిటి ? కావలిస్తే నన్ను సాక్ష్యంవేసుకో వాడు సొమ్ము ఇవ్వలేదని కోర్టులలో అపరిమాణాలుచేసి వెయ్యితప్పుసాక్ష్యాలు పలుకుతాను. యీహాంశంలో నాకువున్న పాండిత్యం నీకులేదు.

కామా—యీసారి అలా చెయ్యడానికి వల్లకాదు. వాడితో నాకు వేరేపని వున్నది. మొన్న పనికిమాలిన మగగాడిద కొడుకు

పుట్టినాడు కాని అదికూడా ఆడ దయినట్టయితే యీ ఆరువందల రూపాయలూ పుచ్చుకొని దాన్ని నీకు యిస్తును. నిష్కారణంగా ఆరువందలరూపాయలుసిద్ధాన్నం పడిపోయింది. యిఖముం దెప్పుడైనా మగపిల్లవాణ్ని కన్నట్టయితే డొక్క బద్దలచేస్తానని మా యింటి దానితో గట్టిగా చెప్పినాను. ఆభయంచేత యిఖ యెప్పుడూ మగ పిల్లవాణ్ని కనదన్నధైర్యం నాకు వున్నది.

రామ—నాపని వట్టిదే చేసినావా !

కామ—యేమయినా వుపాయం ఆలోచిస్తాను వుండు. పూర్వం శిఖండిని ఆడదాన్ని మొగవాణ్ని చేసినట్టుగా యీ మగవాణ్ని ఆడదాన్ని చేసేవారు యీకాలంలో యెవరైనావున్నారేమో చూడు. నాలుగువందలరూపాయలు నాచేతిలో పోస్తివా నీ వన్నదానిలో రెండువందలు తగ్గించి యీమట్టుగా కిఫాయతుగా వీణ్ని నీ కిచ్చి వేస్తాను. ఇది సరేనా ?

రామ—నే నామాసిక లన్నీ పడలేను. మళ్ళీ ఆడపిల్ల పుట్టే యోగం యేమైనా వుంటే చెప్పు. మీపిల్లవాడికి రెండేళ్ళు వెళతవి కాదూ ?

కామ—నాపెళ్ళాముముండ రెండేళ్ళకు వక్కమాటుగాని పిల్లను కనకుండా వున్నది. యీటాయీటా పిల్లలనుకనే పిల్లలను యిద్దరు ముగ్గురిని తెచ్చి నాకు వివాహం చేస్తూ. మొట్టమొదట పుట్టినపిల్లను యేమీ పుచ్చుకోకుండా నీ కిచ్చి పెళ్ళిచేస్తాను. ఇదే ఖరారు. అలా చెయ్యి.

రామ—యీమాటలు . కేమిగాని నీపెళ్ళానికి యిప్పుడు నెల తప్పిందేమో చెప్పు.

కామ—రెండు నెలలు వెళ్ళి మూడో నెల చొరబడ్డదని చెప్పు

కుంచూ వున్నారు. ఆకడుపులో వున్నపిల్లకు యేమి యిస్తావో చెప్పు యిప్పుడే బేరము పరిష్కరించుకుందాము. ఆరువందలరూపాయలు యిస్తానని నీవు యిప్పు డన్నమాట తిరిగిపోకూడదుసుమా.

రామ — ఆరువందలరూపాయలు నేను పెద్దపిల్లకు యిస్తానన్నానుకాని కడుపులోవున్నదానికి యిస్తా ననలేదు. దీనికయితే మూడువందలరూపాయలకంటె యెక్కువ యివ్వను.

కామా—సాహసం యెవరికయినా వుండవలెను. అలాగే వప్పుకుంటాను. మూడువందలరూపాయలూ తెచ్చి యీసాయంత్రింలోగా నాచేతిలో పొయ్యి. బజారులో వుప్పూ చింతపండూవలె దీనికి అరువు బేరము లేదు. రొక్కము గుమ్మరించవలెను.

రామ—తరువాత మగవాడు పుడితేనో ?

కామా — మూడువందలరూపాయలు తక్కువ చేసినప్పుడు ఆలాభనష్టా లన్నీ నీవే. మగపిల్లవాడుపుట్టినా, కడుపుదిగపడిపోయినా పుట్టినబిడ్డ చచ్చినా, నాకు యిచ్చినదానిలోనుంచి నీకు చిల్లిగవ్వ ముజరా రాదు.

రామ—అలాగయితే యింకొక వందరూపాయలు తగ్గించు.

కామా—ఇందులో బేరము లేదని మొదట చెప్పినాను. మళ్ళీ మాట్లాడితే వందరూపాయలు పెంచుతాను కాని తగ్గించను. బజారులో అమ్మేమాంసానికి సేరింతని నిర్ణయమునఖరీదు వున్నదికాని దీని కటువంటివెల నిర్ణయము లేదు. అవసరముకొద్దీ వెల హెచ్చవుతుంది. అదుగో నాగరాజు యిలాగువస్తూవున్నాడు. అతడు యీమాటలు వినకూడదు. అతడు బాల్యవివాహాలు కన్యాశుల్కాలు కూడ దని వాదిస్తూ వుంటాడు. అందుచేత అతనికి తగినప్రాయశ్చిత్తం చేయించవలె నని మనవాళ్ళందరూ ఆలోచించి స్వాములవారితో చెపితే ఆయన

నాగరాజుగారికి తనకూతురిని పన్నెండేళ్ళు వచ్చినదాకా .వివాహం చెయ్యకుండా అట్టేవుంచినందుకు ఆంత్రపత్రిక పంపిస్తానని చెప్పినారు. ఆచిన్నది యింకా రజస్వల కాలేదుగాని మనవాళ్ళంతా రజస్వల అయిం దని అల్లరి చేస్తూవున్నారు.

[నాగరాజుగారు ప్రవేశించుచున్నారు.]

నాగ——ఏమి కామావధానులు ! ఏమోఆలోచిస్తూ వున్నావు. యింకాకూతుళ్ళను అమ్ముకోవడానికా యేమి ?

కామ——అమ్ముకుంటే యేమి ? నేను కష్టపడి కనుక్కున్న కుమార్తెలను నామనసు వచ్చినట్లు చేసుకుంటాను.

నాగ——అలాగే చేస్తూవున్నావు. అయిదువందలరూపాయలకు అమ్ముకున్న నీపెద్దకూతురు ముండామోసి మూలకూర్చుంది. రెండో కూతురి మొగుడు దానికి ముత్తాతలాగు వుండడంచేత అందరూ ఆలా గంటా రని సిగ్గుపడి ఆముండాకొడుకును మూల కూర్చోపెట్టి స్వేచ్ఛగా తిరుగుతూవున్నది. మూడోకూతురికి తినడానికి అన్నము లేక "అష్టదరిద్రమయ్యగారియిల్లూ, అంతకంటెనూ దరిద్రమత్తగారిల్లూ" అన్నట్టయినది. "అమ్మగారు గృహప్రవేశము, అయ్యగారు స్మశాన ప్రవేశమూ" అన్నట్టు నాలుగోకూతురు కాపురానికి వెళ్ళగానే మొగుడు స్వర్గానికి వెళ్ళినాడు. అయిదోకూతురు జ్వరంవచ్చి చావటం చేత పెళ్ళామూ డబ్బూకూడా పోయిం దని ముసలిముండాకొడుకు మంచంపట్టి యేడుస్తూవున్నాడు. ఆరోకూతురికి మసూచికంలో కళ్ళు పోవడంచేత వుపచారం చెయ్యలే నని మొగుడుముండాకొడుకు కాశీలేచి పోయినాడు. రేపు యేడోకూతురిని అమ్ముకోవడానికి సిద్ధంగా వున్నావు. యీ కసాయివ్యాపారం యింకా యెంతకాలము చేస్తావు ?

కామ——ఇది కసాయివ్యాపారమా ? పిల్లను పెళ్ళిచెయ్యకుండా

అట్టేవుంచి నీకుమల్లే నేను బ్రాహ్మణ్యహాని వచ్చేపని యేమీ చెయ్యడం లేదు. "వర్ణానాం బ్రాహ్మణో గురు" వన్నన్యాయం నేను నిలుపుతూ వున్నాను.

నాగ — నీదానికంటె కసాయివ్యాపారమే మంచిది. కసాయివాడు మేకమాంస మమ్ముతాడు. నీవు నరమాంస మమ్ముతూ వున్నావు. వాడు జంతువుచచ్చినతరువాత మాంసముతీసి అమ్ముతాడు; నీవు మనిషి బ్రతికివుండగానే మాంస మమ్ముతూ వున్నావు. వాడు యెక్కడనో పుట్టినపశుమాంసము విక్రయిస్తాడు; నీవు కడుపునపుట్టిన శిశుమాంసము విక్రయిస్తూ వున్నావు. నీవ్యాపారముకంటె వాడిదే మంచిది. గుండు భీమిసెట్టి దివాలాతీసి నీ వన్యాయంగా సంపాదించిన సొమ్మంతా హరించి మంచిపని చేసినాడు ? నీవు తినడానికి అన్నం లేక పాపం పండి పురుగులు పడి మరీ చస్తావు.

కామా—నీవు బ్రాహ్మణదూషణ చేస్తూ వున్నావు. నేను యిప్పుడు స్వాములవారివద్దకు వెళ్ళి నీకు ఆంతఃపత్రిక తీసికొనిరాకపోతే నేను బ్రాహ్మణ్ని కాను. రారా రామశాస్త్రీ ! వెళుదాము.

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

వినాయకచతుర్థి.

రంగము—కొత్తపేటయిల్లు.

[దంభవ్రతుఁడు విఘ్నేశ్వరపూజ కారంభించుచుండఁగా, బిడాలవ్రతుఁడును బకవ్రతుఁడును ప్రవేశించుచున్నారు.]

బిడా—ఓరీ దంభవ్రతా! రాత్రి ఝాముపొద్దయినా పోందే అప్పుడే పూజ కారంభించినా వేమిరా? నీలాపనింద రాకుండా వుండడానికి అక్షింతలు వేసుకున్నావా?

దంభ — నీవు అక్షింతలు తెస్తానని యెంతసేపటికీ రాకపోతే యిప్పుడే పూజకు కూర్చున్నాను.

బిడా—నీకోసమే అక్షింతలు వేగిరం తెచ్చినాను. అక్షింతలు వేసుకోకుండా నీకు యింతలోనే పూజకు యేమితొందర వచ్చింది? నీకు వినాయకుడిమీద మహాభక్తి గేడిసిందా యేమిటి?

దంభ—ఈపూజ వుండ్రాళ్ళమీద భక్తిచేతగాని వినాయకుడిమీద భక్తిచేతగాదు. మధ్యాహ్నం నాకోసం దాచినవుండ్రాళ్ళు పెట్టుమంటే మాఅవ్వ విఘ్నేశ్వరపూజ చేసుకుని నైవేద్యం పెడితేనే కాని పెట్టనన్నది. అందుచేత పూజ అయితే వేగిరం తినవచ్చునని, అయిగో వుండ్రాళ్ళు పళ్ళెంలో ముందుగా వినాయకుడిముందు పెట్టించి మరీ పూజకు కూర్చున్నాను.

బక—అదుగోనీభక్తికిమెచ్చి వినాయకుడివాహనం వినాయకుడికంటె ముందుగా ప్రత్యక్ష మయింది. గోడమూల చూడు. మూషకవాహనదర్శన మవుతూ వున్నది.

[అప్పుడు మూషకస్వామి ప్రవేశించుచున్నాఁడు.]

దంభ—(చూచి చేయి విసరికొట్టుచు) పోపో !—నీవు చూచి చెప్పబట్టిగాని లేకపోతే యీపాడుయెలుక యింపాటి నానోట గడ్డకొట్టి యీడ్చుకొనిపోయి వక కుడుం తనపొట్టను పెట్టుకునేదే ?

బక — యెలక అనకు ! విఘ్నేశ్వరుడి వాహనం అను. నీవు రోజూలాగు యివేళ యెలకా గిలకా అన్నావంటే పాపం వస్తుంది సుమా. నీలాపనిందానివారణంలో " మోదకాదు లొసంగ ముదితుఁడగుచుఁ దా గొన్నిభక్షించి తన వాహనమునకుఁ గొన్నిభక్ష్యములిడి " అని విఘ్నేశ్వరుడుకూడా తన వాహనానికి వుండ్రాళ్ళు పెట్టినట్లు వుండడంచేత యీరోజు మనం అవశ్యంగా మూషకవాహనానికి కుడుములు పెట్టవలెను. మనఆడవాళ్ళుకూడా మూషకవాహనం నిమిత్తం యింటిమీద వుండ్రాళ్ళు గిరవాటు వెయ్యడం నీవు చూడడం లేదా?

దంభ — పాడుపొస్తకంలే. అందులో నైనా వుండ్రాళ్లు విఘ్నేశ్వరుడు పెట్టినట్టు వున్నదికాని యింటివాళ్ళు పెట్టినట్టుగా లేదు. అనేకకారణాలచేత నేను దీనికి కుడుములో కాస్తముక్కయినా పెట్టను. అందులో మొదటికారణం యీవున్న మూడువుండ్రాళ్ళూ నాకే కావలెను. రెండో కారణం విఘ్నేశ్వరుడు రాకుండా అతణ్ణి దోవలో నెక్కడనో పడవేసి తాను వొంటిగా రావడం. మూడో కారణం నేను పెట్టినదాకా వుండకుండా తనంతట తానే దొంగతనంగా యెత్తుకుపోవడానికి ప్రయత్నం చెయ్యడం. కావలిస్తే మధ్యాహ్నం నైవేద్యం పెట్టినవాటిలో రెండుముక్కలు తనవాహనానికి విఘ్నేశ్వరుడే పెట్టుకుంటాడుగాని నేను పెట్టను.

బక—నీవు రీజన్సు మహాచెపుతూవున్నావు. ఆ కన్నంవంక చూస్తూవున్నావా ?

దంభ—ఓసీ దీనిసిగకొయ్యా! ఆ ర్యాట్. మళ్ళీవస్తూందిరా. ఓరీ బిడాలవ్రతా! నీవు సంస్కృతక్లాసులో చదువుకుంటూవున్నావు గదా? నీవు విఘ్నేశ్వరపూజ బ్రీఫుగా చేయిస్తూ. లేకపోతే ర్యాట్ వచ్చి వుండ్రింముక్క తనమాత్తులో వేసుకుపోతుంది. కర్రితేరా ర్యాట్టును కొడదాము.

బిడా—నాన్నెన్నుస! మడికట్టుకుని ర్యాటూ, క్లాసూ, బ్రీఫూ, మాత్తూ, అని యింగ్లీషుమాట లనవచ్చునా?

దంభ—యిందాకా బకవ్రతుడు యెలుకంటే కోపపడ్డాడు. గనుక ర్యాటన్నాను. తెనుగుమాటఅంటే మాఅవ్వ అర్థం తెలిసి కోపపడుతుందేమో అని బ్రీఫుగా అన్నాను. క్షమించి వేగిరం చేయిస్తూ నీకు దక్షిణ యిస్తాను.

బక—మినిట్టులో చేయిస్తాను. దక్షిణ టూకాపర్సు. టూకా పర్సా యిచ్చినావంటే యీరాత్రికి చుట్టలకు వేరే వెతుక్కోనక్కర లేదు. పూజ చేయిస్తాను పట్టు—

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే.

పూజచెయ్య—లంబోదరాయనమః ఉదరంపూజయామి. స్థూలకంఠాయనమః కంఠంపూజయామి. శూర్పకర్ణాయనమః కర్ణాపూజయామి. గజాననాయ దూర్వాయుగ్మం సమర్పయామి. లంబోదరాయ బదరీపత్రిం సమర్పయామి ఏకదంతాయ చూతపత్రిం సమర్పయామి.

దంభ—అర్థం తెలియకుండా పూజచేస్తే యేమిప్రయోజనంరా?

బక—నీకు తెలియకపోతే అర్థంకూడా చెప్తాను విను—పెద్దబొజ్జవాడికి నమస్కారము పొట్టపూజ చేస్తూన్నాను. బానకడుపు వానికి రేగాకులు సమర్పిస్తున్నాను. ఒంటిపంటివానికి మామిడాకులు సమర్పిస్తూ—

(తెరలో—ఆగు, ఆగు, నీకు బుద్ధివచ్చేటట్టు చేస్తాను.)

బిఖా—అదుగోనురోయి విఘ్నేశ్వరుడే వస్తూవున్నాడు.

[విఘ్నేశ్వరుడు ప్రవేశించుచున్నాడు]

విఘ్న—నాదిబానకడుపయితే మీ కేమి ? వంటిపన్నయితే మీ కేమి ? స్కూల్లో చదువుకోవడం చేత వాళ్ళుపొగరెక్కి యిలా ఆక్షేపిస్తారురా ?

దంభ—స్వామీ ! మీకు పూజచేస్తూవున్నాము.

విఘ్న—భక్తివుంటే నన్ను పొగడవలెనుగాని నాపొట్టకూ వంటికీ పూజయేమిరామీకు ? పనికిరాని గడ్డిపరకలూ, రేగాకులూ, మామిడాకులూ యిస్తాననడం పూజటరా ? యిదివరదాకా నేను ప్రత్యక్షం కాకపోవడంచేత మీరు నేను లేనప్పుడు చాటున యేమి కూసినా సరిపోయింది గాని మొగంమెదుటకూడా యిలా దూషణ చేస్తూవుంటే నేను సహించి వూరుకుంటా ననుకున్నారురా ?

దంభ—(తనలో) వున్న మాటంటే వులుకు వేసుకు వస్తుంది. (బిగ్గరగా) స్వామీ ! క్షమించవలెను. ఇకముందు మీరు యెలాగు పూజచెయ్యమంటే ఆలాగు చేస్తాము.

విఘ్న—భక్తితో అర్ఘ్యపాద్యాదు లిచ్చి పూజచెయ్యవలెను. ఏదీ ? నీభక్తి చూతాము. కైలాసాన్నుంచి నడిచివచ్చి అలసి యున్నాము. ఆవుండ్రాళ్ళు ముందుగా ఆరగించి తరువాత సావకాశంగా నీకు పూజావిధానం వుపదేశం చేస్తాము. ఆవుండ్రాళ్ళు నాముందు పెట్టి దణ్ణంపెట్టి దూరంగా నిలుచుండి భక్తి కనపర్చు.

దంభ—ఇందులో వొక్కవుండ్రాయి ప్రాణంపోతేయివ్వను. మా దేశంలో వున్న ఆచారమంతా కుడుములు దేవుడికి నైవేద్యము పెట్టి మేము తినడమేకాని దేవుడు యెక్కడా తినడంలేదు, మాకు

లేకుండా దేవుళ్ళేతినడం ఆరంభిస్తే వాళ్ళ దేవుణ్ని యెవరైనా యింటికి రానిస్తారా ?

విఘ్న—నాకు నైవేద్యం పెట్టినవి నాకు రావలెను. మీరు మంచిమాటలతో యివ్వకపోతే నేను బలవంతముగా పుచ్చుకుంటాను. దివ్యజ్ఞానుల వుపదేశంవల్ల మీకు నిజమయినభక్తి కుదిరిందంటే వచ్చి నానుగాని లేకపోతే నేను యీభూలోకానికి రాకనేపోదును. వొకరు లేదంటే వొకరిని చూచివకరు అందరూ లేదంటారు. కాబట్టి యిక్కడ నేను వుండాళ్ళుతినకుండా వెళ్ళను.

దంభ—జాగ్రత్త! యిందులో వొక్క వుండాళ్ళు ముట్టుకున్నావంటే దేవుడవూ గీవుడవూ అని చూడక యీకర్రతో కాలు విరగేస్తాను. బకవ్రితా ! బిడాలవ్రితా ! మీరుకూడా సహాయం రండి. యెలా పుచ్చుకుంటాడో చూతాము.

విఘ్న—మీరందరూ చేరి యింటికి పిలిచి దౌర్జన్యం చేసేటట్టు వున్నది. మాఅన్నగారినికూడా పిల్చుకునివస్తాను. మేము యిద్దరమూ చేరి మిమ్మలిని యేమిచేస్తామో చూడండి.

(అని నిష్క్రమించు చున్నాఁడు.)

దంభ — వీడి కెవరో అన్నగారుకూడా వున్నాడటోయి. యెందరు వచ్చి నాలుక పెరుక్కున్నా మనం వక్క వుండ్రిముక్క యివ్వకూడదు. మనం ముగ్గురమూ యిప్పుడు యేకమై దెబ్బలాడవలెను.

బిడా—మీ యింటికి వచ్చినవాడు మాయింటికి రాకమానడు. మాటలధోరణినిబట్టి చూస్తే అందరియిళ్ళకూ వెళ్ళేటట్టే వున్నది. మాయింటికాడ నీవు వచ్చి సహాయం చేసేమాట వుంటే ఇప్పుడు మీ యింటికాడ మేమూ సహాయం చేస్తాము. అన్నగారెవరురా ?

బక—కుమారస్వామి కాబోలును! దంభవర్తీ! బిడాలవ్రతు డడిగినదానికి వుత్తరం చెప్పవేమి?

దంభ—తప్పకుండావచ్చి సహాయంచేస్తాను. మనం ముగ్గురమూ మూడుమూర్తులు కాదా త్రిమూర్తులలాగు పోరాడవలెను. ఆమూలకర్రలు చేరివకటీ పుచ్చుకొని సిద్ధంగా వుండండి.

బిడా—అదుగో నెమలి నెక్కి యెవడో వస్తూ వున్నాడు.

దంభ—వాడే అన్నగారు. నేను యీవుండ్రాళ్ళను రక్షిస్తూ వుంటాను. మీరు వీరభటులవలె ఆవచ్చేయిద్దరితోనూ ద్వంద్వయుద్ధం చెయ్యండి.

[కుమారస్వామితో మరల విఘ్నేశ్వరుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

కుమా—ఆవుండ్రాళ్ళు మాకు యిచ్చి మీరు దూరంగాపొండి.

బిడా—మీరు దగ్గరకు వచ్చినారంటే కర్రలు మీవీపుమీద విరుగుతవి జాగ్రత్త!

కుమా—అన్నా! నీచేతులో వక కర్రవున్నా మనం నిరాయుధుల మై వచ్చినాము. దేవతలం మనం మనుష్యులతో యుద్ధంచేసి వోడిపోతే అవమానం. దూరప్రయాణం చేసి అలసివున్న మనం యీతక్షుద్బాధతో యుద్ధం చెయ్యలేము. యీ కపటవేషగాళ్ళను విడిచిపెట్టి నిజమయిన భక్తులవద్దకు వెళ్ళి కడుపునిండా కుడుములు తిని యిక్కడకు సమీపంగా వున్న పాతాళలోకానికిపోయి నాగులను వీళ్ళమీదికి పేరేపింతాము రా.

విఘ్న—మనం వట్టికడుపుతో కాలినడకను పోలేము. వాహ నాలమీద వెళితే నామెలుకను నాగులు భక్షించడానికి చూస్తవి. నీనెమలినిచూస్తే దాక్కుంటవి. వాటిని మనం కలుసుకోవడం యెలాగు?

కుమా—నేను వుపాయం చెపుతాను రా. ఇప్పుడు నారదుడు

భూలోకానికి వచ్చినాడు. అతనితో మాట్లాడి శేషు లాలకించేటట్టుగా పాటపాడించి నాగకుమారులను ఆకర్షింతాము.

(అని యిద్దఱును నిష్క్రమించుచున్నారు.)

దంభ——వీళ్ళపీడ వదలిపోయింది. ఇఖ నేను వుండ్రింముక్కలు తినవచ్చునా ?

బక——వ్రతకల్పం చెప్పనిదీ తినరాదు. వొక్కనిముషంవుండు. కల్పం మహాముక్తసరుగా చెపుతాను. — "శ్లో. ఆసీత్పురా చంద్రవంశే రాజా ధర్మ ఇతి శ్రుతః। స్వరాజ్యే దైవయోగేన జ్ఞాతిభిః కుటిలైర్హృతే॥" పూర్వకాలమునందు ధర్మరాజులవారు తన రాజ్యమును కుటిలులైన జ్ఞాతులు హరించగా సూతాశ్రమంలో వున్న మునులవద్దకు పోయి——

దంభ——ఏవ్రతం చేస్తే రాజ్యం మళ్ళీ వస్తుం దని అడిగినాడు. త్వరగా వేగిరం కానీ.

బక——శ్లో. వ్రతం సంపత్కరంనౄణాం సర్వసౌఖ్యప్రవర్ధనం। శ్రుణుధ్వం పాండవా స్సర్వే వ్రతానా ముత్తమంవ్రతం. అనూతుల వారు పాండవుల నందరినీ విను మని సంపత్కర మయినటువంటిన్నీ సౌఖ్యవృద్ధిప్రదమయినటువంటిన్నీ వ్రతా లన్నింటిలోనూ వుత్తమమయినటువంటిన్నీ——

దంభ——వూరికే చాదస్తం చెయ్యకు. ఆవ్రతం చెయ్యమన్నాడు. అది చేసి ధర్మరాజు జయం పొందినాడు. అంతేనా, మరి యేమైనా వున్నదా ? సంస్కృతక్లాసులో చదువుకుంటూవుండడంచేత నీకు చాదస్తం అంతకంతకు బలిసిపోతూ వున్నది. మనం వూరికే వ్రతకల్పంతో కూర్చుంటే ఈమధ్య ఈవుండ్రింముక్కలు రెండూ మొలక యీడ్చుకొనిపోతుంది.

బక—అయిపోయింది. తొందరపడబోకు. ఫలశ్రుతిమాత్రం చెప్పి ముగిస్తాను—శ్లో. ఏతద్వ్రతంహరిశ్చాపి దమయంతీ పురాకరోత్। కృష్ణోజాంబవతీమాదా చ్ఛమంతికమణింతథా । దమయంతీ నలంచైవ ప్రీతస్యాస్యప్రభావతః॥ శక్రేణపూజితః పూర్వం వృత్రాసురవధే తథా। రామదేవేన తద్వచ్ఛ సీతాయా మార్గణేపురా । భగీరథేనతద్వచ్ఛ గంగా మానయుతా పురా॥ ఈవ్రతం పూర్వం కృష్ణమూర్తివారు చేసి జాంబవతిని శమంతకమణినీకూడా పొందినారు. దమయంతి చేసి నలమహారాజును పొందినది. వృత్రాసురుణ్ని చంపడానికి ముందు దేవేంద్రుడును, సీతాదేవిని వెతకడానికి ముందు శ్రీరాములవారున్ను గంగను భూలోకానికి తేవడానికి ముందు భగీరథుడున్ను—

దంభ—అందరూచేసినారు. చాలు లేస్తూ.

బక—అలాగయితే వేగిరం తిను. మనంవెళ్ళి యిళ్ళమీాద రాళ్లు వెయ్యవలెను. గుమ్మాలకాడ పల్లేరుకాయలూ, ఇళ్ళమీాద రాళ్లూవేసి ఈవాళ తిట్లుతింటే యెంతోపుణ్యం.

దంభ—వోరే? ఇందాకా అడగడం మరిచిపోయినాను. విఘ్నేశ్వరుడికి యేనుగుతలకాయ యెలావచ్చిందీ ?

బక—వొక్కవిధంగా వచ్చిందనుకున్నావా యేమిటి ? అనేక పురాణాలనుబట్టి అనేకవిధాలగా వచ్చింది. వొక్కపురాణాన్ని బట్టి పార్వతీదేవి అసలు నలుగుపిండిలో చేసేటప్పుడే యేనుగుతలకాయ చేసింది. ఇంకోపురాణాన్నిబట్టి దక్షాధ్వరధ్వసంలో వీరభద్రుడు తల నరికితే యేనుగుతలకాయ అతికించినారు. మరోపురాణాన్నిబట్టి శివుడే తలనరికి తాను తెచ్చిన గజాసురుడితల అతికించినాడు. వేరే పురాణాన్నిబట్టి—

దంభ—ఇన్నివిధాలగా చెపుతూవుంటే యిందులో యేదినిజం ?

బక—దేని కదే నిజం. ఏది చదువుతూవుంటే దాన్నే నమ్మవలెను. జ్యోతిషం దాఖలాచూడడానికి పార్వతీదేవి దిసమొలతో స్నానం చేస్తూవున్నప్పుడు లోపలికి వెళ్ళనియ్యకుండా వుండడంచేత శివుడు తలనరికినాడనీ, పార్వతీదేవి జ్యోతిషానికి శాపం పెట్టినదనీ జ్యోతిష్కులు చెపుతారు ; గజాసురుణ్ని చంపివచ్చినప్పుడు లోపలికి వెళ్ళనియ్యకపోతే తలనరికి పడుకోగూడదని వుత్తరతలాపిగా పరున్న యేనుగుతల నరికి తెచ్చి అతికించినారని శాకునికులు చెపుతారు.

దంభ—ఇవన్నీ సరేకాని చంద్రుడికి శాపం యెలావచ్చిందీ ?

బక—వకపురాణాన్ని బట్టి హ్రిస్వరూపుడయిన తన్నుచూచి నవ్వితే విఘ్నేశ్వరుడే శాపంపెట్టినాడు. మరివకపురాణాన్నిబట్టి వినాయకుడు పొట్టనిండా కుడుములుతిని వెళుతూవుంటే చూచి నవ్వడంచేత రాజదృష్టితగిలి పొట్టబద్దలైతే పార్వతీదేవి శాపం పెట్టింది. ఇంకొకపురాణాన్నిబట్టి విఘ్నేశ్వరుడు కడుపునిండాతిని వచ్చి పార్వతీపరమేశ్వరులకు సాష్టాంగనమస్కారం చెయ్యబోతే బానపొట్ట భూమిమీద మోసి కాళ్ళూచేతులూ నేలకందకపోవడంచేత శివుని శిరస్సులోవున్న చంద్రుడునవ్వితే శాపం వచ్చింది.

దంభ—వొకదానికి వొకటి సందర్భించకుండా వుంటే ఇటువంటిసంగతులన్నీ నీవు నమ్మడావటా ?

బక—నమ్మేదేమిటి ? నమ్మినట్టు నటించవలెను. లోపల నమ్మకపోయినా పయికినమ్మినట్టు నటించి నమ్మమనేవాళ్ళను తిడుతూ లోకాచారప్రకారం నడుస్తూవుంటే జనులందరూ మనని దేశాభిమానంగలవాళ్ళమని పొగడి గౌరవంచేస్తారు. విఘ్నేశ్వరుడు హాస్యరసాధిపతిగనుక యిదంతా హాస్యంలాగు తమాషాగా వుంటుంది.

భిడా — అలాగయితే మనమందరమూ ప్రతీయేటా విఘ్న

శ్వరపూజచేసి భోగంమేళాలతో వుత్సవాలు చేస్తూ దేశాభిమానుల మని పేరుపొందుదాము. హాస్యరసాధిపతిని కొలవడంచేత వివేకుల దృష్టిలో హాస్యపాత్రులం కాముగదా! వోరే! నేను విఘ్నేశ్వరపూజ చేసినా నిరుడు నాపరిక్ష తప్పిపోయిందేమిరా ?

దంభ—నీది వొక్కడిదే పోయిందా యేమిటి ? నీక్లాసులో పరీక్షలో తప్పిపోయినవా ళ్ళందరూమాత్రము విఘ్నేశ్వరపూజ చెయ్య లేదా యేమిటి ? బాగా చదివితే సరి యీసారి ప్యాసవుతావు.

బిడా—పండుగసెలవులలో నల్లా యీ వుత్సవాలకోసం తిరగ డంతో సరిపోతూవుండటంచేత నాకు చదువుకోవడానికి తీరుబడి లేకుండా వున్నది. యీసంవత్సరమూ పరిక్ష పోయేటట్లే వున్నది.

బక—యెవరయినా వినిపోతారు వూరుకో. అతని భోజనమ యింది వీధులోకి వెళ్ళవలెను. నీకు నిరాపనింద రాకుండా యీఅక్షిం తలు నెత్తిమీాద వేసుకో. భాగవతం దశమస్కంధంలో శ్రీకృష్ణుల వారు జాంబవంతునిదగ్గిరనుంచి శమంతకమణి తీసుకుని సత్రాజిత్తునకు యిచ్చిన కథపట్టు అయినదాకా వుండి మరీ యీఅక్షింతలు తీసు కొని వచ్చినాను. నీవు యిదివరకు చంద్రుణ్ని చూడలేదుగదా ?

బిడా—లేదు. శ్రీకృష్ణమూర్తికి చంద్రుడు పాలచెంబులోనా కనపడినది ?

దంభ—అవును. నాభోజన మయింది. వెళుదాము రండి.

(అని నిష్క్రమించుచున్నారు.)
